RNI.No. APTEL/2014/57702 Estd.: 2000 www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

స్టాఫ్ రిపోర్టర్స్ & రిపోర్టర్స్ కావలెను
వుదయం
♦ సీనియర్లకు ప్రాధాన్యం ♦ కొత్తవారికి కూడా అవకాశం
E-mail: bureauchiefvoodayam@gmail.com Cell: 9494614805

సంపుటి: 12 ‖ సంచిక: 21 ‖ గుంటూరు ‖ ఆదివారం, మే 25, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల: రూ. 1.00 ‖ పేజీలు: 12

# ముంబైలో కేసుల పెరుగుదల

**ముంబై:** కరోనా మహమ్మారి మరోమారు విజృంభిస్తోంది. హాంకాంగ్, సింగపూర్‌తో సహా ఆసియాలోని కొన్ని దేశాలలో కోవిడ్–19 కేసులు వేగంగా పెరుగుతున్నాయి. భారతదేశంలోని పలు రాష్ట్రాల్లోనూ కరోనా కేసులు నమోదువుతున్నాయి. ఈ వివరాలను ఆయా రాష్ట్రాల అధికారులు మీడియాకు వెల్లడించాయి. మునుపటి వేవ్‌లతో పోలిస్తే మొత్తం కేసులు సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, దేశంలోని ముంబై, చెన్నై, అహ్మదాబాద్‌తో పాటు పలు నగరాలలో కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. మహారాష్ట్ర ఆరోగ్య శాఖ తెలిపిన వివరాల ప్రకారం ప్రస్తుత మే నెలలో ముంబైలో ఇప్పటివరకూ కొత్తగా 95 కేసులు నమోదయ్యాయి. జనవరి నుండి చూసుకుంటే మహారాష్ట్రలో మొత్తంగా 106 కేసులు నమోదయ్యాయి. ఇది గణనీయమైన పెరుగుదల అని నిపుణులు అంటున్నారు. మహారాష్ట్రలో ప్రస్తుతం 16 మంది కోవిడ్ బాధితులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇన్‌ఫెక్షన్ వ్యాపించకుంగా ఉండేందుకు బాధితులను కెమ్ ఆస్పత్రి నుంచి సెవెన్ హిల్స్ ఆసుపత్రికి తరలించారని ది టైమ్స్ ఆఫ్ ఇండియా ఒక రిపోర్టులో వెల్లడించింది.

మరోవైపు ముంబై మహా నగరంలో ఇన్ఫ్లుఎంజా, శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న రోగులకు కోవిడ్–19 పరీక్షలు నిర్వహిస్తున్నారు. కాగా ముందు జాగ్రత్త చర్యగా పూణేకు చెందిన వైద్యాధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. నాయుడు ఆసుపత్రిలో 50 పడకలను ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం నగరంలో ప్రభుత్వ ఆసుపత్రులలో కరోనావైరస్ యాక్టివ్ కేసులు లేవు. ఇటీవల 87 ఏళ్ల



వృద్ధుడికి పాజిటివ్ వచ్చిందని, అయితే అతను వైద్య చికిత్సతో కోలుకున్నాడని పూణే మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్య శాఖ అధికారి నీనా బోరాడే తెలిపారు. ఆస్పత్రులలో ప్రస్తుతం ఎటువంటి పరీక్షలు నిర్వహించడం లేదని, కేంద్ర మార్గదర్శకాల కోసం ఎదురు చూస్తున్నట్లు నీనా తెలిపారు.

తాజాగా తమిళనాడు, గుజరాత్, కేరళలో కొత్తగా కోవిడ్–19 కేసులు నమోదయ్యాయి. అలాగే పుదుచ్చేరిలో 12 కొత్త కేసులు నమోదయ్యాయి. చెన్నైలో ఇన్ఫ్లుఎంజాకు కారణమైన జ్వరాలు పెరుగుతున్నాయి. ఇవి కరోనా ఇన్ఫెక్షన్ అనుమానాలను పెంచుతున్నాయి. ప్రస్తుతానికి కర్ణాటకలో 16 యాక్టివ్ కేసులను నిర్ధారించగా, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో కొత్తగా ఏడు కొత్త కేసులు నమోదయ్యాయి. వీరంతా ఇంటివద్దనే చికిత్స పొందుతున్నారు. వైద్యులు వీరి నుంచి శాంపిల్స్‌ను సేకరించి, ల్యాబ్‌కు పంపించారు. రిపోర్టుల కోసం ఎదురు చూస్తున్నారు.

# అటెన్షన్‌లో కేంద్రమంత్రులు

**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీకి వస్తున్నారంటే కేంద్ర మంత్రుల్లో గుండె దడ మొదలవుతుంది. ఆయన ఫైళ్లు పట్టుకుని మరీ వచ్చి రాష్ట్రానికి సంబంధించిన నిధులు, ప్రాజెక్టుల కోసం వస్తారు. అందుకే చంద్రబాబు ఢిల్లీ టూర్ అంటే కేంద్ర మంత్రులు ఆయన ఏ ప్రతిపాదనలు తీసుకు వస్తారోనన్న ఉత్కంఠ వారిలో నెలకొంటుందట. ఏ ముఖ్యమంత్రి కూడా ఢిల్లీకి ఇన్నిసార్లు వచ్చి తమ రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, నిధుల కోసం ప్రయత్నించడం లేదని, కానీ చంద్రబాబు మాత్రం నెలలో రెండు సార్లు ఢిల్లీకి వచ్చి తమను కలసి వినతులను సమర్పించి తమ పనులను సాధించుకు వెళుతున్నారని కేంద్ర మంత్రులే అనుకుం టున్నారట. చంద్రబాబు నాయుడు నేడు ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు ఢిల్లీలోనే చంద్రబాబు ఉండనున్నారు. నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీకి బయలుదేరి వెళతారు. రేపు కేంద్ర మంత్రులను చంద్రబాబు కలవనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో పాటు ఏడుగురు కేంద్ర మంత్రులతో శుక్రవారం భేటీ కానున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులపై చర్చించనున్నారు. దీంతో చంద్రబాబు వస్తున్నారని, అపాయింట్ మెంట్ కావాలని అడిగిన వెంటనే వారు పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు వివరాలను తెప్పించుకునే పనిలో ఉన్నారట. ముఖ్యంగా ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ల మద్దతు పైనే ఆధారపడి ఉంది. వీరిద్దరూ మోదీ కంటే ముందు నుంచి రాజకీయాల్లో ఉన్నవారు. రాజకీయ




అనుభవం ఉన్న నేతలు మాత్రమే కాకుండా తమకు అవసరమైన వాటిని పట్టుబట్టి సాధించుకోవడంలో దిట్టలని పేరుపొందారు. ఇద్దరి నేతల అవసరాలు కూడా కేంద్రానికి ఉండటంతో అడిగిన వెంటనే అపాయింట్ మెంట్లు కూడా ఇచ్చేస్తున్నారు. అందులోనూ ఏపీ పరిస్థితి వేరు. అనేక హామీలు ఇచ్చి 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వంలో రెండు పార్టీలు కలసి ఉన్నాయి..అయినా ప్రజా సమస్యల పరిష్కారం ఇలా చేయొచ్చుగా సామరస్యంగానే చెప్పి... ఈ నేపథ్యంలో చంద్రబాబు తీసుకు వచ్చే ప్రతిపాదనలతో పాటు నిధుల విషయంలో కూడా చూసీచూడనట్లు వ్యవహరించాల్సి ఉంటుంది. చంద్రబాబు కూడా ఒక పట్టాన వదిలి పెట్టే రకం కాదు. ఆయన గత పర్యటనలో తనకు ఇచ్చిన హామీలను ఇంకా పెండింగ్ లో ఉండటాన్ని కూడా ప్రస్తావించి కేంద్ర మంత్రులను ఇరకాటంలో పడేస్తారు. అంతే కాదు సామరస్యంగా, సానుకూలంగా మాట్లాడుతూనే రాష్ట్ర ప్రయోజనాలకు అవసరమైన ప్రాజెక్టులను, నిధులను తీసుకెళ్లడంలో చంద్రబాబు నేర్పరి అని హస్తినలో టాక్. అందుకే చంద్రబాబు హస్తిన ప్రయాణం అంటే టీడీపీ పార్లమెంటు సభ్యుల హడావిడి అటుంచితే.. కేంద్ర మంత్రులు మాత్రం హై అటెన్షన్ లో ఉండాల్సిందేనట.

# భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశాం

**ఢిల్లీ:** దేశ రాజధానిలో జరిగిన 22వ బీఎస్ఎఫ్ పదవి పురస్కార కార్యక్రమానికి హాజరైన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, బీఎస్ఎఫ్, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అద్భుతంగా పనిచేశాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతమైందన్నారు. గతంలో పాకిస్థాన్ ఆధ్వర్యంలో జరిగిన దాడులకు ఆయా ప్రభుత్వాలు తగిన సమాధానం ఇవ్వలేదని అమిత్ షా విమర్శించారు. కానీ 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితి మారిందన్నారు. ఉగ్రవాద దాడులకు గట్టి సమాధానం ఇవ్వడమే కాదు, భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశామన్నారు అమిత్ షా.

**ఉరీ, సర్జికల్ స్ట్రైక్**

2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఉరీలో జరిగిన దాడి దేశాన్ని కలచివేసింది. ఈ దాడిలో భారత సైనికులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చారు. దీనికి సమాధానంగా భారత సైన్యం మొదటిసారిగా శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లి సర్జికల్ స్ట్రైక్ నిర్వహించింది. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది. ఈ సర్జికల్ స్ట్రైక్ ప్రపంచవ్యాప్తంగా భారత సైన్యం శక్తిని చాటిచెప్పింది.

**పుల్వామా ఎయిర్ స్ట్రైక్**

ఉరీ దాడి తర్వాత, 2019లో పుల్వామాలో మరో దాడి జరిగింది. ఈ దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సమాధానంగా భారత వైమానిక దళం ఎయిర్ స్ట్రైక్ నిర్వహించి, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ ద్వారా భారత్.. సాయుధ బలగాల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది.



**పహల్గామ్ దాడికి, ఆపరేషన్ సిందూర్**

ఇటీవల పహల్గామ్‌లో పాకిస్థాన్ ఉగ్రవాదులు అమాయక పర్యాటకులను వారి మతం ఆధారంగా గుర్తించి హతమార్చారు. ఈ దారుణ ఘటనకు సమాధానంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు, ప్రధానమంత్రి మోదీ రాజకీయ దృఢత్వం కలిసి పనిచేశాయి. చివరకు ఈ ఆపరేషన్ విజయవంతంగా పూర్తైంది. ఈ సందర్భంగా ప్రపంచం మొత్తం ఇప్పుడు భారత సైన్యాన్ని ప్రశంసిస్తున్నాయని షా వెల్లడించారు.

**బీఎస్ఎఫ్ పాత్ర**

ఈ సందర్భంగా బీఎస్ఎఫ్‌ను అమిత్ షా మెచ్చుకున్నారు. భారతదేశానికి అత్యంత సవాలుతో కూడిన సరిహద్దులైన బంగ్లాదేశ్, పాకిస్థాన్ రక్షణ బాధ్యతను బీఎస్ఎఫ్‌కు అప్పగించినట్లు ప్రస్తావించారు. ఈ క్రమంలో బీఎస్ఎఫ్ ఆ బాధ్యతను అద్భుతంగా నిర్వర్తిస్తోందని అమిత్ షా అన్నారు. మీ సామర్థ్యంతో ఈ సరిహద్దులను గొప్పగా కాపాడారని షా కొనియాడారు. ఈ క్రమంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం మరోసారి తన శక్తిని నిరూపించిందన్నారు. పహల్గామ్ దాడి తర్వాత, ప్రధానమంత్రి మోదీ తగిన సమాధానం ఇస్తామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఆ వాగ్దానాన్ని నెరవేర్చినట్లు చెప్పారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చిందన్నారు కేంద్రమంత్రి అమిత్ షా.

## కోటాలోనే విద్యార్థులు ఎందుకు చనిపోతున్నారు?



ఇంటర్నెట్ డెస్క్: రాజస్థాన్‌లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. కోటాలోనే ఇవి ఎందుకు చోటుచేసుకుంటున్నాయంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారంటూ నిలదీసింది. కోటా, ఐఐటీ ఖరగ్‌పుర్‌లకు చెందిన ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యల కేసులను విచారించిన జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం.. ఎఫ్ఐఆర్ నమోదులో పోలీసుల వైఖరిని తప్పుపట్టింది. ఐఐటీ ఖరగ్‌పుర్‌కు చెందిన విద్యార్థి (22) ఆత్మహత్యకు సంబంధించిన కేసును సుప్రీం విచారించింది. మే 4న హాస్టల్ గదిలో ఉరివేసుకొని మరణించగా.. పోలీసులు మాత్రం మే 8న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసు నమోదుకు నాలుగు రోజులు ఆలస్యం ఎందుకు అయ్యిందని సంబంధిత పోలీసు అధికారిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసులను తేలికగా తీసుకోవద్దని, చాలా తీవ్రత కలిగిన అంశాలని పేర్కొంది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలకు సంబంధించి మార్చి 24న ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన న్యాయస్థానం.. ఇటువంటి కేసుల్లో ఎఫ్ఐఆర్ త్వరగా నమోదుచేయడం ఎంతో ముఖ్యమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా పోలీసు అధికారి, ఐఐటీ ఖరగ్‌పుర్ తరఫు న్యాయవాది ఇచ్చిన వివరణలపై సుప్రీం ధర్మాసనం అసంతృప్తి వ్యక్తంచేసింది.

**పోక్సో చట్టం కింద దోషిగా తేలిన వ్యక్తికి ఏ శిక్షా వేయని సుప్రీంకోర్టు!**

కోటాలో నీట్‌కు సన్నద్ధమవుతోన్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగా.. ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని ధర్మాసనం తప్పుపట్టింది. గతంలో న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తున్నారని, ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని నిలదీసింది. సంబంధిత పోలీసు అధికారి విధి నిర్వహణలో విఫలమయ్యారని, కోర్టు ఆదేశాలను ఆయన పాటించలేదని పేర్కొంది. దీనిపై జులై 14 సదరు పోలీసు అధికారి హాజరై వివరణ ఇవ్వాలని సమన్లు జారీచేసింది. "రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారు? కోటాలోనే విద్యార్థులు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారు? ఈ విషయంపై ఎందుకు ఆలోచించడం లేదు? అని రాజస్థాన్ ప్రభుత్వం తరఫు న్యాయవాదిని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. ఇందుకు న్యాయవాది బదులిస్తూ.. ఆత్మహత్యల కేసులను పరిశీలించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.

## పాక్ ఆర్థిక వ్యవస్థపై దెబ్బకొట్టేందుకు భారత్ ప్రయత్నాలు

**ఇంటర్నెట్‌డెస్క్:**



పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆవేదనతో రగిలిపోయిన భారత్.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్ లోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసింది. ఉగ్ర నాగులకు ఆశ్రయం కల్పిస్తున్న పాక్ పైనా చర్యలకు ఉపక్రమించింది. సింధు నది జలాల ఒప్పందం అమలును తాత్కాలికంగా నిలిపివేసింది. అఖిలపక్ష సభ్యులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, దాయాది చర్యలను తూర్పారబడుతూ.. దౌత్య మార్గాల్లోనూ ఒత్తిడి తీసుకొస్తోంది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తే ఎలాంటి చర్యలకైనా వెనకాడబోమని పాకిస్థాన్‌కు పరోక్షంగా హెచ్చరికలు పంపుతోంది. ఈ క్రమంలోనే పాక్ ఆర్థిక మార్గాలను మూసివేసి, ఆ దేశ ఆర్థిక వ్యవస్థపైనా దెబ్బ కొట్టేందుకు భారత్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే దాయాదికి ఆర్థిక సాయం అందించే ప్రపంచ బ్యాంక్, ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎన్ఏటీఎఫ్)లను కలవాలని భారత్ యోచిస్తోంది. ప్రపంచ బ్యాంక్ 2 బిలియన్ డాలర్ల ఆర్థికసాయం చేస్తుందని పాక్ ఎన్నో ఆశలు పెట్టుకుంది. జూన్ నెలలో వరల్డ్ బ్యాంక్ దీనిపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో పహల్గాం దాడిని ఉటంకిస్తూ.. ప్యాకేజీపై పునరాలోచించాలని ప్రపంచ బ్యాంక్‌కు విజ్ఞప్తి చేసేందుకు భారత్ సిద్ధమవుతోంది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందన్న కారణంతో 2018 జూన్‌లో పాకిస్థాన్‌ను 'గ్రే జాబితా'లో చేర్చారు. దీంతో ప్రపంచ ఆర్థికసంస్థల నుంచి నిధులు మంజూరయ్యేవి కాదు. అయితే, ఉగ్రవాదం అణచివేతకు కృషి చేస్తామని హామీ ఇవ్వడమే కాకుండా.. ఉగ్రవాద సంస్థతో సంబంధం ఉన్న కొందరిని జైళ్లలో పెట్టడంతో.. 2022 అక్టోబర్‌లో పాక్‌ను ఆ జాబితా నుంచి తొలగించారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో పాక్‌ను మళ్లీ గ్రే జాబితాలో చేర్చాలని ఎఫ్ఏటీఎఫ్‌పై భారత్ తీవ్రంగా ఒత్తిడి తీసుకొస్తోంది. ఒకవేళ పాక్‌ను మళ్లీ ఆ జాబితాలో చేరిస్తే.. ప్రపంచ బ్యాంకు నుంచి రావాల్సిన 2 బిలియన్ డాలర్ల ప్యాకేజీ ఆగిపోయే అవకాశం ఉంది. మరోవైపు ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎమ్ఎఫ్) సంస్థ పాకిస్థాన్‌కు మే 9న 1 బిలియన్ డాలర్లు (సుమారు రూ.8,500 కోట్లు) ఆర్థికసాయం మంజూరు చేసింది. దీనిపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది.

## మహిళల హక్కుల్లో ప్రసూతి సెలవులు కీలకమైనవి..!



**ఇంటర్నెట్‌డెస్క్:** మహిళలకు ప్రసూతి సెలవులను దేశ అత్యున్నత న్యాయస్థానం మరోసారి సమర్థించింది. వారు మాతృత్వపు లబ్ధి, సంతానం పొందే హక్కుల్లో ఇవి అత్యంత కీలకమైనవని అభివర్ణించింది. ఏ సంస్థ స్త్రీలకు ఉన్న ప్రసూతి సెలవు హక్కును హరించలేదని న్యాయస్థానం వెల్లడించింది. తమిళనాడుకు చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయినికి రెండో వివాహం అనంతరం బిడ్డకు జన్మనిచ్చేందుకు ప్రసూతి సెలవులను నిరాకరించారు. దీంతో ఆమె అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తన మొదటి వివాహం నుంచి ఇద్దరు బిడ్డలకు జన్మనివ్వడంతో.. తాజాగా మరోసారి ప్రసూతి సెలవులకు నిరాకరించినట్లు వెల్లడించారు. తమిళనాడు రాష్ట్ర నిబంధనల ప్రకారం తొలి ఇద్దరు పిల్లలకు మహిళలు ప్రసూతి లబ్ధిని పొందే అవకాశం ఉంది. తాను రెండో వివాహం చేసుకొన్న అనంతరం ప్రభుత్వ ఉద్యోగంలో చేరినట్లు ఆ ఉపాధ్యాయిని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. అంతేకాదు.. తన రెండు కాన్పులకు ఎటువంటి ప్రసూతి సెలవులు వాడుకోలేదన్నారు. ఈ సందర్భంగా ఆమె తరఫున వాదిస్తున్న న్యాయవాది కేవీ ముత్తుకుమార్ స్పందిస్తూ.. ఆమె ప్రాథమిక హక్కులను హరించేలా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ఉందని పేర్కొన్నారు.

# సంపాదకీయం

## పొగాకు రైతుల సాగుగాథలు

బాపట్ల జిల్లా పర్చూరు మండలం వీరన్నపాలెంలో కౌలు రైతు ఆత్మహత్య! ముప్పాళ్ళ మండలంలో కౌలు రైతు ఆత్మహత్య! ఇంకొల్లు మండలంలో కౌలు రైతు ఆత్మహత్యాయత్నం! ఎందుకిలా జరుగుతున్నది? సుమారు 90 నుండి 150 రోజులు కష్టపడి ఆటుపోట్లను తట్టుకొని పొగాకు పంట సాగు చేశారు. పంట వేయక ముందు వివిధ కంపెనీల ప్రతినిధులు గ్రామాల్లో రైతాంగం చుట్టూ తిరిగి 'నల్ల బర్లీ వేయండి. గత సంవత్సరం రేటు ఇంకా రెండు మూడు సంవత్సరాలు ఉంటుంది' అని ప్రోత్సహించారు. ఫలితంగా పొగాకుతో పాటు ఇతర పంటలు వేసే రైతులు అన్నీ వదులుకొని నల్ల బర్లీ పొగాకు ఒక్కటే సాగు చేశారు. గత సంవత్సరం రేటు సంగతి పైవాడికెరుక. ఇప్పుడు ఎంతో కొంతకు కొనే నాథుడు కూడా లేడు. పైగా సంవత్సరం అంతా ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పులు, ఎరువులు, పురుగు మందుల షాపుల నుంచి అరువు తెచ్చిన రైతులు, కౌలు రైతులు చివరకు కూలీలకు డబ్బులు ఇవ్వలేకపోతున్నారు. భార్య మెడలో బంగారాన్ని తాకట్టు పెట్టినా సరిపోక అప్పుల వారికి మొహం చూపించలేకపోతున్నారు. కనీసం అడుగు ఆకు అమ్మయినా కూలి డబ్బులు తీరుద్దామంటే అది కూడా దారుణంగా ఉంది. అడుగు ఆకు కోస్తే క్వింటాకి రూ.5000 కూలి అయింది. ఆ అడుగు ఆకుని కంపెనీకి అమ్ముకుంటే కేవలం రూ.2500 వచ్చిందంటే పంట పండించడానికి అయిన ఖర్చు, కూలి కలిపి రాకపోయినా.. కూలీలకైన ఖర్చన్నా రాకపోగా అందులో సగం డబ్బు మాత్రమే వచ్చింది. వీటన్నింటి వలన ప్రత్యేకించి కౌలు రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.నేడు రైతులు కేజీ పొగాకును 30 రూపాయల నుండి 100 రూపాయల వరకు అమ్ముకుంటున్నారు. ఆ కేజీ పొగాకుతో కనీసం 1250 నుండి 2000 సిగరెట్ల వరకూ తయారవుతాయి. అంటే ఒక్కొక్క సిగరెట్టుకు 0.7 గ్రాముల నుండి ఒక గ్రాము వరకు పొగాకు వాడతారు. ఈ క్రమంలో కొంత వృధా అయినా తక్కువలో తక్కువగా సగటున 1250 సిగరెట్లు వస్తాయి. ఒక్కొక్క సిగరెట్టు సగటు ధర రూ.10 అనుకున్నా కేజీ పొగాకు ద్వారా ఉత్పత్తి అయిన 1250 సిగరెట్లను అమ్ముకుంటే కంపెనీకి రూ.12,500 వస్తాయి. రైతులకు పొగాకు కోసం రూ.30 నుండి రూ.100 పోతాయి. అంటే ఒక కేజీ పొగాకు ద్వారా రూ.12,400 ఆదాయం కంపెనీకి వస్తుంది. ఒక ఎకరాకు 12 నుండి 13 క్వింటాళ్ళు పొగాకు పండిస్తున్నారు. అంటే క్వింటా రూ.10,000 చొప్పున 12 క్వింటాళ్లు కొన్నారనుకుంటే రైతులకు రూ.1,20,000 వస్తున్నాయి. రైతు పెట్టిన పెట్టుబడి ఎకరాకు రూ.లక్ష 50 వేలు అయ్యింది. దాంతో రైతుకు ప్రతి ఎకరాకు రూ.30 వేల నుండి రూ.50 వేలు నష్టం వస్తుంది. అదే కంపెనీకి కేజీ పొగాకుతో చేసిన 1250 సిగరెట్లు అమ్ముకోవడం ద్వారా రూ.12,400 వస్తుంది. ఎకరా పొగాకు ద్వారా కంపెనీకి రూ.12 లక్షల 40 వేల ఆదాయం వస్తుంది. ఈ అంకెలు కొంచెం నమ్మడానికి కష్టంగా ఉంటుంది. కానీ ఐటిసి కంపెనీ అనేక వ్యాపారాలు చేస్తుంది. ఇంటర్నెట్‌లో లభించిన సమాచారం మేరకు 2024 సంవత్సరంలో కంపెనీ రూ.20 వేల 751 కోట్ల నికర లాభం పొందింది. ఆ కంపెనీకి రూ.91,826 కోట్ల విలువ గలిగిన స్థిరాస్తులున్నాయి. ఐటిసి కంపెనీ సీఈఓ జీతం నెలకు రూ.రెండు కోట్ల పైనే. అంటే గంటకు రూ.10 లక్షలు జీతం. మన రైతు సంవత్సరం అంతా ఎండనకా వాననకా ఆరుగాలం కష్టపడి పనిచేసినా%ా%ఆయన గంట జీతం అంత కూడా సంపాదించలేకపోతున్నాడు.క్యాడ్బరీ పరిస్థితి కూడా అలాగే వుంది. నేడు అంతర్జాతీయ మార్కెట్లో కోకో గింజలు కేజీ రూ.800 నుంచి రూ.900 రూపాయలు తక్కువ కాకుండా కొంటున్నారు. కానీ మన రాష్ట్రంలో మాండలిస్ కంపెనీ ఈ కోకో గింజలను కేవలం 450 రూపాయలకే కొంటున్నది. ఒక కేజీ కోకో గింజల నుంచి 800 గ్రాముల కోకో నిబ్స్ వస్తాయి. 400 నుండి 500 గ్రాముల కోకో లిక్విడ్ వస్తుంది. వంద గ్రాముల కోకో చాక్లెట్‌లో 70 గ్రాముల కోకో పదార్థాలుంటాయి. వంద గ్రాములు కోకో లిక్విడ్‌తో పది చాక్లెట్లు వస్తాయి. అలాగే మిల్క్ షేక్ అయితే 12 నుంచి 16 ముక్కలు వస్తాయి. చాక్లెట్లు ఒక కేజీకి సుమారుగా 150 ముక్కలు వస్తాయి. అంటే తక్కువలో తక్కువ కంపెనీకి రూ.16 వేలు వస్తాయి. కానీ రైతుకి ఇస్తున్నది కేజీకి రూ.450 మాత్రమే. అంటే రైతుకిచ్చిన దానికి అదనంగా 40 రెట్లు లాభం కంపెనీకి వస్తుంది. మాండలిస్ కంపెనీ 2022-2023లో రూ.1176 కోట్ల నికర లాభం పొందగా, 2023-2024లో రూ.2020 కోట్ల నికర లాభాలు సంపాదించింది. ఆ కంపెనీ కూడా రూ.5.76 లక్షల కోట్ల విలువ కలిగిన ఆస్తులున్నాయి. ఈ కంపెనీ షేర్ విలువ కూడా 64.14 డాలర్లకు పెరిగింది. ఈ మధ్య కాలంలో చాక్లెట్ల ధర 22 శాతం నుండి 30 శాతం వరకు పెంచారు. క్యాడ్బరీ కంపెనీ ఎమ్.డి స్థాయి అధికారుల జీతాలు నెలకు రూ.64 లక్షల నుండి రూ.96 లక్షల మధ్యలో ఉన్నాయి. అలాగే ఇతర ఉన్నతాధికారులు జీతాలు కూడా లక్షల్లో ఉన్నాయి. కానీ ఈ కంపెనీల లాభాలకు, స్థిరాస్తులకు, ఉన్నతాధికారుల జీతాలకు ముడి పదార్థమే మూలం. ఆ ముడి పదార్థం లేకపోతే కంపెనీ లేదు. లాభాలు లేవు. ఆస్తులు కూడా ఉండవు. కానీ ఆ ముడి పదార్థం పండించే రైతులు, కౌలు రైతులు అప్పుల పాలవుతున్నారు. వున్న కొద్దో గొప్పో ఆస్తులను కూడా అమ్ముకుంటున్నారు. చివరకు ఆత్మాభిమానంతో అప్పుల వారికి మొహం చూపించలేక అప్పులు తలుచుకుంటూ ఆప్తులను, భార్యాబిడ్డలను కూడా వదులుకొని ఆత్మహత్య చేసుకుంటున్నారు. కంపెనీలు లాభాలతో కోట్లకు పడగలెత్తుతుంటే, పొగాకు సాగు చేసిన కౌలు రైతులు చివరకు ఆత్మహత్య చేసుకుని పాడెక్కుతున్నారు. డబ్బు కంటే విలువైనది ప్రాణం. ఆ విలువైన ప్రాణాన్ని రైతాంగం బలవంతంగా తీసుకుంటున్నారంటే ప్రభుత్వం, ప్రజలు, సభ్యసమాజం ఆలోచించాలి. మీటింగ్‌కి వెళ్తున్నారా అని వెటకారంగా పలకరించటం, మంత్రిగారి దగ్గరికి వెళ్తున్నారా, కొనుగోలు ఇంకా ఆలస్యం అవుతుందని హెచ్చరించడం, ధర్నా చేస్తున్నారా ధర ఇంకా పడిపోతుందని బ్లాక్ మెయిల్ చేయడం. ఇదీ కంపెనీల ప్రతినిధులు గ్రామాల్లో చేసే ప్రచారం. వాస్తవంగా పొగాకు వేయమని ప్రజల్లో ప్రచారం చేసి, నమ్మించి మోసం చేసినందుకు ఈ కంపెనీ ప్రతినిధుల మీద ఐపిసి సెక్షన్ 426 కేసు పెట్టాలి. ఇప్పటికీ వ్యవసాయ శాఖ మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి సమక్షంలో కంపెనీల ప్రతినిధులు పలు దఫాలు చర్చించారు. అయినా కొనుగోలు వేగవంతం కాలేదు. మంత్రులు చర్చల తర్వాత కూడా కంపెనీలు కొనుగోళ్లు చేయటం లేదు. అంటే ప్రభుత్వ పాత్రని అనుమానించాల్సి వస్తుంది. ఈ పరిస్థితుల్లో... పొగాకు సాగుదారులందరూ ఐక్యంగా పోరాడితేనే పంటకు గత సంవత్సరం ధర సాధించగలుగుతారు.

# నాలుగేళ్ల 'అగ్నిపథ్' ఎవరి కోసం?

భారత్‌కు ఏడు పొరుగు దేశాలతో భూ, సముద్ర సరిహద్దులున్నాయి. ఇవి వరుసగా 14,868 కిమీ, 7,000 కిమీ (మొత్తం 21,868 కిమీ). ఒక్క బంగ్లాదేశ్‌తోనే 4,026 కిమీ భూ సరిహద్దు ఉంది. వీటిలో చాలా వరకు కంచె గాని, బి.ఎస్.ఎఫ్ పహారా గాని లేదు. ఇక, పాకిస్తాన్‌తో 3,323 కిమీ సరిహద్దు ఉంది. భారత్‌కు పొరుగు దేశాలతో సత్సంబంధాలనేవి గతానికి సంబంధించినవి. సోవియట్ రష్యా పతనం తర్వాత, యుద్ధ పరిస్థితిలో భారత్‌కు ప్రత్యక్షంగా అండగా నిలిచే దేశం ప్రపంచంలో మరేదీ లేదు. పైగా దేశంలో సైన్యం వినియోగం పెరుగుతోంది! అంతే కాదు. త్రివిధ దళాలు ఒకేసారి యుద్ధంలో పాల్గొనడం అసాధ్యం. ఈ పరిస్థితుల్లో, సైన్యాన్ని బలహీనపరిచే ఒక ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టడం చాలా ప్రమాదకరం. ఈ చర్యను ఖండించాలి కూడా. భారత ఆర్మీ 12 లక్షల మంది సైనికులతో ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద సైనిక దళం. ప్రతి సంవత్సరం 55,000 మంది సైనిక సిబ్బంది పదవీ విరమణ చేస్తున్నారు. ప్రతి సంవత్సరం సగటున 60,000 మంది సైన్యంలోకి నియమితులవుతున్నారు. దేశంలోనే అతి పెద్ద ఉద్యోగ సంస్థ సైన్యం. భారత సైనికుల శారీరక, మానసిక బలం, వృత్తి నైపుణ్యాలు, క్రమశిక్షణ, సామర్థ్యం, దేశభక్తి, త్యాగాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్నాయి. దీనికి కారణం అధిక-నాణ్యత, దీర్ఘకాలిక సైనిక శిక్షణా పద్ధతులు. ఆర్మీ లోని ఒక్కో సైనికుడు ఏడు సంవత్సరాల పాటు అత్యంత కఠినమైన శిక్షణ పొందుతాడు. శిక్షణలో విజయం సాధించిన వారిని యుద్ధ భూమిలో సైనికులకు సహాయకులుగా నియమిస్తారు. అక్కడ అవసరమైన అనుభవాన్ని గడించడానికి సైనికులను సహాయకులుగా నియమిస్తారు. అప్పుడు వారు నేరుగా యుద్ధంలో పాల్గొనవచ్చు. సైనికులకు ఇటువంటి సుదీర్ఘ శిక్షణ ఇవ్వడమనేది చాలా సాధారణమైన విషయం. 15 సంవత్సరాలపాటు సైన్యంలో సేవ చేసిన ఒక సైనికుడు ఉద్యోగ విరమణ చేసినప్పుడు 7 సంవత్సరాల శిక్షణతో కూడిన 15 సంవత్సరాల పని అనుభవమున్న సైనికుడిని ఆర్మీ కోల్పోతుంది. కఠోరమైన వ్యాయామం, క్రమశిక్షణ, సమతుల ఆహారం, అనుకూలమైన పని వాతావరణం, ఐక్యతా భావం, దేశం కోసం పని చేయాలనే మక్కువ వంటివన్నీ పౌర సమాజంలోని తోటివారితో పోలిస్తే రిటైర్మెంట్ సమయంలో ఆర్మీ జవాన్ శారీరక, మానసిక ఆరోగ్యంతో చురుకుగా వుంటాడు. 32 నుంచి 36 ఏళ్ల మధ్య సైనిక సిబ్బంది ఉద్యోగ విరమణ చేయాలనే నియమాన్ని దేశ తొలి రక్షణ దళాధిపతి, దివంగత బిపిన్ రావత్ వ్యతిరేకించారు. వీరిలా నైపుణ్యం, క్రమశిక్షణ కలిగిన మానవ వనరులను మరో 15 సంవత్సరాలు ఉపయోగించడం ఆర్మీకి ఎంతో ప్రయోజనకరమని ఆయన విశ్వసించారు. 62 సంవత్సరాల వయస్సులో ఉన్న ఒక సైనిక అధికారి ఆశించిన సామర్థ్యం, నాణ్యత, వేగంతో సేవలను అందించగలిగినప్పుడు 32-36 సంవత్సరాల మధ్య వయస్సుగల జవాన్ ఏ కారణం చేత ఆవిధంగా పనిచేయలేడనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. సైనిక సిబ్బంది ఉద్యోగ విరమణ వయస్సును 58 సంవత్సరాలకు పెంచాలని ఆయన ప్రభుత్వానికి లిఖితపూర్వక ప్రతిపాదనను సమర్పించారు. అయితే, సైనికుల రిటైర్మెంట్ వయస్సు, సైన్యం సగటు వయస్సు ఎంత ఉండాలనే దానిపై సైన్యంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.

యుద్ధం ప్రజలకు హాని కలిగిస్తుంది. ఈ ప్రపంచం యుద్ధం నుండి విముక్తి పొందితే మంచిది. ప్రపంచంలో యుద్ధానికి, సైన్యానికి ఖర్చు చేసే భారీ మొత్తాన్ని ప్రజా సంక్షేమం కోసం ఉపయోగించినట్లయితే ప్రపంచ ముఖచిత్రమే మారిపోతుంది. కానీ దాడి, దురాక్రమణ, యుద్ధం నిజమైనప్పుడు, దేశ ప్రయోజనాల కోసం సైన్యానికి డబ్బు కేటాయించేందుకు ఏ దేశమూ ఏమాత్రం వెనుకాడదు. సైన్యం సగటు వయస్సు తగ్గింపును, సైన్యం మీద చేసే ఖర్చు తగ్గింపును కారణంగా చూపించిన మోదీ ప్రభుత్వం 2022 నుండి 'లెఫ్టినెంట్' స్థాయి కంటే దిగువన ఉన్న అన్ని శాశ్వత పోస్టులకూ నియామకాలను నిలిపివేసింది. 'అగ్నిపథ్' ద్వారా మాత్రమే సైనిక నియామకాలు చేపట్టాలని నిర్ణయించింది. వాస్తవం ఏమిటంటే%ా%సైన్యానికి, దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న ఈ అగ్నిపథ్ ప్రాజెక్టును ఉపసంహరించు కోవాలని, సైన్యంలో భారీ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ, వ్యక్తిగతంగా లేదా సమిష్టిగా ఒక ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి%ా%వామపక్షాలు మినహా ఏ బిజెపి యేతర పార్టీ కూడా చొరవ తీసుకోలేదు. 17 నుండి 21 సంవత్సరాల మధ్య వయస్సుగల యువకులను 'అగ్నివీర్ ప్రాజెక్ట్' కింద 4 సంవత్సరాల పాటు సైన్యంలో నియమించుకుంటారు. ఏటా 46,000 మంది అగ్నివీర్ సిబ్బందిని నియమిస్తారు. వీరిలో 75 శాతం మంది (34,500) 4 సంవత్సరాల తర్వాత 25 సంవత్సరాల వయస్సులో రిటైర్ అవుతారు. మిగిలిన 25 శాతం మంది (11,500) 4 సంవత్సరాల తర్వాత శాశ్వత సైనిక సిబ్బందిగా నియమితులవుతారు. ఇతర శాశ్వత నియామకాలేవీ ఉండవు. 2019 జనవరి 1 నాటికి, సైన్యంలో 1,04,653 ఖాళీలు ఉన్నాయి. 2019 నుండి 2023 వరకు నాలుగు సంవత్సరాలలో శాశ్వత నియామకాలు జరగలేదు. 2025 వరకు శాశ్వత నియామకాలు ఉండవు. సంవత్సరానికి సగటున 55,000 ఉద్యోగ విరమణలతో 2026 జనవరి 1 నాటికి సైన్యంలో (1,04,653 ం 55,000 7) 4,89,653 ఖాళీలు ఉంటాయి. 12 లక్షల మంది సైనికుల స్థానంలో 7 లక్షల మంది సైనికులు ఎంత పని చేయగలరు? అత్యవసర సమయాల్లో సైన్యానికి సహాయం చేయగల సెంట్రల్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్‌లో 2022 జనవరి1 నాటికి 2,50,000 ఖాళీలు ఉన్నాయి. సైన్యంలో ఇంత పెద్ద సంఖ్యలో ఖాళీలున్న సమయంలో ఒకవేళ యుద్ధాన్ని ఎదుర్కోవాల్సి వస్తే! పౌర రక్షణ మాటేమిటి? దేశం ఇబ్బందుల్లో పడుతుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 2026 నుండి ఏటా 11,500 మంది అగ్నివీర్‌లను శాశ్వత స్థానాలకు నియమిస్తారు. చాలా పెద్ద సంఖ్యలో సైనికులు ఉద్యోగ విరమణ చేస్తారు. కాబట్టి 2026 నుండి, ఈ 7 లక్షలుగా వున్న సైన్యం సంఖ్య ప్రతి సంవత్సరం తగ్గుతూనే ఉంటుంది. మూడవది-నాలుగు సంవత్సరాల అగ్నివీర్ లను 6 నెలల నామ్ కే వాస్తే శిక్షణ తర్వాత నేరుగా యుద్ధానికి పంపుతారు. ఏడేళ్ల శిక్షణ తర్వాత సైన్యానికి సహాయకులుగా వెళ్లడానికి కేవలం ఆరు మాసాల శిక్షణతో సైనికులకు సహాయకులుగా పంపడానికి ఎంత వ్యత్యాసం వుంటుంది? ఇది ప్రత్యామ్నాయం అవుతుందా? యుద్ధం జరిగే అవకాశం ఉన్న దేశాలు తమ దళాల సంఖ్యను పెంచడంతో పాటు శిక్షణా వ్యవధిని, నాణ్యతను నిరంతరం మెరుగు పరుస్తున్నాయి. యుద్ధ భూమిలో సైనిక శిక్షణ పొందిన శత్రు సైనికులతో పోటీ పడటానికి 6 నెలల శిక్షణతో నాలుగేళ్ల కాంట్రాక్ట్ సైనికులు ఏ మంత్రదండాన్ని ఉపయోగిస్తారు? 2026 నుండి ఏటా 60,000 మందికి బదులుగా 11,500 మంది అగ్నిమాపక సిబ్బందిని శాశ్వత స్థానాలకు నియమిస్తారు. అంటే ఏటా 48,500 శాశ్వత నియామకాలకు అవకాశం తగ్గిపోతుంది. దేశ జనాభాలో 50 శాతం 24 ఏళ్ల లోపువారు. 65 శాతం మంది 35 ఏళ్ల లోపువారు. జనాభా సగటు వయస్సు 27.5 సంవత్సరాలు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి చూసినట్లయితే ప్రస్తుతం దేశంలో నిరుద్యోగం అత్యధిక స్థాయిలో ఉంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉపాధి దాదాపు సున్నా. ప్రభుత్వం సంవత్సరానికి ఉద్యోగ అవకాశాల సంఖ్యను 45,500కు తగ్గించడం ద్వారా నిరుద్యోగుల సంఖ్యను పెంచింది. ఇది ఉద్యోగార్థులను నిరాశపరిచింది. నాలుగేళ్ల తర్వాత రిటైర్ అయిన అగ్నివీర్ లకు ఎటువంటి పెన్షన్ లభించదు. 4 సంవత్సరాల సర్వీస్ సమయంలో తమ నెలవారీ జీతం నుండి 30 శాతం చొప్పున పక్కన పెట్టిన రూ.5,04,000 (వడ్డీని మినహాయించి), ప్రభుత్వం నుండి రూ.6,67,000 పొందుతారు. నాలుగేళ్ల సర్వీస్ తర్వాత, 21-25 సంవత్సరాల మధ్య వయస్సులైన అగ్నివీర్‌లు ప్రతి సంవత్సరం 37,500 మంది తమ ఉద్యోగాలను కోల్పోయి మళ్ళీ ఉద్యోగ మార్కెట్‌లోకి ప్రవేశిస్తారు. 25 సంవత్సరాల వయస్సులో ఉద్యోగం చేస్తూ మళ్ళీ నిరుద్యోగిగా మారడం, నెలవారీ ఆదాయం పూర్తిగా ఆగిపోవడం ఇవన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి వున్న సమస్యలు. ఈ 4 సంవత్సరాలు వారికి చదువుకోవడానికి లేదా మరో ఉద్యోగానికి సిద్ధం కావడానికి అవకాశం ఉండదు. కాబట్టి ఈ అగ్నిపథ్ సిబ్బంది అత్యంత పోటీ వాతావరణం వున్న ఉపాధి మార్కెట్‌లో కొత్త ఉద్యోగాలను పొందలేరని భావించవచ్చు. వాస్తవానికి, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉద్యోగ విరమణ చేసిన సైనిక సిబ్బందికి కేటాయించిన 92-95 శాతం స్థానాలు ఎల్లప్పుడూ ఖాళీగా ఉంటాయి. భర్తీ చేయబడవు. ప్రభుత్వం సైన్యం కోసం రిజర్వు చేసిన ఉద్యోగాలను తగ్గించాలన్న 'వ్యూహా'న్ని వేసినప్పుడు%ా%అగ్నివీర్ అనే ఈ నాలుగేళ్ల కాంట్రాక్టు కార్మికులను ఉద్యోగ విరమణ తర్వాత ప్రభుత్వ కార్యాలయాల్లో నియమించడం చాలా కష్టం. ఈ విషయాన్ని పక్కన పెడితే, రిటైర్ అయిన వారికి ఆర్మీ ప్రదానం చేసే బ్యాచిలర్ డిగ్రీలను ఏ ప్రభుత్వమూ గుర్తించదు. ఆయుధాలను ప్రయోగించగల సామర్థ్యం ఉన్న అగ్నివీర్‌లు సంవత్సరానికి 37,500 మంది కఠోరమైన నిరుద్యోగ ప్రపంచంలోకి వచ్చిపడుతుంటారు. వారికి కడుపు నింపుకోవడమే సమస్య అవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచించారా? ప్రభుత్వ నిరాకరణకు నిరసనగా ఇంత పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత ఒక ఉగ్రవాద సంస్థలో చేరితే తలెత్తే పరిణామాలను మోడీజీ ఆలోచించారా? ఆర్మీ ప్రయోజనాల దృష్ట్యా, దేశ ప్రయోజనాల రీత్యా, ఈ 'అగ్నివీర్' ప్రాజెక్టును వెంటనే ఉపసంహరించుకుని, సైన్యం-పౌర రక్షణలో ఉన్న అన్ని ఖాళీలను పూర్వపు పద్ధతిలో భర్తీ చేయడం ఎంతైనా అవసరం.

జాతీయ భద్రత విషయంలో రాజీ పడటానికి ఆస్కారం లేదు. అవాస్తవ ఆలోచనలను అమలు చేయాలనుకోవడం కూడా సరి కాదు.

# వైపరీత్యాల పట్ల అవగాహన ఏదీ

ప్రపంచ వ్యాప్తంగా అనేకానేక దేశాల్లో ప్రకృతి విపత్తులు విరుచుకు పడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసంతో ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నం అవుతున్నాయి.ఈ సందర్భంగా ప్రకృతి వైపరీత్యాల గురించి అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరం. సహజ, సాంస్కృతిక వనరులను ధ్వంసం చేసి, ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే ప్రకృతి పరమైన, మానవ ప్రేరేపిత ఆకస్మిక సంఘటనలే విపత్తులు. విపత్తు అనే పదాన్ని ఇంగ్లిష్‌లో "డిజాస్టర్" అంటారు. ఇది మధ్యయుగం నాటి ఫ్రెంచి పదం. దీన్ని మూడు భాషా పదజాలల నుంచి గ్రహించారు. అవి..1) డస్ (Dus), ఆస్టర్ (Aster) అనే గ్రీకు పదాలు. 2) డెస్ (Des), ఆస్ట్రే (Astre) అనే ఫ్రెంచ్ పదాలు. 3) డిస్ (Dis), ఆస్ట్రో (Astro) అనే లాటిన్ పదాలు గ్రీకు, లాటిన్ భాషల్లో డిజాస్టర్ అంటే 'దుష్ట నక్షత్రం' అని అర్థం. అలానే విపత్తు అనే పదాన్ని ఇంగ్లీషులో డిసాస్టర్ అంటారు. విపత్తు ఒక భయంకర పరిస్థితి. దీంతో సాధారణ జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. పర్యావరణ స్థితి విచ్ఛిన్నం అవుతుంది. భూమి కంపించడం వలన జరిగే వైపరీత్యాలు, జల వైపరీత్యాలు, వడగాలి, అగ్ని, మహమ్మారులు, అంతరిక్షం ప్రభావాల సంఘటనలు , సౌర జ్వాలలు తదితరాల ప్రభావం మానవ జీవితంపై అధికంగా ఉంది. విపత్తుల వల్ల 1) వరదలు - 30 శాతంబీ 2) తుపానులు - 21 శాతంబీ 3) కరవు-19 శాతంబీ 4) మహమ్మారి వ్యాధులు - 15 శాతంబీ 5) భూకంపాలు, సునామీలు - 8 శాతంబీ 6) భూతాపాలు - 4 శాతం 7) హిమపాతాలు - 11 శాతంబీ 8) అగ్ని పర్వతాలు - 1 శాతంబీ 9) కీటక దాడులు - 1 శాతంబీ నష్టాలు సంభవిస్తున్నాయి. డిజాస్టర్ నాలెడ్జ్ నెట్‌వర్క్ (ఐడీకేఎన్) రిపోర్టుల ప్రకారం దేశంలోని 29 రాష్ట్రాలు ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఏదో ఒక విపత్తుకు తరచు గురవు తున్నాయి. దేశంలోని తీర ప్రాంతాలు విశిష్టమైన ప్రకృతి వనరులు, జీవ వైవిధ్యానికి ప్రతీకలు. దేశ ఆర్థిక పరిపుష్టి లో విశేషమైన పాత్ర ఇవి పోషిస్తున్నాయి.13 రాష్ట్రాల్లోని 84 జిల్లాలు, అండమాన్, లక్షద్వీప్ కేంద్రపాలిత రాష్ట్రాల్లో 7,500 కిలోమీటర్లలో సముద్ర తీర ప్రాంతం విస్తరించి ఉంది. వీటిల్లో గుజరాత్ (1,214 కి.మీ.) ఆంధ్రప్రదేశ్‌లో (7 కి.మీ.) రాష్ట్రాల్లో అధికంగా తీరప్రాంతం ఉంది. అడవులు, చిత్తడి నేలలు, పగడపు దిబ్బలు, ఉప్పునీటి కయ్యలు, ఇసుక నేలలు వంటి జీవ వైవిధ్యం తీరప్రాంతాల్లో ఉంటాయి. తీరంలోని యాభై కిలోమీటర్ల లోపు రమారమి ముప్పై కోట్ల మేర జనాభా నివసిస్తుంది. పర్యావరణ సమ తుల్యత లోపించడం వాతావరణంలో పెనుమార్పులు విపత్తులకు మూలకారణం పెరుగుతున్న జనాభా, నగరీకరణ, తీర నియంత్రణ, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలు, పరిశ్రమలు, ఓడరేవుల విస్తరణ తీరంలోని జీవ వైవిధ్యానికి చేటు తెస్తూ సమస్యకు ఆజ్యం పోస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు నివేదికల ప్రకారం.. భారత దేశంలో సంభవించే విపత్తుల వల్ల జాతీయ ఆదాయంలో ఏటా 2.25 శాతం నష్టం వాటిల్లుతోంది. 'ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్' రిపోర్ట్ ప్రకారం భారత్‌లో గత మూడున్నర దశాబ్దాలుగా దాదాపు 431 రకాల విపత్తులు సంభవించాయి. వీటి ద్వారా సుమారు 1,43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. 15 కోట్ల మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీటి ప్రభావానికి గురయ్యారు. సుమారు 4,800 కోట్ల అమెరికన్ డాలర్ల ఆస్తి నష్టం జరిగింది. ఇవి ఇప్పటి వరకు భారత దేశంలో, ప్రపంచంలోనూ ఎక్కువసార్లు సంభవించిన విపత్తు 'వరదలు'గా ఆ నివేదిక పేర్కొంది. ప్రకృతి విపత్తులకు భారత్ అంతులేని మూల్యాన్ని చెల్లిస్తోందని ఐక్యరాజ్య సమితి తాజా నివేదిక కుండ బద్దలు కొట్టింది. 20 ఏళ్లలో విపత్తుల కారణంగా దేశం 7,950 కోట్ల డాలర్లు (సుమారు రూ.5.91 లక్షల కోట్లు) నష్టపోయింది. ఆర్థిక నష్టాలు, పేదరికం, విపత్తుల పేరిట 2017 ఆగస్టులో విడుదలైన నివేదికలో వివిధ, దేశాలు నష్టపోయిన మొత్తం విలువ 2.9 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అంతకుముందు 20 ఏళ్ల వ్యవధి నష్టాల కంటే ఇది రెట్టింపు. ప్రపంచంలో విపత్తుల వల్ల నష్ట పోతున్న వారి సంఖ్య 211 మిలియన్లు. విపత్తుల వల్ల భారత్ లో ఏటా 10 బిలియన్ల డాలర్ల నష్టం నష్టం జరుగుతోంది. మన దేశంలో భూమి వరదలకు 12శాతం ( 8శాతం) గురవుతోంది. ప్రకృతి వైపరీత్యాలైన తుపానులు, వరదల్లో మృతి చెందేవారికి ప్రభుత్వం నష్ట పరిహారాన్ని ఇస్తోంది. ప్రకృతి విపత్తులు, బీమా రంగం తన పాత్రను ఎక్కువగా నిర్వర్తిస్తూ వస్తుంది. ఈ రంగం, కొన్ని నష్టాలను పూడ్చుటకు తనవంతు సహాయ సహకారాలను అందిస్తుంది. హరికేన్లు, దావాలనాలు, ఇతర విపత్తులు సంభవించి నపుడు ఈ బీమా రంగం సాయం అందిస్తున్నది. పర్యావరణ పరిరక్షణ చట్టం(1986)కు అనుబంధంగా తీరప్రాంత నియంత్రణ నిబంధనల పేరిట కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్ జెడ్) నోటిఫికేషన్‌ను కేంద్ర ప్రభుత్వం 1991లో అమలులోకి తీసుకొచ్చింది. కొన్ని వర్గాల కార్యకలాపాలకు అడ్డుగా ఉన్న ఈ నిబంధనలను అమలు చేయడంలో ప్రభుత్వ వ్యవస్థ విఫలమయింది. విదేశీ నౌకా నియంత్రణ, పర్యా వరణ పరిరక్షణ, ప్రమాదకర వ్యర్థాల నిర్వహణ, అటవీ, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక చట్టాలు తీరప్రాంత పరిరక్షణతో ముడివడి ఉన్నాయి. 1991 నాటి నిబంధనల్లో తీరాన్ని మూడు విభాగాలు(సీఆర్ జెడ్-1,2,3)గా విభజించారు. ఆయా ప్రాంతాల్లో వివిధ నిర్మాణాలు చేపట్టడానికి నియంత్రణలు విధించాలి. అయితే పలు ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలు చేపట్టే కార్యక్రమాలకు ఇవి అడ్డుగా ఉన్నాయన్న ఉద్దేశంతో నిబంధనల్లో సవరణలు తీసుకొచ్చారు తప్పితే, నోటిఫికేషన్ లక్ష్యాలకు అనుగుణంగా నియమాలు అమలు చేసిన దాఖలాలు తక్కువ. సీఆర్జెడ్ నిబంధనలను 1991 మధ్య కాలంలో 12సార్లు సవరించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల విస్తరణకు అనుమతించారు. ఈ నోటిఫికేషన్ అమలుచేయాల్సిన బాధ్యత రాష్ట్రాలదే. అయితే నిబంధనల అన్ని అభివృద్ధి కార్యక్రమాలను నియంత్రించి ప్రకృతి వ్యవస్థలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అభివృద్ధి పనుల పేరిట మడ అడవులు, హరితవనాలను విచ్చలవిడిగా ధ్వంసం చేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు నిధులు, కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విపత్తుల యాజమాన్య ప్రణాళికల అమలు మొక్కుబడిగా మారాయి. 2011 నుంచి కేంద్ర ప్రభుత్వ సాయంతో నిర్మించ తలపెట్టిన బహుళ ప్రయోజక దశాబ్దాల క్రితంనాటి తుపాను షెల్టర్లు పూర్తిగా శిథిలమయ్యాయి. ప్రకృతి వైపరీత్యాల నివారణకై, ప్రణాళికలను బడ్జెట్లో ప్రత్యేకంగా పొందు పరచాల్సిన అవసరం ఉంది. నష్టం అంచనాలో పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలను భాగ స్వాములను చేయాలి. ప్రకృతి వ్యవస్థలకు హాని కలగకుండా, గొలుసుకట్టు హరిత వనాల పెంపకానికి, మడ అడవుల పునరుద్ధరణకు ప్రత్యామ్నాయ వనీకరణ నిధులను సమకూర్చాలి. వైపరీత్యాలకు దారి తీయకుండా తీరప్రాంత వనరుల వినియోగం జరిగేలా చర్యలను ప్రభుత్వం ముమ్మరం చేయాలి. క్షేత్రస్థాయి నుంచి పైదాకా ప్రభుత్వ వ్యవస్థల స్పందన బట్టి బాధిత ప్రజలకు భవిష్యత్తులో విపత్తులను ఎదుర్కో గలమనే ధైర్యం కలిగించాలి.

# థైరాయిడ్ రుగ్మతలతో భారతీయులు

25 మే 1965న ఏర్పడిన 'యూరోపియన్ థైరాయిడ్ అసోసియేషన్'కు గుర్తుగా ప్రతి ఏటా 25 మే రోజున 'ప్రపంచ థైరాయిడ్ దినం' నిర్వహిస్తూ, థైరాయిడ్ రుగ్మతలకు గల కారణాలను, నివారణ మార్గాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరుగుతున్నది. 25 నుంచి 31 మే వరకు ప్రతి ఏట 'అంతర్జాతీయ థైరాయిడ్ అవగాహన వారం' కూడా నిర్వహించడం అనవాయితీగా మారింది. 25 మే 2008 నుండి ప్రారంభమైన ప్రపంచ థైరాయిడ్ దినం వేదికగా థైరాయిడ్ రుగ్మతలు, జాగ్రత్తల పట్ల ప్రజల్లో అవగాహన కోసం ప్రసార మాధ్యమాలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమ వేదికలు, సభలు, సమావేశాలు, చర్చలు, విద్యాలయాల్లో పోటీలు లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. సీతాకోక చిలుక ఆకారంలో ఉన్న థైరాయిడ్ వినాళ గ్రంథి మానవ మెడ కింది భాగంలో ఉంటుంది. ఎండోక్రైన్ వ్యవస్థలో భాగమైన థైరాయిడ్ గ్రంథిలో రెండు రెక్కల్లాంటి ఆకారాలను 'లోబ్స్' అని, వాటిని కలిపే కణజాలాన్ని 'థైరాయిడ్ ఇస్తుమస్' అని అంటారు. శరీరంలో జరిగే జీవక్రియలను నియంత్రించే 64 (థైరాక్సిన్), టి3 (ట్రై అయొడోథైరోనిన్) మరియు పెప్టైడ్ హార్మోన్ అనబడే కాల్సిటోనిన్ హార్మోన్లను స్రవిస్తుంది. థైరాయిడ్ హార్మోన్లతో సక్రమ జీవ క్రియ రేటు, గుండె పనితనం, మహిళల్లో రుతు చక్ర నియంత్రణ, కండర మరియు జీర్ణ క్రియ విధులు, మెదడు అభివృద్ధి, ఎముకల పటిష్టత, ప్రోటీన్ సంశ్లేషణం, పిల్లల శారీరక అభివృద్ధి లాంటి ముఖ్య విధులను నిర్వహిస్తాయి. మెదడు కింది భాగాన ఉన్న పిట్యుటరీ గ్లాండ్ స్రవించే క్రియాశీలత ఆధారపడి ఉంటుంది. థైరాయిడ్ హార్మోన్లు అవసరం కన్న అధికంగా లేదా తక్కువగా స్రవించడం వల్ల పలు రుగ్మతలు కలుగుతాయి. అయోడిన్ లోపంతో థైరాయిడ్ వాపు (థైరాయిడిటిస్), గాయిటర్ (థైరాయిడ్ ఎన్లార్జ్ మెంట్), థైరాయిడ్ నోడూల్స్, కాన్సరస్ ట్యూమర్, థైరాయిడ్ సర్జరీ, జెనెటిక్ ప్రీడిస్పొజిషన్, ఆటో ఇమ్యున్ గ్రేవ్స్ డిసీజ్, కాంజెనిటల్ సమస్యలు, థైరాయిడ్ స్టార్మ్ లాంటివి థైరాయిడ్ రుగ్మతలకు కారణం అవుతాయి. థైరాయిడ్ గ్రంథి అతి చురుకుగా పని చేసినప్పుడు 'హైపర్ థైరాయిడిజమ్' రుగ్మత కలిగి చెమట పట్టడం, ఆందోళనలు, రుతు స్రావం తగ్గడం, ఆకలి పెరగడం లాంటి రోగ లక్షణాలు కనిపిస్తాయి. థైరాయిడ్ గ్రంథి చురుకుదనం అతిగా తగ్గితే ఆహారం, పాల ఉత్పత్తులు, అయొనైజ్డ్ 'హైపోథైరాయిడిజమ్' రుగ్మత కలిగి బరువు తగ్గడం, ఒత్తిడి పెరగడం అతిగా రుతుస్రావం లాంటి లక్షణాలు కలుగుతాయి. ఆకలి పెరగడం లాంటి రోగ లక్షణాలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. భారత దేశ జనాభాలో 42మిలియన్ల ప్రజలు థైరాయిడ్ రుగ్మతలతో బాధ పడుతున్నారు. థైరాయిడ్ రుగ్మతల్లో హైపర్ థైరాయిడిజమ్, హైపో థైరాయిడిజమ్, గాయిటర్, థైరాయిడ్ కాన్సర్, థైరాయిడిటిస్ లాంటి రుగ్మతలు ముఖ్యమైనవి. థైరాయిడ్ రుగ్మత ఉందని తెలియని ప్రజలు కూడా అసంఖ్యాకంగా ఉండటం విచారకరం. ఉత్తర భారతంలో హైపో థైరాయిడిజమ్ రుగ్మత అధికంగా బయట పడుతున్నది. ప్రతి 8మంది మహిళల్లో ఒకరికి థైరాయిడ్ సమస్య టిఎస్ హెచ్ ఉందని అంచనా... అయోడిన్ లోపం వల్ల గాయిటర్ వ్యాధి 200 మిలియన్ ప్రజల్లో ఉందని తేలింది. థైరాయిడ్ సంబంధ వ్యాధి నిర్ధారణకు టి3, టి4 మరియు టియసాచ్ హార్మోన్ల స్థాయిని నిర్ధారిస్తారు. కాల్సిటోనిన్ స్థాయిని బట్టి థైరాయిడ్ కాన్సరు నిర్ణయిస్తారు. థైరాయిడ్ రుగ్మతలకు చికిత్సలుగా థైరాయిడ్ సర్జరీ, మెడికేషన్, రేడియో ఆక్టివ్ అయోడిన్, రేడి యేషన్, హార్మోన్ పిల్స్, రీకాంబినంట్ హుమన్ టియస్ హెచ్ విధానాలను వాడతారు. థైరాయిడ్ సమస్యలకు విరుగుడుగా ప్రోటీన్, కాల్సియమ్, అయోడిన్, మెగ్నీసియం మరియు విటమిన్ల ఆహారాన్ని తీసుకునేలా జీవనశైలిని అలవర్చుకోవాలి. అయోడిన్ లోపం ప్రధాన కారణంగా గుర్తించి థైరాయిడ్ సమస్యలకు పిల్లలు లోను కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. సమగ్ర ఆహారం, పాల ఉత్పత్తులు, అయోడైజ్డ్ ఉప్పు, లాంటివి థైరాయిడ్ గ్రంథికి ఆరోగ్యాన్ని సమకూర్చుతాయి. సులభంగా నివారించగల థైరాయిడ్ రుగ్మతల పట్ల లోతైన అవగాహన కలిగి, తరుచుగా పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యకర థైరాయిడ్ వినాళ గ్రంథిని నిర్మించుకుందాం.

## అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందాలి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



అన్నపురెడ్డిపల్లి మే24(వుదయం ప్రతినిధి): అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో శాసనసభ్యులు స్వయంగా హాజరై లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ప్రతి అర్హుడు ప్రభుత్వ పథకాలతో లబ్ధిపొందాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం కర్తవ్యంగా భావించి సేవ చేస్తున్నానన్నారు ప్రజల అవసరాలు తెలుసుకుని వాటిని నెరవేర్చే క్రమంలో రాబోయే మూడున్నర సంవత్సరాలలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా బాధ్యత వహిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు....

## ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే.

### పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను పిఆర్సి మరియు పెండింగ్ బిల్స్ ను తక్షణమే చెల్లించాలి: టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు.



మధిర మే 24 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. మధిరలోని సిపిఎస్ ఉన్నత పాఠశాల నందు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ శిక్షణా తరగతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూవేసవి సెలవులను శిక్షణ తరగతులు నిర్వహించడంఅభినందనీయమని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి దోహదం చేస్తాయని అన్నారు. 2025 26 విద్యా సంవత్సరం నుండి ప్రాథమిక స్థాయిలో నర్సరీ మరియు కేజీ తరగతులను ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాఠశాలలను విలీనం చేసే ఆలోచన మానుకొని ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచడం కొరకు ప్రయత్నాలు చేయాలని ప్రభుత్వం చేపట్టబోయే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 25 నుండి 31 వ తారీకు వరకు జరిగే ఎన్రోల్మెంట్ జీపు జాతాలు ఉపాధ్యాయులు పాల్గొని ఎన్రోల్మెంట్కు కృషిచేయవలసిందిగా పిలుపునిచ్చారు. పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని, డీఎస్సీ 2024 ద్వారా నియామకం అయినటువంటి ఉపాధ్యాయులకు నియామక తేదీని నవంబర్ 10 గా ఆర్థిక శాఖ నుంచి ఉత్తర్వులు ఇప్పించాలని, 2008 డీఎస్సీ కాంట్రాక్టు ఉపాధ్యాయులకు వెంటనే వేతనాలు చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్స్ ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల బిల్స్ అన్నింటి కూడా క్లియర్ చేసి ఉద్యోగ ఫ్రెండ్లీ ప్రభుత్వంగా పేరు నిలుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు శ్రీనివాసరావు, నారపోగు సుధాకర్ మండల అధ్యక్షులు బండారు నాగరాజు, మహిళ ఉపాధ్యక్షురాలు కాజా సునీత,కోశాధికారి బైర్ల చెన్నయ్య, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ మల్ల రాజు, మండల కార్యదర్శులు ఊట్ల కొండలరావు, కూరపాటి రమేష్, ఎండి రఫీ, బొబ్బిలిపాటి రమేష్, దారిశెట్టి మహేంద్ర కుమార్, సంగు కృష్ణ ఆంజనేయులు,డేవిడ్ రాజు, పోతినేనిరాజేష్,గోపీచంద్,అర్జున్,గుర్రాల జనార్దన్ రెడ్డి, జగన్నాథం, పఠాన్ బాజీ ఖాన్,పిట్టల రాము, పెంటి రాంబాబు, సంతోష్ కుమార్, త్రినేత్ర, రెహమాన్. ఆనంద్ సునీల్ కుమార్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు....

అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ....



చంద్రుగొండ, మే24( వుదయం ప్రతినిధి): అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ స్పష్టం చేశారు. శనివారం చంద్రుగొండ మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థులకు అర్థం అయ్యేలా విద్యభోధన జరగాలన్నారు. అయ్యన్నపాలెంలోని రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను అందజేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కులను పేదలకు అందజేశాడు. సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఎమ్మేల్యేకు వినతిని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ, సోసైటి చైర్మన్ చెవుల చందర్రావు, ఏఈఓ శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు...

## టీపీసీసీ అధ్యక్షులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వేముల రమేష్



హనుమకొండ, మే 24(వుదయం జిల్లా ప్రతినిధి) : ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర టీపీసీసీ లీగల్ సెల్ అధికార ప్రతినిధి వేముల రమేష్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూనని ఆయన తెలిపారు. ఇంకా మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆ భగవంతుడు మీకు నిండు నూరేళ్లు ఆశీర్వాదం ఉండేలా చూడాలని టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫ్సనల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ లాడే. రమేష్ సీనియర్ న్యాయవాది మాజీ హన్మకొండ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న సేవలో సినీ హీరో బాలఆదిత్య

సిరిసిల్ల, మే24(వుదయం ప్రతినిధి): కుటుంబ సమేతంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామిని చంటిగాడు మూవీ హీరో బాలఆదిత్య, యాక్టర్ కౌశిక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకుని, సేవలో తరించారు. స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అర్చకులు వారిని ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే ఉక్కుపాదం మోపుతాం

భద్రాచలం, మే24(వుదయం ప్రతినిధి): బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో ఇసుక అక్రమ రవాణా జరిగే వారి పై ఉక్కుపాదం మోపుతామని రెవెన్యూ అధికారులు తెలియజేశారు. సారపాక గ్రామంలో రాత్రులు ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న విషయం తెలుసుకొని శనివారం రెవెన్యూ సిబ్బందితో బ్రిడ్జి కిందకు వెళ్లే దారిలో జేసీబీని తీసుకువెళ్లి ట్రాక్టర్స్ తిరగకుండా గాడి కొట్టించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఎలాంటి పర్మిషన్ లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నవారు పట్టుబడితే వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని తెలియజేశారు.

## పెండ్లి వేడుకల్లో ముందస్తు పాల్గొన్న పుట్ట దంపతులు అటవీ గ్రామంలో బస



జయశంకర్ భూపాలపల్లి మే 24(వుదయం ప్రతినిధి) సాధారణంగా రాజకీయ నాయకులు ఓ వివాహ వేడుకల సమయంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వెళుంటారు కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా జరుగుతోంది. ఓ మాజీ సర్పంచ్ కుమారుడి వివాహ వేడుకల సందర్భంగా ఓ మాజీ ఎమ్మెల్యే ఆయన సతీమణి ఒక రోజు ముందు నుంచే అడవి గ్రామంలో జరిగే వివాహ వేడుకలకు హజరయ్యారు. మంథని నియోజకవర్గంలోని రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని పలిమెల మండలం బూర్గు గూడెం అటవి గ్రామంలో జరుగుతున్న వివాహ వేడుకలకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, ఆయన సతీమణి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజలు హజరయ్యారు. దమ్మూరు మాజీ సర్పంచ్ మడె సుక్కమ్మ కుమారుడు భీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సత్యనారాయణ వివాహ ముందస్తు వివాహ వేడుకల్లో బాగంగా శుక్రవారం సాయంత్రం పుట్ట దంపతులు బూర్గుగూడెం వెళ్లారు. వివాహ వేడుకల సందర్బంగా జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాత్రి పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక వివాహాల్లో వివాహం చేసుకున్న ఆలం మౌనిక రతన్ కుమార్ నివాసంలో బస చేశారు. ఈ సందర్భంగా రతన్ కుమార్ దంపతులు సామూహిక వివాహాలో వివాహం చేసుకుని పిల్ల పాపలతో సంతోషంగా ఉన్నామని పుట్ట దంపతులకు తెలియజేశారు, మరునటి రోజు శనివారం సత్యనారాయణ%-% శివాని (హేమలత)వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నామమాత్రంగా వివాహ వేడుకలకు హజరై వధూ వరులను ఆశీర్వదిస్తున్న ఈ రోజుల్లో వరుడు ఇంటిలో జరిగే వేడుకలకు ముందుగానే హజరై వివాహ తంతును దగ్గరుండి జరిపించిన పుట్ట దంపతులను మండలంలోని ప్రజలలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వేడుకలలో టీఆరెఎస్ పార్టీ నాయకులు జక్కు రాకేష్, లింగంపల్లి శ్రీనివాస్ రావు, అలీమ్ ఖాన్,వంశీ వర్ధన్ రావు, మహిళ నాయకురాలు కేదారి గీత. తోపాటు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ లో భరత్ విద్యార్థి రాజశేఖర్ రెడ్డి కి స్టేట్ 30 వ ర్యాంక్



మధిర మే 24 (వుదయం ప్రతినిధి) తెలంగాణ పాలిటెక్నిక్ ఎంట్రన్స్ లో 116/120 మార్కులు సాధించి, స్టేట్ 30 వ ర్యాంక్ తో భరత్ విద్యానికేతన్ విద్యార్థి శీలం రాజశేఖర్ రెడ్డి మధిర డివిజన్ టాపర్ గా నిలచాడు. భరత్ స్కూల్ కు చెందినన. దేవాహర్ష రెడ్డి, 113/120, చలువాది సైలేష్ 106/120 మార్కులు, టి. భార్గవ్ రెడ్డి 101/120 మార్కులతో మంచి ర్యాంకులు సాధించారు. వీరిని పాఠశాల. ఈ విద్యార్థులు ఎస్ఎస్సి లో కూడా 579/600,578/600,577/600 మార్కులతో మధిర డివిజన్ ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులు, యాజమాన్యం శీలం విద్యాలతా వెంకటరెడ్డి, హెడ్ మాస్టర్ జె, కోటేశ్వరరావు, ఐఐటి ఫౌండేషన్ డీన్ కె రవీందర్ రెడ్డి, త్రివేణి మేడం, అజీమ్ పాషా, ఉమా, స్రవంతి మేడం తదితరులు అభినందించారు

## చెట్టుకు ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

మెదక్, మే24(వుదయం ప్రతినిధి): నార్సింగి మండలం సంకాపూర్ గ్రామానికి చెందిన బైకరి యాదగిరి(42) అనే రైతు మధ్యాహ్నం ఇంటి నుండి బయటికి వెళ్లి రాత్రి అయినా రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలికి పోలీసులు చేరుకొని యాదగిరి మృతికి గల కారణాలు విచారణ చేస్తున్నారు.

## వర్ధన్నపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనానికి శంకుస్థాపన

ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు



వర్ధన్నపేట మే 24( వుదయం ప్రతినిధి):వర్ధన్నపేట మున్సిపల్ పట్టణంలో నూతనంగా నిర్మించనున్న కళాశాల భవనానికి శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు శనివారం శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి, విద్యారంగ అభివృద్ధికి మరింత ఉతమిచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. విద్యా రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే ఈ నూతన కళాశాల భవన నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండాలని, ఈ నూతన భవనం విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన అభ్యాస వాతావరణాన్ని అందిస్తుందని తెలిపారు. సుమారు 10 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఈ భవనంలో తరగతి గదుల సంఖ్య, ప్రయోగశాలలు, గ్రంథాలయం వంటి సౌకర్యాలు ఉంటాయని వివరించారు. నూతన భవనం తొందరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని,ఈ నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు మరిన్ని మెరుగైన విద్యా అవకాశాలు లభిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు కళాశాల అధ్యాపకులు, తాహసిల్దార్ విజయ్ కుమార్ ,నాయకులు నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు,మాజీ అయినవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు మైస సురేష్,
మండలయూత్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్,అల్లం నేని కమలాకర్ రావు, సమ్మెట సుదీర్,పోశాల వెంకన్న, తుమ్మల రవీందర్, పులి శ్రీను, అక్బర్, కీమా నాయక్,నాను నాయక్,లింగం రజిత రెడ్డి, విలాశారపు వెంకట్ మరియు అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలిసెట్ ఎంట్రన్స్ లో సత్తా చాటిన టీవీఎం పాఠశాల విద్యార్థి సాయి గౌతమ్



మధిర మే 24 (వుదయం ప్రతినిధి) తెలంగాణ పాలిసెట్ ఎంట్రెన్స్ ఫలితాలలో మధిర టీవీఎం ఉన్నత పాఠశాలకు చెందిన చింతోజు సాయి గౌతమ్ రాష్ట్రస్థాయిలో ఎం బైపీసీ విభాగంలో 44వ ర్యాంక్ ఎంపీసీ విభాగంలో 66వ ర్యాంకు సాధించడం జరిగింది. మాగం యశ్వంత్ రాష్ట్రస్థాయిలో 839వ ర్యాంక్ సాధించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి వై, ప్రభాకర్ తెలిపారు. పదవ తరగతి ఆద్యంతం సాయి గౌతమ్, యశ్వంత్ లు వివిధ రకాల టాలెంట్ టెస్ట్ లోను చక్కని ప్రతిభ చూపిస్తూ ర్యాంకులు సాధించడం జరిగిందని, దానిని కొనసాగిస్తూ పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో 575, 577 మార్కులతో ప్రభుత్వ పాఠశాలలో జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం జరిగిందని తెలియజేస్తూ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు, వీరిని చక్కగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

మంచిర్యాల, మే24(వుదయం ప్రతినిధి): జన్నారం మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించామని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజాఫర్ అలీఖాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గోర్యగూడ వాగును పరిశీలించిన ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్

ఆసిపాబాద్, మే24(వుదయం ప్రతినిధి): : కెరమెరి మండలంలో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు మండలంలోని గోర్యగూడ, అనార్పల్లి, లక్మాపూర్ వాగులు ఉద్ధృతంగా ప్రవహించాయి. దీంతో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ గోర్యగూడ వాగు వద్దకు వెళ్లి పరిశీలించి పరిస్థితులు తెలుసుకున్నారు.
వాగుల వద్ద ఉన్న ప్రజలతో మాట్లాడి పలు సూచనలు చేశారు. రైతులు, మత్స్యకారులు జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి మే 24 (వుదయం ప్రతినిధి ):మండల కేంద్రంలో చెందిన సంగెం యాకయ్య , మచ్చ కొమురయ్య (లైబ్రరీ) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఒకొక్క కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సహాయం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి అందించారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, ఐత రామ్ చందర్, ముద్రబోయిన సుధాకర్, చందు రామ్, గురునాథం, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, మైస వెంకటేశం, చందు లక్ష్మన్, ఉబ్బని కిషోర్, పిరని రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానవంతులు మౌనంగా ఉంటే అసమర్థులు రాజ్యం వెళ్తారు




పెద్దపల్లి, మే, 24, (వుదయం) ప్రతినిధి: సమాజానికి దిక్సూచి కావాల్సిన శాసనసభలు, నేడు అనుభవశూన్యుల వేదికగా మారుతున్నాయని పౌరసమాజం ఆవేదన వ్యక్తం చేస్తోంది. జ్ఞానం, అనుభవం, అర్హతలకన్నా పార్టీ వ్యూహాలు, డబ్బు, సామాజిక సమీకరణాలు కీలకంగా మారడంతో అసమర్థులకే పాలన బాధ్యతలు లభిస్తున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక గ్రామంలో కూడా చాయ్ హోటల్ పెట్టి నడిపించని వ్యక్తి కామర్స్ మంత్రిగా పదవి చేపట్టాడు. సైన్స్, టెక్నాలజీ మధ్య తేడా కూడా తెలియని వ్యక్తి, టెక్నాలజీ శాఖను నడిపిస్తున్నాడు. జీవితంలో బడి గోడల్ని చూడని వ్యక్తి, విద్యాశాఖను నిర్వహిస్తున్నాడు. నాగలి పట్టి పొలం దున్నని వ్యక్తికి వ్యవసాయ శాఖ అప్పగించారు. ఎప్పుడూ చక్రం తిప్పని మహిళకు టెక్స్టైల్ శాఖను అప్పగించారు. అన్నిటికీ మించి %-% ఏ పనిచేయని వ్యక్తి ప్రధాని పదవిలో కొనసాగుతున్నాడు. ఈ పరిణామాలపై పలువురు పౌరులు, రచయితలు, విద్యావేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "జ్ఞానవంతులు మౌనంగా ఉంటే, అసమర్థులు అధికారంలోకి వస్తారు. ప్రజలు మేలుకోవాలి'' అని వారు పిలుపునిచ్చారు. ప్రజలు ఎన్నికల సమయంలో నేతల అర్హత, అనుభవాన్ని బేస్ చేసుకుని ఓటు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే పాలన వ్యవస్థపై ప్రజలకు నమ్మకం తగ్గే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్, మే24(వుదయం ప్రతినిధి): కల్హేర్ మండలానికి చెందిన గుర్రపు భాగ్యలక్ష్మికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ, 56, 000ల చెక్కును శనివారం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లబ్ధిదారులకు తన స్వగృహంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ చౌహాన్, గుర్రపు బాల్ రాజు, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేయాలి

నిర్మల్, మే24(వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను గడువులోగా పూర్తయ్యేలా చూడాలని ఎంపీఓ గోవర్ధన్ సూచించారు. శనివారం దిలావర్పూర్ మండలంలోని సాగ్వి గ్రామపంచాయతీలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. సెగ్రికేషన్ షెడ్, నర్సరీని పరిశీలించి నర్సరీ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# శివాలయ నిర్మాణానికి చర్యలు

## భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి



నారాయణపేట టౌన్ మే 24(వుదయం ప్రతినిధి) నారాయణపేట నియోజకవర్గం కోయిలకొండ మండలం జమాల్ పూర్ గ్రామ పంచాయతీ ఎదురుగా శివాలయానికి చెందిన స్థలాన్ని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి దేవాలయ నిర్వాహకులు, గ్రామస్థులతో కలిసి శనివారం పరిశీలించారు. శివాలయ నిర్మాణానికి తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి హామినిచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గత కొంతకాలంగా అసంపూర్తిగా నిలిచిపోయిన శివాలయాన్ని నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని రాజ్ కుమార్ రెడ్డిని కోరారు. శివాలయ నిర్మాణానికి కృషి చేస్తానని రాజ్ కుమార్ రెడ్డి గ్రామస్థులకు భరోసా ఇచ్చారు. శివాలయ నిర్మాణానికి రాజ్ కుమార్ రెడ్డి అంగీకరించడంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నరేష్ గౌడ్, దేవాలయ నిర్వాహకులు రవీందర్ గౌడ్, నర్సింహులు గౌడ్, యాదయ్య, కృష్ణయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తలు ముంగిట్లో రైతులకి సూచనలు

## తారపల్లిలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం



పెద్దపల్లి జిల్లా: మే, 24, (వుదయం) ప్రతినిధి:శ్రీరాంపూర్ మండలంలోని తారపల్లి గ్రామంలో శనివారం 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో మిర్చి, మొక్కజొన్న, వరివంటి ధాన్యాలు, కూరగాయలు, పత్తి వంటి పంటలతో పాటు పశుపాలన విస్తృతంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో తారపల్లిని ఎంపిక చేసి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.రైతులు రసాయన ఎరువులు, మందులకు బదులుగా సేంద్రీయ పద్ధతులను అనుసరించాలని శాస్త్రవేత్తలు సూచించారు. సహజంగా తయారయ్యే ఎరువులు ఉపయోగించి పంటల దిగుబడి పెంచే మార్గాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శ్రీనాథ్, శాస్త్రవేత్తలు శ్రీధర్ సిద్ధి, ఏవోనాగార్జున, మధుకర్ రావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన అధికారులు

చెన్నూరు, మే24(వుదయం (ప్రతినిధి): కుంటాల మండలంలోని పెంచికల్పాడ్ గ్రామంలోని అర్ధాంతరంగా నిలిచిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తాహశీల్దార్ కమాన్ సింగ్, ఎంపీడీవో లింబాద్రి శనివారం పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్లీట్ చేసి ఇవ్వాలని లేదా వాటి స్థానంలో ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసి ఇవ్వాలని లబ్ధిదారులు గ్రీవెన్స్ లో కలెక్టర్ దరఖాస్తు చేసుకోగా కలెక్టర్ ఆదేశాల మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించడం జరిగిందన్నారు.

## మస్కాపూర్ విద్యార్థులను అభినందించిన కలెక్టర్

కరీంనగర్, మే24(వుదయం (ప్రతినిధి): పదవతరగతి ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించి అవార్డులు పొందిన మస్కాపూర్ హైస్కూల్ లోని 5 గురు విద్యార్థులు, అందుకు కృషిచేసిన టీచర్లను నిర్మల్ లో రాత్రి జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ అభిలాష అభినవ్, డిప్యూటీ కలెక్టర్ ఫైజల్ అహ్మద్, జిల్లా విద్యాశాఖాధికారి పి. రామారావు, పరీక్షల అధికారి ముదారపు పరమేశ్వర్ అభినందించారు. ఈ అవార్డు తీసుకున్న మస్కాపూర్ విద్యార్థులు శ్రీవల్లి, రాజు, ఆదర్శిని, స్నిగ్ధ, రోహిత్ రాజ్.

# అంతర పంటలు వెయ్యండి అధిక లాభాలు పొందండి వ్యవసాయ శాఖ అధికారులు



దమ్మపేట, మే24(వుదయం (ప్రతినిధి): స్థానిక వ్యవసాయ కళాశాలలోని శాస్త్రవేత్తలు దమ్మపేట మండలం పెద్ద గొల్లగూడెం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 150 మంది రైతులు,మహిళలు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కళాశాల నుంచి డాక్టర్, కే, కోటేశ్వరరావు, మరియు డాక్టర్ పి, నీలిమ, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక మొత్తంలో పామ్ ఆయిల్ సాగు చేస్తున్న రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మేలైన యాజమాన్య పద్ధతులు చేపట్టడం వల్ల అధిక దిగుబడును పొందడం ఎలా మరియు భూసార పరీక్ష యొక్క ప్రాముఖ్యత వివరించడం జరిగింది. ముఖ్యంగా ఆయిల్ పామ్ లో వేసుకోదగ్గ అంతర పంటల గురించి చర్చించడం జరిగింది. అంతర పంటలైనటువంటి కోకో, వక్క, జాజికాయ, హెలికానియా వంటి పంటల గురించి వివరించడం జరిగింది. అంతర పంటల ద్వారా అధిక ఆదాయం పొందచ్చని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫాం పాండు యొక్క ప్రాముఖ్యత, ఇంట్లో ఇంకుడు గుంతలు తవ్వడం వల్ల కలిగే లాభాలు వివరించడం జరిగింది. . ఈ కార్యక్రమానికి ఏ ఈ ఓ, అను బాబు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# హలో ఉద్యమకారుల్లారా చలో పాలకుర్తి..



రాయపర్తి మే 24 (వుదయం ప్రతినిధి):పాలకుర్తిలో జరిగే సదస్సుకు తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలిరావాలని రాయపర్తి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో వాల్ పోస్టర్లను ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక నియోజకవర్గ అధ్యక్షులు మూల ప్రభాకర్ గౌడ్ జనగామ జిల్లా కన్వీనర్ పోలాస సోమయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్రంలో గద్దెకెక్కిన టిఆర్ఎస్ బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించడంతో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులతో పాటు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి సంక్షేమ ఫలాలను అందజేస్తామని తన మేనిఫెస్టో పెట్టడంతో ఉద్యమంలో చితికి పోయిన ఉద్యమకారులలో కొత్త ఆశలు చిగురెత్తి సంతోషంతో కాంగ్రెస్ పార్టీని స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి 18 నెలలు కావస్తున్నప్పటికీ ఉద్యమకారుల గుర్తింపు విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ కూడా అనుసరిస్తున్న తీరుతో ఉద్యమకారులలో అసంతృప్తి నెలకొందని అధికార ప్రభుత్వాలు సామాజిక స్పృహలను కోల్పోయినప్పుడు వాటికి గుర్తు చేయడం ఉద్యమకారుల బాధ్యత, దానిలో భాగంగానే తెలంగాణ ఉద్యమకారులు నేడు పాలకుర్తిలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక ఆధ్వర్యంలో ఉద్యమకారులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు సింగారపు దీపక్ , సింగ మహేందర్ రాజు, రాయపర్తి ఉద్యమ నాయకులు గాడి పెల్లి యాకన్న, ఎండి యూసుఫ్ , అయిత దేవేందర్, మంద సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కటింగులు లేకుండా దిగుమతులు చేసుకోవాలి.

**ధాన్యం కాంటాలను వేగవంతం చేయాలి.**

**మిల్లర్లను అధికారులు గాడిలో పెట్టాలి.**

**తడిసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.**



ఖానాపురం మే24(వుదయం (ప్రతినిధి): ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతన్నల వరి ధాన్యం ప్రకృతి వైపరీత్యంతో తడిసి ముద్దైన వరి ధాన్యమును మిల్లర్లు ఎలాంటి కటింగులు కోతలు విధించకుండా దిగుమతులు చేసుకునే విధంగా అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోలు పూర్తయ్యేంత వరకు నిత్యం పర్యవేక్షణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సలహా సూచన మేరకు మండలంలోని గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లోని తడిసిన వరి ధాన్యమును బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎంపీపీ మాజీ మార్కెట్ చైర్మన్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు మందకోడిగా సాగడంతోనే రైతుల వరి ధాన్యం తడిసి ముద్దయిందని ఆరోపించారు. మిల్లర్లను అధికార యంత్రాంగం కట్టడి చేస్తే రైతుల ధాన్యం దిగిమతులు త్వరగా అవుతాయని తెలుపుతూ, ఇప్పటికైనా అధికార యంత్రాంగం మేలుకొని తక్షణమే తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి సంబంధిత మిల్లులలో దిగుమతి అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, కొనుగోలను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య, మాజీ సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ యాదవ్, మాజీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు వల్లెపు శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తేజావత్ బాలునాయక్ రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల బిల్లులు చెల్లించండి

**సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్**



నారాయణపేట టౌన్ మే 24(వుదయం ప్రతినిధి) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీల బిల్లులు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ డిమాండ్ చేశారు. నారాయణపేట మండల పరిధిలోని చిన్న జట్రం, ఆంత్వార్ గ్రామాల ఉపాధి కూలీలు పనిచేస్తున్న పని ప్రదేశాలను శనివారం ఆయన సందర్శించి వారితో మాట్లాడారు. కూలీలకు పని ప్రదేశంలో టెంట్లు పనిముట్లు ,మంచినీళ్లు, ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలను కల్పించాల్సిన అవసరాలను ప్రభుత్వం మర్చిపోయిందని విమర్శించారు. ఉపాధీ హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులకు కూడా మూడు నెలలు గడుస్తున్నా వేతనాలు అందివ్వడం లేదని విమర్శించారు. కూలీల , క్షేత్ర సహాయకుల సీనియార్ మేటిల సమస్యలు పరిష్కరించాలని మే 26 సోమవారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో కూలీలు, క్షేత్ర సహాయకులు, సీనియార్ మేటీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# గిరిజన రైతులను నిరుత్సాహ పరచకండి

**మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోయల అచ్యుతరావు**



మే 24 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): ఆయిల్ ఫామ్ సాగువలనే గిరిజన రైతులు బాగుపడ్డారని గిరిజన రైతులను నిరుత్సాహ పరచకండి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్. కొయ్యల అచ్యుత్ రావు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దమ్మపేట మండల%శీ% లొ రైతులకు అధిక ఆదాయం తెచ్చిపెట్టే.పంట ఆయిల్ ఫామ్ దమ్మపేట మండలంలో ఆయిల్ ఫాం సాగు చేస్తున్న రైతులు. రోజురోజుకు పెరుగుతున్నారు ముఖ్యంగా గిరిజన రైతులు అధికంగా ఆయిల్ ఫామ్ పంట వైపు మొగ్గు చూపుతతున్నరు.ఈ క్రమంలో రెండెకరాలు మూడు ఎకరాలు ఉన్న రైతులు ఎక్కువగా పామాయిల్ పంట వేసుకోవడానికి ముందుకు వస్తున్నారు.పేద రైతులు బాగుపడటం ఇష్టంలేని.కొంతమంది ప్రైవేట్ ఫ్యాక్టరీల యాజమాన్యాలు కొంతమంది వ్యక్తుల ద్వారా తెలంగాణ ఆయిల్ పేడ్ లో ఆఫ్ టైప్ మొక్కలు ఉన్నాయని దుష్ప్రచారం చేస్తున్నారు కొంతమంది ప్రైవేట్. కంపెనీలకు.వత్తాసు పలుకుతున్నారు గిరిజన రైతులను నిరుత్సాహపరచకండి. పేద గిరిజన హరిజన రైతులు బాగుపడటం ఇష్టం లేని కొంతమంది బడా వ్యక్తులు వ్యవసాయ మంత్రి తుమ్మల పైన లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. అలాంటి వ్యక్తులను గిరిజన సమాజం సహించదని ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు పేర్కొన్నారు

# పరీక్షలలో కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి.

**పరీక్షలో ఫెయిల్ అయిన విద్యార్థులకు మెలకువలు అవగాహన.**

**ఇన్చార్జ్ ఎంపీడీవో, మండల ఎంఈఓ.**





ఖానాపురం మే24(వుదయం (ప్రతినిధి): పదవ తరగతి పరీక్షలలో విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఇన్చార్జ్ ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్, మండల విద్యాశాఖ అధికారి డి శ్రీదేవి విద్యార్థులకు తెలిపారు. మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశాల అనుసారం పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు మనోధైర్యం కలిపించి పరీక్షలలో కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివి నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలుపుతూ, విద్యార్థిని విద్యార్థులు పరీక్షలలో ఫెలయ్యామని నిరుస్తావా పడకుండా కసితో కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివి అద్భుతమైన విజయం సాధించాలని విద్యార్థులకు తెలుపుతూ ఫెయిల్ అయి పలువురు ఎన్నో అద్భుతాలు సాధించిన వారి ఉదాహరణలు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం దూలం రాజేందర్, ఏపీఎం సుధాకర్, కాంప్లెక్స్ హెచ్ఎంలు ఆరిఫ్ హుస్సేన్, విజయ పాఠశాలల హెచ్ఎంలు, ఎంఆర్సి స్టాఫ్ శశిధర్, రమేష్ , శ్రీను, భాస్కర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్లు బేకరీలు దాబాలలో తనిఖీలు... జరిమానాలు...

**కోరుట్ల మున్సిపాలిటీ ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు...**



కోరుట్ల మే 24 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎ మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్లు బేకరీలు దాబాలలో నిల్వ ఉంచిన పదార్థాలు నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికారులు శనివారం తనిఖీ చేపట్టారు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు బేకరీలు టిఫిన్ సెంటర్లు లకి అకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ నిలువ ఉంచిన పదార్థాలను స్వాధీనం పరుచుకొని సుమారుగా 10 వేల 500 రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో నిషేదించాలి లేని యెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలని తెలిపారు వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి పొడి హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్ డబ్ల్యు ఎం –2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడునన్నారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్ బాలే అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి మహేష్ మున్సిపల్ సిబ్బంది హేమంత్ జవాన్ రమేష్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# రాజన్న సేవలో కరీంనగర్ ఏసీపీ

వేములవాడ, మే24(వుదయం (ప్రతినిధి): వేములవాడ శ్రీపార్వతి రాజరాజేశ్వర స్వామివారిని శనివారం కరీంనగర్ ఏసీపీ వెంకటస్వామి కుటుంబ సమేతంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. గతంలో వేములవాడ టౌన్ సీఐగా పనిచేసిన విషయం మనందరికీ తెలిసిందే. హాలిడేస్ సందర్భంగా అధిక సంఖ్యలో వేములవాడ రాజన్న ఆలయానికి భక్తులు చేరుకుంటున్నారు.

# నేత్రదానం మహాదానం నంగునూరి సత్యనారాయణ

గజ్వేల్, మే24(వుదయం (ప్రతినిధి): నేత్రదానం మహాదానమని లయన్ నంగునూరి సత్యనారాయణ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు రచ్చ లక్ష్మీ అకాల మరణం చెందగా, వారి కుటుంబ సభ్యుల సమ్మతితో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో మృతురాలు రచ్చ లక్ష్మి నేత్రాలు కంటి వైద్యులు సేకరించారు. ఈ సందర్భంగా లయన్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ నేత్ర దానం మహా దానం అని తెలిపారు.

# కోదాడ వాసికి డాక్టరేట్

## డాక్టరేట్ ప్రకటించిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యాలయం

**మమతను ప్రత్యేకంగా అభినందించిన పట్టణ వాసులు..**



కోదాడ టౌన్ మే 24(వుదయం) కోదాడ పట్టణానికి చెందిన చింతలపాటి మమత నాగేంద్రంకు ఉస్మానియా యూనివర్శిటీ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ఉస్మానియా యూనివర్శిటీ బిజినెస్ మేనేజిమెంట్ విభాగంలో కోవిడ్ మహమ్మారికి ముందు తరువాత ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో ఉద్యోగుల నిలుపుదల వ్యూహాలపై తులనాత్మక అధ్యయనం అనే పరిశోధన అంశంపై ప్రొఫెసర్ వి. శేఖర్ పర్యవేక్షణలో చింతలపాటి మమత పిహెచ్డి పూర్తి చేయడంతో ఈ డాక్టరేట్ వరించింది.మమతకు డాక్టరేట్ వరించడంతో మమత నాగేంద్రం, తల్లిదండ్రులు శ్రీరాములు– నాగమణి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు పట్టణవాసులు సైతం ఆమెను అభినందించారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల మే 24 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామం మాజీ ఎంపీటీసీ లక్కడి స్వామి రెడ్డి తల్లి అనుభవ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం జగిత్యాల పట్టణ ఎనిమిదో వార్డుకు చెందిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ కోటగిరి వెంకటేశ్వర్లు తల్లి మంగమ్మ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ పరామర్శలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తోపాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దామోదర్ రావు నక్క రవీందర్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ వై పాల్ రెడ్డి డిష్ జగన్ అరె రవి నక్క హరీష్ గుంటి రవి శేఖర్ మధు కరుణాకర్ లక్ష్మణ్ ఎల్జి రమేష్ సంతోష్ రావు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగే విధంగా విద్యార్థులకు విద్యా అందించాలి



జయశంకర్ భూపాలపల్లి మే 24(వుదయం ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు నమ్మకం కలిగి విధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ అన్నారు మహాదేవపూర్ మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో డి.యస్.సి, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ(యస్ సి.ఈ.అర్. టి) తెలంగాణ,హైద్రాబాద్ వారు సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన(ఎఫ్ యల్ యన్) పై కోర్స్ డైరెక్టర్ మండల విద్యాధికారి బాల్నే ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో ప్రాథమిక తోపాటు ప్రాథమికొన్నత పాఠశాలలో బోధిస్తున్న ప్రధానోధ్యాయులకు,సెకండరీ గ్రేడ్ టీచర్లకు ఐదు రోజుల పాటు జరిగిన శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం శనివారం నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ ఈ ఐదు రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలను పిల్లలకు వ్యయా ప్రయాసాలకోర్చి ఐనా నేర్పించి,మంచి ఫలితాలు తీసుకొచ్చినట్లైతే ప్రభుత్వ పాఠశాలల పైనా,ప్రభుత్వ ఉపాధ్యాయుల పైనా గానీ మంచి నమ్మకం ఏర్పడి, పాఠశాలలు పది కాలాల పాటు నిలుస్తాయని ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా విద్యార్థులకు విద్యా అందించాలని అన్నారు, అదేక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాయిత లక్ష్మణ్ మాట్లాడుతు ఐదు రోజులు శిక్షణ కార్యక్రమములో నేర్చుకున్న బోధన పరమైన మెళుకువలను పాఠశాలలో ఖచ్చితంగా ఉపయోగించినట్లయితే విద్యార్థులు అభ్యాసన సామర్థ్యాలు మెరుగుపడి,ఫలవంతమైన అభ్యాసన ఫలితాలు వెలువడుతాయని అన్నారు ఈ కార్యక్రమంలోమండల రిసోర్స్ పర్సన్స్ గా బాధ్యతలు నిర్వర్తించిన నవీన,స్పందన,మనోజ్,సాంబయ్య,అర్జున్,సదయ్య,కుమార స్వామి,రాంబాబు, సీనియర్ ఉపాధ్యాయులు తిరుపతి,కల్యాణి,శంకర్,శ్రీను,రాజు కుమార్,సునీత,కోటేష్, మొండయ్య, ఎర్రయ్య,పద్మ శ్యామ్,స్రవంతి,రమేష్ ,రాము పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ తో జీవితం అంధకారం

## హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి



హుస్నాబాద్ మే24(వుదయం ప్రతినిధి): ఉజ్వల భవిష్యత్తుకోసం ముందుకు సాగుతున్న యువతరం డ్రగ్స్ కు దూరంగా ఉండాలని డ్రగ్స్ వాడకంతో జీవితం అంధకారంగా మారుతుందని హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం రోజున అక్కన్నపేట మండలం లో మొదటి రోజు గోవర్ధనగిరి రేగొండ ధర్మారం పోతారం జే కపూర్ నాయక్ తండా గ్రామాలలో డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర కార్యక్రమాన్ని హుస్నాబాద్ జేఏసీ,మహిళా సంఘాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు అనేవి పట్టణాలలో నుండి పల్లెల్లోనున్న వీధుల్లోకి అక్రమ రవాణా ద్వారా కొందరు డబ్బులను పోగు చేసుకోవడం కోసం గ్రామాల్లో ఉన్న నిరుపేద కుటుంబాల బిడ్డలు ఈ గంజాయి ,కొకైన్, ఛరస్, హాషిష్, ఎక్సటసి లాంటి మొదలగునవి సింథటిక్ డ్రగ్స్ లను తీసుకోవడం వల్ల యువతి యువకులు విద్యార్థులు చదువులకు దూరమై డ్రగ్స్ కు బానిసలు అవుతూ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లోన్ అప్స్, బెట్టింగ్స్, ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ సైబర్ నేరస్తులకు చిక్కుతూ కష్టాలను కొనితెచ్చుకుంటున్నారని, ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటూన్నారని అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం సర్వం ధారపోసి పెంచిన తల్లిదండ్రులకు తీరని వేదన మిగులుస్తూ కుటుంబాలను వీధిపాలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని మన పిల్లల బాధ్యత మనదేనని,డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, ఏపిఎం శ్రీనివాస్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, ఉప్పుల కుమారస్వామి అక్కన్నపేట మండలం జేఏసీ ఇన్చార్జి వేముల జగదీష్, హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ నాయకురాలు కోడూరి శ్రీదేవి, హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు తాళ్లపల్లి జగన్ ,తాళ్లపల్లి ప్రభాకర్,పెట్టం కుమారస్వామి, అక్కన్నపేట మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు అశ్విని, సిసి రాజు, పంచాయతీ కార్యదర్శులు కార్తీక్, మహేష్ ,అశోక్ ,జేరుపోతుల ఆంజనేయులు మరియు వివిధ గ్రామాల వివో అధ్యక్షులు లత, వివోఏలు కవిత, సంతోష, అనూష, శ్రీలత, పద్మ మరియు మహిళలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ఏకత్వం, శాంతి సామరస్య స్థాపనకై కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లు

## -వరంగల్ జిల్లా జడ్జి వి. బి. నిర్మల గీతాంబ



హనుమకొండ, మే 24(వుదయం జిల్లా ప్రతినిధి) : సమాజంలోని వివిధ రకాల వ్యక్తులు మధ్య నెలకొన్న వివాదాలను సామరస్యంగా శాంతిపూర్వకంగా పరిష్కరించినట్లయితే సమాజంలో శాంతిభద్రతలు పరిఢవిల్లుతాయని వీటి కోసం కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లు ఎంతగానో ఉపయుక్తమని వరంగల్ జిల్లా జడ్జి వి. బి. నిర్మలా గీతాంబా అన్నారు. శనివారం వరంగల్లులో మూడు కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను న్యాయమూర్తి ప్రారంభించారు. ఎల్.బి. నగర్ లో ముస్లిం కమ్యూనిటీ సెంటర్, బాపూజీ భవన్ లో ఆల్ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ మరియు పాపాయిపేట్ చమన్ లో వాసవి మీడియేషన్ సెంటర్లను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వహక అధ్యక్షులు జస్టిస్ సుజోయ్ పాల్ గారి ఆదేశాల మేరకు ఈ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా సెంటర్లలో మధ్యవర్తులుగా వ్యవహరించే పెద్దమనుషులకు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఇదివరకే మూడు రోజుల శిక్షణ ఇచ్చినట్లు ఆమె ప్రకటించారు. ఈ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రాల్లో ఎవరైనా తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చని అట్టివారికి ఉచితంగా సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నిస్తారని అన్నారు. ఏదైనా సమస్యలు పోలీస్ స్టేషన్ లేదా న్యాయస్థానాలకు వెళ్లినట్లయితే ఇరుపక్షాల మధ్య కక్షలు కార్పణ్యాలు ఇంకా పెరిగిపోయే అవకాశం ఉంటుందని అందుకే ఈ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రాల ద్వారా సుహృద్భావ వాతావరణంలో పరిష్కరించే ప్రయత్నం చేస్తారని, అందువల్ల ఇరుపక్షాల మధ్య స్నేహబంధం బలపడుతుందన్నారు. పోలీస్ స్టేషన్లకు మరియు రెవిన్యూ అధికారుల వద్దకు వచ్చే తగాదాలను ఈ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లకు పంపించడం ద్వారా రాజీమార్గంలో పరిష్కరించే ప్రయత్నం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ విధంగా మధ్యవర్తిత్వ కేంద్రాలలో పరిష్కరించబడిన వివాదాలకు లోక్ అదాలత్ ద్వారా తీర్పులను జారీ చేస్తారని, ఇవి అంతిమమైన అప్పిలు రహితమైన తీర్పులని ఆమె తెలిపారు.

కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జ్ ఎం. సాయికుమార్ ఆయా కమ్యూనిటీ పెద్దలు పాల్గొన్నారు.

# భిక్షాటన చేస్తున్న మహిళలకు కౌన్సెలింగ్



హనుమకొండ, మే 24(వుదయం జిల్లా ప్రతినిధి) : కాకతీయ యూనివర్సిటీ సమీప ట్రాఫిక్ కూడలి వద్ద చిన్న పిల్లలతో కలిసి భిక్షాటన చేస్తున్న మహిళలను గుర్తించి శనివారం రోజున చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచినట్లు యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ పీ వెంకన్న తెలిపారు. సంబంధిత వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. హనుమకొండ జిల్లా గోపాల్పూర్ ప్రాంతానికి చెందిన నలుగురు మహిళలు, మరియు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన మహిళ మొత్తం ఐదుగురు కలిసి సంవత్సరంలోపు ఉన్న వాళ్ళ పిల్లలతో ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర భిక్షాటన చేస్తున్న క్రమంలో అదే దారిలో వెళ్తున్న యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ వెంకన్న, మరియు యూనిట్ పోలీస్ బృందం గమనించి వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి కౌన్సెలింగ్ నిర్వహించి, పిల్లలతో కలిసి భిక్షాటన చేయవద్దని పిల్లలను సాకలేని పరిస్థితి ఉంటే ప్రభుత్వానికి అప్పగించాలని అన్నారు. కాగా ఇకనుండి ఇలాంటి భిక్షాటన చేయబోమని కష్టపడి పని చేసి పిల్లలను పోషించుకుంటామని సంబంధిత మహిళలు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ట్రాఫిక్ సిగ్నల్ ప్రాంతాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ వారు అప్రమత్తంగా ఉండాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పి సుధాకర్, సందసాని రాజేంద్ర ప్రసాద్, పీ హైమావతి, ఏఎస్ఐ భాగ్యలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ సమీయుద్దీన్, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, బాల రక్షా భవన్ సోషల్ వర్కర్ జి సునిత, ఓఆర్డబ్ల్యూ ఎం సుజాత దేవి, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ కె రజిత, సూపర్వైజర్లు కె ప్రభ, ఎం రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

## నారాయణపేట జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్





నారాయణపేట టౌన్ మే 24(వుదయం ప్రతినిధి) నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని నారాయణపేట జిల్లా కలెక్టర్ అన్నారు. నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో జాయింట్ యాక్షన్ టీం కలిసి నకిలీ విత్తనాలు నియంత్రణపై చర్యలు తీసుకుంటారని ఆమె తెలిపారు. శనివారం కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో డీఎస్పీ లింగయ్య తో కలిసి నకిలీ విత్తనాల విక్రయాలపై ముందస్తు చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏవోలు విత్తన దుకాణాల పై తనిఖీలు నిర్వహించాలన్నారు. సీడ్ డీలర్లు ఎలాంటి పరిస్థితుల్లో నకిలీ విత్తనాలు అమ్మరాదని తెలిపారు. డీలర్లు లూస్ విత్తనాలు ఫేక్ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఏవోలు వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. డీఎస్పీ మాట్లాడుతూ ఎక్కడ కూడా నకిలీ విత్తనాలు అమ్మకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్మిన సీడ్ వ్యాపారులపై పిడిఎఫ్ కేసు నమోదు చేస్తామని తెలిపారు. 2024లో నకిలీ విత్తనాల మీద 8 మందిపై పిడిఎఫ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పీడీ యాక్ట్ నమోదు చేస్తే వారు ఒక సంవత్సరం జైలులో శిక్ష అనుభవించాల్సి వస్తుందన్నారు. సీడ్ డీలర్లు సహకరించి నకిలీ విత్తనాల నిరోధానికి కృషి చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ మాట్లాడుతూ జిల్లాలో సీడ్ వ్యాపారులు తమకు సహకరించి నకిలీ విత్తనాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు తెలిస్తే తమకు గానీ ఎస్పీకి గానీ సమాచారం ఇస్తే వారి పేరు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ సమావేశంలో డిఏవో, ఎడిఏ ఎస్ హెచ్ ఓ డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేమాన్ లో శనేశ్వర స్వామికి పాక్షిక శని త్రయోదశి ప్రత్యేక పూజలు



నాగర్ కర్నూల్ మే 24(వుదయం ప్రతినిధి) శ్రీ విశ్వవసు సంవత్సరం కృష్ణపక్షం శనివారం నాడు ద్వాదశి త్రయోదశి కలిసి రావడంతో బీనేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే పాక్షిక శని త్రయోదశి ప్రత్యేక పూజలు, అభిషేకలువైభవంగా జరిగాయి.శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు పాక్షిక త్రయోదశి ఉండడంతో ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్దశి,అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజించి అభిషేకించిన విశేష పుణ్యఫలతం దక్కుతుందని అన్నారు.ఈ మాసం శనేశ్వర స్వామిని పూజించిన ఆరాధించిన విశేష పలితం ఉంటున్నది అన్నారు.ఇక్కడ గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక రుద్రాభిషేకపూజలు,అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు.భక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేశారు.గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు కేంచె రాజేష్ ప్రభాకర్, పుల్లయ్య, వీర శేఖర్,శ్రీకాంత్ రెడ్డి, ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవంలో 4.5 కిలోల శిశువు జననం

## మేటర్నిటీవైద్యులు,నర్సింగ్ సిబ్బంది ప్రసవ సేవలు అభినందనీయం.

## మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఆర్.రఘు.



నాగర్ కర్నూల్ మే 24(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో శనివారం నాడు నాగర్ కర్నూల్ రామ్ నగర్ కాలనీకి చెందిన ఒక గర్భిణీ రెండవ ప్రసవానికి రాగా స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ నీలిమ, ప్రొఫెసర్ డాక్టర్ సుప్రియ వారి బృందం ఆమెకు సాధారణ ప్రసవం చేయగా 4.5 కిలోల మగ శిశువు జన్మించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రఘు తెలిపారు. జన్మించిన శిశువు ఆరోగ్యంగా ఉన్నట్లు వారు తెలిపారు.స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్లు డాక్టర్ నీలిమ డాక్టర్ సుప్రియ, డాక్టర్ కవిత డాక్టర్స్ బృందం ఏప్రిల్ నెలలో 423 సాధారణ,సిజరియాన్ డెలివరీలు ఆసుపత్రికి వచ్చిన గర్భవతులకు డెలివరీ చేసినట్లు తెలిపారు.ఈ మే నెలలో నేటికి 300 ప్రసవాలు జరిగాయని ఆయన తెలిపారు. గర్భవతులకు ప్రసవాలు చేయడమే కాక, కుటుంబ నియంత్రణ సేవలు,ఇతర గర్భకోశ వ్యాధుల అన్ని రకాల ఆరోగ్య ,వైద్యసేవలు అందిస్తున్నారని వారిని అభినందించారు.సోమవారం నుండి శనివారం వరకు ప్రత్యేకంగా గర్భవతులకు ఉదయం 9 గంటల నుండి 2వరకు ఓపి సేవలు అందుతున్నాయని,వారంలో 24 గంటల పాటు ప్రసవాలు ఆసుపత్రికి వచ్చిన గర్భవతులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. నర్సింగ్ ఆఫీసర్లు ప్రత్యేకంగా ప్రసవాలపై9మంది మిడ్ వైఫ్ ప్రత్యేక శిక్షణ పొందిన నర్సింగ్ ఆఫీసర్లు ఉన్నారని,వీరు సాధారణ ప్రసవాలు, ఇతర ప్రసవా సేవలపై ప్రత్యేక శిక్షణ పొందడంతో ప్రసవాసేవలు సులువుగా చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్త్రీ వైద్య నిపునులు డాక్టర్ డి.ఝాన్సీ,డాక్టర్ శ్రావణి,డాక్టర్ శిరీష,డాక్టర్ శృతి, డాక్టర్.ఐమాన్,డాక్టర్ మహమ్మద్ భాను,నర్సింగ్ ఆఫీసర్లు సువేద,రేణుక పద్మావతి,పద్మ,కవిత,పుష్పలత,కవిత లు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా యంత్రాంగం అనునిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి మే 24(వుదయం ప్రతినిధి) సరస్వతి పుష్కరాలకు రానున్న రెండు రోజుల్లో లక్షలల్లో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అనునిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సరస్వతి పుష్కరాల కొనసాగుతున్న నేపథ్యంలో 10 వ రోజు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఏర్పాట్లను పరిశీలించి వాకి టాకీ ద్వారా రానున్న రెండు రోజులు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సరస్వతి ఘాట్ లో భక్తల రద్దీని పరిశీలించి కొనసాగుతున్న పారిశుధ్య కార్యక్రమాలు, రక్షణ చర్యలు, విఐపిలు పుణ్య స్నానాలు ఆచరించడానికి ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని, కంటైనర్ ను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. మెయిన్ ఘాట్ నుండి సరస్వతి ఘాట్ వరకు ఏర్పాటు చేసిన మట్టి రోడ్డులో వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విఐపిల కోసం ఏర్పాటు చేసిన కంటైనర్ లో క్రమం తప్పక నీటి సరఫరా ఉండే విధంగా చూడాలని సూచించారు. ఘాట్ ల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించాలని తెలిపారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయానికి చేరుకుని భక్తుల రద్దీని పరిశీలించి పుష్కరాల సేవలు ఏవిధంగా ఉన్నాయని భక్తులను అడిగి తెలుసుకున్నారు. క్యూ లైన్ల రద్దీని దృష్టిలో ఉంచుకొని త్వర త్వరగా దర్శనాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అక్కడి నుండి కాళేశ్వరం లోని పలుగుల జంక్షన్, తాత్కాలిక బస్టాండ్, ఇప్పల బోరు జంక్షన్, పార్కింగ్ స్థలాలను పరిశీలించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై పోలీసులతో మాట్లాడారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న దృష్ట్యా పోలీసులు అప్రత్తంగా ఉండాలని ఎలాంటి ప్రమాదాలు జరగ కుండా సురక్షిత ప్రయాణాలు చర్యలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ట్రాఫిక్ జామ్ కాకుండా వాహనదారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఘనంగా తిరంగా ర్యాలీ



అందోల్,మే24(ప్రుదయం ప్రతినిధి): ఘనంగా తిరంగా ర్యాలీని నిర్వహించడం జరిగింది. దేశ సరిహద్దులో ఉన్న సైనికులకు సంఘీభావంగా ఈ ర్యాలీని నిర్వహించారు. బీజేపీ అధిష్టానం పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు గోదావరి అంజిరెడ్డి గార్ల ఆదేశాల మేరకు శనివారం నాడు మెదక్ జిల్లా అల్లాదుర్గంలోని బస్టాండ్ నుండి పుర విధుల్లో త్రివర్ణ పతాకంతో పార్టీలకు అతీతంగా తీరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల పార్టీ అధ్యక్షుడు జిన్న భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాళ్ల రాములు, కార్యదర్శి జైపాల్, బీజే వై ఎం అధ్యక్షుడు వడ్ల బాలరాజు, కోశాధికారి నీలి సతీష్కుమార్, జిన్నా భూమిరెడ్డి, యువకులు యాదగిరి, కృష్ణ, వడ్ల రాము, శివ, రాజు,హిందూ ధర్మ ప్రచారకులు ముదిగొండ రవి నేత, జిన్నా గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బస్సు అంబులెన్స్ ఢీ





అందోల్ , మే24(ప్రుదయం ప్రతినిధి): మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం లోని చిల్వర గ్రామం అండర్ బ్రిడ్జి వద్ద శనివారం సంగారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 102 మదర్ అండ్ చైల్డ్ అంబులెన్స్ నెంబరు TS 08 యు ఎల్ 4956 కు వెనుక నుండి ఢీకొనడంతో అంబులెన్స్ లో ఉన్న కోమటికుంట తాండకు చెందిన చామంతి తల్లి జంకి భావి చామంతి యొక్క పాప కి స్వల్ప గాయాలు అవడంతో అంబులెన్స్ లో జోగిపేట్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది. అంబులెన్స్ డ్రైవర్ గొర్రె కంటి ప్రతాప్ గౌడ్ ఫిర్యాదు పై సంగారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నెంబరు టిఎస్ 15 జెడ్ 0159 యొక్క డ్రైవరు పి రవి పై కేసు నమోదు చేయడం జరిగింది.

# ప్రభుత్వ గోదాములు గిడ్డంగులు ఏర్పాటు చేయండి.

**తహసీల్దార్ మల్లయ్య కు వినతిపత్రం**



అందోల్ ,మే24(ప్రుదయం ప్రతినిధి): ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వ గోదాములు గిడ్డంగులు ఏర్పాటు చేసేలా చూడాలని కోరుతూ శనివారం మెదక్ జిల్లా అల్లాదుర్గంలో నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు కె బ్రహ్మం. తహసీల్దార్ మల్లయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులు పండించిన ధాన్యం , తడసి ముద్దయి.. మొలకలు వస్తు. రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ప్రభుత్వ గోదాములు గిడ్డంగులు లేక, ఆరుగాలం పండించిన ధాన్యాన్ని వర్షం రూపంలో.. నష్టం వల్ల రైతులు ఆర్థిక ఇబ్బందులు తలెత్తే ఆస్కారం ఉందని, తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.వడ్ల కొనుగోలు. డబ్బులు చెల్లింపులు జాప్యం లేకుండా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మండలంలో ప్రభుత్వ గోదాములు, గిడ్డంగులు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు హనుమ నాయక్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులంతా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం పై దృష్టి పెట్టాలి:మండల విద్యాశాఖాధికారి వై. ప్రభాకర్



మధిర మే 24 (ప్రుదయం ప్రతినిధి) మధిర సిపిఎస్ ఉన్నత పాఠశాలలో గత 5 రోజులుగా మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణ ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సమావేశం లో కోర్సు డైరెక్టర్ ఎంఈఓ వై.ప్రభాకర్ మాట్లాడుతూ 5 రోజుల వృత్యంతర శిక్షణా కార్యక్రమం విజయవంతం గా ముగిసిందని ఈ కార్యక్రమ విజయవంతం లో తోడ్పాటు నందించిన రిసోర్సు పర్సన్ల కు,ఉపాధ్యాయ సంఘ నాయకులకు,ఉపాధ్యాయులకు విద్యాశాఖ తరపునఅభినందనలుతెలియజేస్తున్నానన్నారు. ఉపాధ్యాయులంతా శిక్షణలో నేర్చుకున్న అంశాలను అన్నింటిని పాఠశాలలల్లో అమలు పరచాలని ,ప్రభుత్వ పాఠశాలల బలోపేతం పై దృష్టిపెట్టాలని,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని,ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో శిక్షణా తరగతులకు రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించిన పిల్లి.నరసింహారావు, ఎండి.రఫీ ఎండి జమీర్, జె.విశ్వనాథం, ఎన్.కె.హానీనా వివిఎన్.రాజు,డి.మహేంద్రకుమార్,ఎండి.మహ్మద్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా సాందీప్



కోరుట్ల మే 24 (ప్రుదయం ప్రతినిధి) కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా ఎన్ సాందీప్ శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు నూతన ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ గా ఎన్ సాందీప్ నియామకం సందర్భంగా కళాశాలలలో సాధికారిక సమావేశం నిర్వహించారు కళాశాల అధ్యాపక బృందం అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని కళాశాల ఉన్నత స్థాయిలో ఉంటుందని అధ్యాపక బృందం ఆశాభావం వ్యక్తం చేస్తూ ప్రిన్సిపాల్ కు శుభాకాంక్షలు తెలిపారు

# సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తుల చిన్నారుల కోసం ఉచితంగా కిడ్స్ ప్లే జోన్ ఏర్పాటు



జయశంకర్ భూపాలపల్లి మే 24(ప్రుదయం ప్రతినిధి) సరస్వతి పుష్కరాల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో సరస్వతి ఘాట్‌కు చేరుకుంటున్నారు. పుష్కరాల ప్రత్యేకతను మరింత ఆసక్తికరంగా మార్చడంలో భాగంగా, ఘాట్ ప్రాంగణంలో చిన్నారుల కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక చొరవతో కిడ్స్ ప్లే జోన్ ఏర్పాటు చేశారు. ఈ ప్లే జోన్ ఉచితంగా అందుబాటులో ఉండి, భక్తుల కుటుంబాలతో వచ్చిన చిన్నారులు ఇక్కడ వివిధ రకాల ఆటలలో పాల్గొని ఆహ్లాదకరంగా గడుపుతున్నారు జంపింగ్ క్యాసిల్స్, స్లైడ్స్, స్వింగ్‌లు, బాల్ పూల్ వంటి ఆకర్షణీయమైన ఆట వస్తువులు ఏర్పాటు చేయబడ్డాయి. పిల్లల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్లే జోన్ వద్ద సిబ్బందిని నియమించి పిల్లల పర్యవేక్షణ చేపట్టారు. ఈ ఏర్పాటు వల్ల భక్తులు నిమగ్నమైన సమయంలో వారి పిల్లలు ఆనందంగా గడిపే అవకాశం లభిస్తోంది. పుష్కరాలను సందర్శించే ప్రతి కుటుంబానికీ ఇది అదనపు ఆకర్షణగా మారింది. ఈ కిడ్స్ ప్లే జోన్‌ను సమర్థంగా నిర్వహిస్తూ, పుష్కరాల సందర్శకులకు ఆనందాన్ని అందించడంలో భాగస్వాములవుతున్నారు నిర్వాహకులు.

# గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



నాగర్ కర్నూల్ మే 24(ప్రుదయం ప్రతినిధి) సీసీఎల్ఏ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రామ పరిపాలన అధికారుల పరీక్ష ఏర్పాట్లపై హైదరాబాద్ నుండి సీసీఎల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. గ్రామ పాలన అధికారుల నియామకం కోసం ఈ నెల 25న (ఆదివారం) జరిగే రాత పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసామని సిసిఎల్ఏ సెక్రటరీకి జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లాలో గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష కోసం చేపట్టిన చర్యల గురించి ఆయా శాఖల వారికి కేటాయించిన విధులకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా రాత పరీక్ష జరిగేలా చూస్తామన్నారు. జిల్లాలో 118 మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారుల నియామక రాత పరీక్షకు హాజరు కానున్నారని, వీరికి నాగర్ కర్నూలు పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 గంట వరకు పరీక్ష కొనసాగుతుందని తెలిపారు. గంట ముందు నుండే అభ్యర్థులను పరీక్ష కేంద్రం లోనికి అనుమతిస్తామని, కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పర్యవేక్షణ చేపట్టనున్నట్లు, నియమ నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని అన్ని గదులలో అభ్యర్థులకు తగిన సదుపాయాలు అందుబాటులో ఉండేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్, పర్యవేక్షణ అధికారి రవికుమార్ చీఫ్ సూపరింటెంట్ సత్యనారాయణ రెడ్డి, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి క్వింటా బియ్యం పంపిణీ. రిటైర్డ్ ఆర్మీ జవాన్ కోడి శ్రీశైలం.



ఖానాపురం మే24(ప్రుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోయిని శ్రీనివాస్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాగా మృతుని కుటుంబాన్ని రిటైర్డ్ ఆర్మీ జవాన్ కోడి శ్రీశైలం సందర్శించి పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతుని కుటుంబానికి క్వింటా బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లగౌడ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, నాయకులు ఖాదర్ పాషా, కోడి శ్రీనివాస్,
సోమా దామోదర్, కొమ్ము ఐలయ్య, పల్స రమేష్, మిట్టకంటి సారయ్య, బత్తిని శ్రీనివాస్ శుక్రమియా, బోయిని యాకన్నా, ఆకారపు శ్రీనివాస్, మహేష్, సర్దార్, సుమంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర వైద్య సేవలకు అంబులెన్స్ అందుబాటులో ఉంచాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి మే 24(ప్రుదయం ప్రతినిధి) కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో అత్యవసర వైద్య సేవలకు అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు శనివారం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన కలెక్టర్ స్వామి దర్శనానికి క్యూ లైన్ ఉన్న భక్తులతో మాట్లాడారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి మూర్ఛ వచ్చి పడిపోగా, భక్తురాలు సొమ్మసిల్లి పడిపోయిన సందర్భంగా తక్షణమే తక్షణ వైద్య సేవలు అందించడానికి వీలుగా దేవాలయంలో అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని వాకి టాకీ ద్వారా వైద్యాధికారులను ఆదేశించారు. దేవాలయం వద్ద భక్తుల రద్దీ అనూహ్యంగా పెరుగుతున్న నేపథ్యంలో అత్యవసర పరిస్థితులకు తక్షణ వైద్యసహాయం అందించేలా అంబులెన్స్ సేవలు ఏర్పాటు చేయాలని సూచించారు.రానున్న మూడు రోజులు భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉందని, ముందస్తు చర్యలు తీసుకోవడం అనివార్యమని తెలిపారు. భక్తుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆలయం సమీపంలో అంబులెన్స్‌ను 24 గంటల పాటు సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు.అదేవిధంగా, అత్యవసర వైద్య సేవలకు అవసరమయ్యే వైద్య సిబ్బంది, మందులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ఇప్పటికే పలు చర్యలు తీసుకున్నామని, మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి లోనవ్వకుండా ఉండేందుకు అధికారులు వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
మూర్ఛ, కళ్ళు తిరిగి పడిపోయిన మహిళను హుటాహుటిన వైద్య సేవలకు తరలించడం పట్ల సిబ్బందిని అభినందించారు.

# చెరువును తలపిస్తున్న జాతీయ రహదారి



లక్షెట్టిపేట, మే 24 (ప్రుదయం ప్రతినిధి): లక్షెట్టిపేట లో శనివారం కురిసిన వర్షానికి ఎన్ హెచ్ 63 జాతీయ రహదారి చెరువును తలపించింది. రోడ్ల పై నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఇలా రోడ్డుపై నీరు చేరడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఉంటే ప్రమాదం అంచులో ఉందని వాహనదారులు బెంబేలెత్తుతున్నారు.
ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని రోడ్డుపై నీరు చేరకుండా చూడాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.

# సరస్వతి పుష్కరాలలో భక్తుల రద్దీతో సందడి



జయశంకర్ భూపాలపల్లి మే 24(ప్రుదయం ప్రతినిధి) సరస్వతి నదీ పుష్కరాలు కొనసాగుతున్న నేపథ్యంలో కాళేశ్వరంలో సరస్వతి పుష్కర ఘాట్ లో శనివారం ఉదయం నుండే భక్తుల రద్దీ పెరుగుతోంది. ఈ రోజు ఉదయం నుంచే వేలాది మంది భక్తులు పుణ్యస్నానాల కోసం ఘాట్ కు తరలివచ్చారు ప్రభుత్వం తరపున పుష్కర స్నానాల కోసం భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయి. శుద్ధమైన నీటి సరఫరా, వైద్య సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు తదితర కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి.కిరణ్ ఖరే నిరంతరం పర్యవేక్షణ చేసస్తూ అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శనం చేస్తున్నారు. రద్దీ నియంత్రణ చర్యల్లో భాగంగా తాత్కాలిక బస్ స్టాండ్, పార్కింగ్ ప్రదేశాల నుండి భక్తులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించారు. పోలీస్ శాఖ, రెవెన్యూ, పంచాయతీ, ఆరోగ్య శాఖలు, ఆర్ డబ్ల్యూఎస్, దేవస్థానం తదితర అన్ని శాఖల అధికారులు సమన్వయంతో యంత్రాంగం పూర్తి స్థాయిలో భక్తులకు సౌకర్యాలు కల్పనలో నిమగ్నమయ్యారు. ఉదయం నుండి భక్తుల రద్దీ కొనసాగుతున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సౌకర్యాలు పర్యవేక్షణ చేస్తూ వాకి టాకీ ద్వారా ఆదేశాలు జారీ చేస్తున్నారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అక్కడక్కడా రహదారులు బురదమయం కాగా ఎలాంటి ఇబ్బంది పడకుండా పీఆర్ ఇంజినీరింగ్ శాఖ ద్వారా స్టోన్ డస్ట్ వేయాలన్న ఆదేశాల సిబ్బంది స్టోన్ డస్ట్ వేస్తున్నారు. పుష్కర స్నానాలకు విచ్చేయు భక్తులు జిల్లా యంత్రాంగపు సూచనలు, సలహాలు పాటించాలి. వృద్ధులు, పిల్లలు, గర్భిణులు ఎక్కువ రద్దీ సమయాల్లో పుణ్యస్నానాలు చేయు సందర్భంలో అప్రమత్తంగా ఉండాలని భక్తులు బారికేడింగ్ దాటి త్రివేణి సంగమంలోకి వెళ్ళకూడదని నిర్దేశించిన ప్రాంతంలోనే భక్తులు పుష్కర స్నానాలు ఆచరించాలని ఏదేని అస్వస్థతకు గురైతే తక్షణమే సమీపంలోని వైద్య కేంద్రంలో వైద్య సేవలు తీసుకోవాలని అధిక రద్దీ కారణంగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడే అవకాశముండటంతో ఉచిత రవాణా సేవలు వినియోగించుకుని భక్తులు ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలి అని సురక్షిత పుష్కర స్నానాలు ఆచరించి సరస్వతి అమ్మవారి దీవెనలు పొందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ ఉద్యమంలో టీజేఎఫ్ పాత్ర అద్వితీయం

**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



హనుమకొండ, మే 24(ప్రుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో జర్నలిస్టుల పాత్ర అద్వితీయం అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల హైదరాబాద్ జలవిహార్ లో టీజేఎఫ్ రజతోత్సవ సంబురాల గోడ పత్రిక ను శనివారం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి హనుమకొండ బాలసముద్రం లోని ప్రజాభవాన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదం తో టీజేఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సాధనకోసం జర్నలిస్టులు అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్( హెచ్ 43) హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు మస్కపురి సుధాకర్,

ప్రధాన కార్యదర్శి అర్షం. రాజ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్, రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, కక్కెర్ల అనిల్ కుమార్, పోగాకుల అశోక్, గోకారపు శ్యాం, వేణు గోపాల్, శ్రీకాంత్ పాల్గొన్నారు

# గ్రామపాలన అధికారి పరీక్షలకు ఏర్పట్లు పూర్తి. పరీక్షకు హాజరు కానున్న193 మంది అభ్యర్థులు.

సూర్యాపేట మే 24(ప్రుదయం) గ్రామ పాలన అధికారి పరీక్షను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూనేడు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలకు జిల్లాలో 193 మంది అభ్యర్థులు హాజరవుతారన్నారు. సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ గర్ల్స్ కాలేజీలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. రెవెన్యూ డివిజనల్ నోడల్ అధికారి ఈ పరీక్షలను నిర్వహిస్తారని తెలిపారు. పరీక్షాకేంద్రాలకు సెల్ ఫోన్లు, చేతి గడియారాల అనుమతి లేదు అన్నారు. .అభ్యర్డులు పరీక్షకి వచ్చేటప్పుడు 2 పాస్ ఫొటోలు, ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ను తీసుకొని రావాలని సూచించారు. పరీక్ష కేంద్రం గేటు ఉదయం 10 గంటలకు మూసివేయడం జరుగుతుందని, గేటు మూసివేసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించ వద్దని పరీక్షా సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కోరారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి యన్ యస్ యస్ సెక్షన్అమలుచేసి పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలని తెలిపారు.

# పెరిగిన భక్తుల రద్దీ

భువనగిరి, మే24(ప్రుదయం ప్రతినిధి): యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రానికి శనివారం భక్తులు పోటెత్తారు. స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయంలోని పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. కొండకింద కళ్యాణకట్టలో తలనీలాలు సమర్పించి, కొండపైకి చేరుకొని ఇష్టదైవాలను దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి 3 గంటలకు పైగా సమయం పడుతోంది. ప్రత్యేక దర్శనానికి దాదాపు గంట సమయం పడుతోంది.

# పెండింగ్లో ఉన్న కూలీల డబ్బులు చెల్లించాలి

దేవరకద్ర, మే24(ప్రుదయం ప్రతినిధి): పెండింగ్లో ఉన్న ఉపాధిహామీ కూలీల డబ్బులు చెల్లించాలని సీఐటీయూ మండల కార్యదర్శి జోషి అన్నారు. శనివారం దామరగిద్ద మండల కేంద్రంలోని నాగమ్మ చెరువు వద్ద పని చేస్తున్న ఉపాధిహామీ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీ రోజుకు రూ. 600 ఇవ్వాలని, పని దినాలు 200 కు పెంచాలని డిమాండ్ చేశారు. కూలీల సమస్యలు పరిష్కరించాలని 30న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో కూలీలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ఓంకార్ నిర్మించిన ఎంసిపిఐ పేరుతో కార్యక్రమాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

## ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

వరంగల్ మే24 (వుదయం ప్రతినిధి ) : ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఐక్యతకు కృషి చేస్తుంటే స్వార్థ ప్రయోజనాల కోసం ఎం సి పి ఐ పేరుతో మహాసభ నిర్వహించడం సరైంది కాదని తక్షణమే అలాంటి పద్ధతులు మానుకోకపోతే ఉపేక్షించేది లేదని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యకర్తల విస్తృత సమావేశం జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన వరంగల్ లోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మార్క్సిస్టు మహానాయకుడు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ నిర్మించిన ఎంసిపి, ఎంసిపిఐ , ఎంసిపిఐ(యు) పార్టీలను పార్టీ కార్యక్రమానికి క్రమశిక్షణకు కట్టుబడి నిర్మాణాయుతంగా నిలబడిన వారసులకు మాత్రమే ఉచ్చరించి ఉపయోగించుకునే అర్హత ఉంటుందన్నారు. ఈ క్రమంలో కమ్యూనిస్టుల ఐక్యత రీత్యా ఎంసిపిఐ నుండి ఎంసిపిఐ(యు)గా అవతరించి దేశవ్యాప్తంగా పనిచేస్తున్నదని ఇతర కమ్యూనిస్టు పార్టీలతో ఐక్యత కోసం శక్తికి మించి కృషి చేస్తున్నామన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీ క్రమశిక్షణకు లోబడకుండా వెలివేయబడి గత




దశాబ్ద కాలంలో తమ ఇష్టానుసారంగా పనిచేస్తూ పాలక పార్టీలకు లొంగిపోతూ ఇప్పుడు మళ్లీ కొత్తగా మోర్తాల చందర్ రావు లాంటి వ్యక్తులు ఎంసిపిఐ పార్టీ ప్రథమ మహాసభలంటూ ప్రజలను గందరగోళపరుస్తూ అసెంబ్లీ టైగర్ ఓంకార్ ఎన్నో ఆశలు ఆశయాలతో ఆకాంక్షలతో నిర్మించిన పార్టీని వారి ప్రతిష్టను అప్రతిష్ట పాలు చేసే చర్యలకు పూనుకోవడం సరైనది కాదన్నారు. దేశవ్యాప్తంగా పార్టీ నుండి విడిపోయిన వ్యక్తులు అందరిని ఐక్యం చేసే దిశలో ప్రత్యేక కృషి జరుగుతున్న సందర్భంలో ఐక్యతను విచ్చిన్నం చేసే విధంగా వరంగల్ లో చందర్ రావు లాంటి వ్యక్తులు ఎంసిపిఐ పేరుతో మహాసభలు నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా కమ్యూనిస్టుల ఐక్యత ఓంకార్ ఆశయాలపై ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే ఎంసిపిఐ పేరుతో జరిపే మహాసభలను రద్దు చేసుకొని కలసి రావాలని కోరారు. లేకపోతే ఓంకార్ ప్రస్తావన లేకుండా ఫోటో వాడకుండా ఓంకార్ నిర్మించిన ఎంసిపిఐ పేరు తీసివేయాలని అలా జరగని పక్షంలో తగిన విధమైన కార్యాచరణకు పూనుకుంటామని హెచ్చరించారు. మార్క్సిస్టు పద్ధతులకు, ఓంకార్ కలలు కన్నా రాజ్యస్థాపనకు నిర్మాణాయుత పోరాటాలకు పార్టీ కార్యక్రమానికి కట్టుబడి పనిచేసే ప్రతి కార్యకర్తకు ఎంసిపిఐ(యు) తగిన విధమైన గుర్తింపు గౌరవాన్ని ఇస్తుందని ఆదిశలో కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ముందు ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి మంద రవి పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు కంచ వెంకన్న నీల రవీందర్ కన్నం వెంకన్న నర్ర ప్రతాప్ కుసుంబ బాబూరావు గడ్డం నాగార్జున మాస్ సావిత్రి సుంచు జగదీశ్వర్ మహమ్మద్ ఇస్మాయిల్ మహమ్మద్ రాజా సాహెబ్ ఐతం నాగేష్ మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య కలకోట్ల యాదగిరి మంద భద్రయ్య నలివెల రవి తదితరులతోపాటు వివిధ జిల్లాల ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజీవ్ శాంతినగర్ ఎత్తి పోతల పథకం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

## రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.



కోదాడ సూర్యాపేట మే 34(వుదయం) రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్ వద్ద పాలేరు వాగుపై 52 కోట్ల రూపాయలతో నిర్మించే రాజీవ్ శాంతి నగర్ ఎత్తి పోతల పథకంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నాటి ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చే శాంతి నగర్ లిఫ్ట్ ని ప్రారంభించటం జరిగిందని, 2016 తరువాత లిఫ్ట్ పని చేయటం లేదని గత ఆగస్టు 30 న వచ్చిన వరదతో పుంపు హౌస్ దెబ్బ తిన్నదని తెలిపారు. ఎంత పెద్ద వరద ఉదృతినైనా తట్టుకునేలా గత పంపు హౌస్ కంటే 3 మీటర్ల ఎత్తులో రాజీవ్ శాంతి నగర్ లిఫ్ట్ నిర్మించటం జరుగుతుందన్నారు. దీని ద్వారా అనంతగిరి మండలంలోని 7 గ్రామాలలో 3129 ఎకరాలు, కోదాడ మండలం లోని 3 గ్రామాల పరిధిలో 1781 ఎకరాలు మొత్తం 5000 ఎకరాలు సాగులోకి తీసుకొని రావటం జరుగుతుందని తెలిపారు. పాలేరు రిజర్వాయర్ కి సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలు, మున్నేరు నీరు ని పాలేరు కి తరలించి సాగు నీరు వదలటం జరుగుతుందని తెలిపారు. శాంతి నగర్ లో పాలేరు వాగుపై ఇప్పుడు ఉన్న చెక్ డ్యామ్ వల్ల ఉపయోగం లేదని మరొక చెక్ డ్యామ్ నిర్మిస్తామని అన్నారు. రైతులకి పైపులు భూమికింద నుండి పోయిన నష్టపరిహారం చెల్లిస్తామని, ఎత్తి పోతల పథకానికి, చెక్ డ్యామ్ కి రాజకీయాలకి తావు లేకుండా రైతులు సహకరించాలని, అందరం కలిసి అద్భుతమైన ఎత్తిపోతల పథకం నిర్మించుకుందాము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, ఆర్డీవో సూర్యనారాయణ, తహసీల్దార్ హిమబిందు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పథకాల భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

## ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి జి. రవి నాయక్



నారాయణపేట టౌన్ మే 24(వుదయం ప్రతినిధి) జిల్లాలో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు ఎత్తిపోతల పథకాల భూసేకరణ పనులు, పునర్వస పనులు వేగవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి జి. రవి నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ విసి హాల్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి నారాయణపేట కొడంగల్ ఎల్ఐ స్కీం,రాజీవ్ భీమా ఎత్తిపోతల పథకం కోయిల్ సాగర్ ఎత్తిపోతల పథకం రిజర్వాయర్ పనులలో భూసేకరణ గురించి పనులను ఇరిగేషన్, రెవిన్యూ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అయ్యే విధంగా భూసేకరణ, ఇంకా మిగిలిన పెండింగ్లో ఉన్న భూసేకరణ చేయాలన్నారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు కృష్ణా నది ద్వారా జలాలను వినియోగించడం వల్ల జిల్లాలో సాగునీరు అవసరం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా నారాయణపేట కొడంగల్ ఎల్ఐ స్కీం ఎత్తిపోతల పథకాల భూ సేకరణ పనులపై చర్చించారు. జిల్లాలో 21 గ్రామాలలో సేకరణ జరగగా మక్తల్ లో 155.38 ఉట్కూర్ లో 234.16 నారాయణపేటలో 94.33 దామరగిద్దలో 76.35 ప్రోగ్రెస్ ఉందన్నారు. యల్. ఎ. ప్రొపోసల్స్ కానుకుర్తి ట్యాంక్ (749 ఏసీ) 1లక్ష ఎక్కర్స్ గ్రావిటీ కెనల్స్ కాన్ కుర్తి, దౌలతాబాద్, పనులలో ప్రాసెస్ అఫ్ ఇన్వెస్టిగేషన్ 1,500 ఏసి ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, సి. ఈ. రమణారెడ్డి ఎస్. ఈ. హచ్. టి. శ్రీధర్ ఈ. ఈ. బ్రహ్మం, ఈ. ఈ. ప్రతాప్ సింగ్,ఆర్. డి. ఓ. రాంచందర్, తహసీల్దార్ లు నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు నల్లమల గిరి ప్రసాద్ : బెజవాడ రవిబాబు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



మధిర మే 24 (వుదయం ప్రతినిధి) నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకూ పోరాడిన కామ్రేడ్ నల్లమల గిరిప్రసాద్ కమ్యూనిస్టులకు ఆదర్శప్రాయుడని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుబెజవాడ రవి అన్నారు. సిపిఐ మధిర మండల సమితి ఆధ్వర్యంలో నల్లమల గిరిప్రసాద్ 29 వ వర్ధంతిని అయన జన్మస్థలం తొండలగోపారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గిరిప్రసాద్ స్థూపం వద్దనున్న సిపిఐ పతాకాన్ని బెజవాడ రవి బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లాసమితి సభ్యులు ఎం ఏ రహీమ్, పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, మడుపల్లి లక్ష్మణ్, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు, మల్లారం శాఖ కార్యదర్శి పరుచూరి రాము, సహాయకార్యదర్శులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు, మడుపల్లి శాఖ సహాయకార్యదర్శి అన్నవరపు సత్యన్నారాయణ తొండ లగోపారం గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో ఫాగింగ్ ప్రారంభించిన కార్పొరేటర్

పటాన్చెరు, మే24(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం డివిజన్ రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో జిహెచ్ఎంసి ఎంటమాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఫాగింగ్ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ప్రతి రోజు డివిజన్లో ఉన్న ప్రతి కాలనీలలో తప్పకుండా దోమల పొగ కొట్టాలని ఎంటమాలజీ ఏఈ తిరుపతయ్యకి కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎజాజ్, నర్సింగ్ రావు రామకృష్ణ, నాగరాజు, సురేందర్, తదితరులు ఉన్నారు.

# పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట టౌన్ మే 24(వుదయం ప్రతినిధి)

తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి సారించి అన్ని సదుపాయాలు కల్పించిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మైనారిటీ విద్యాలయాల అడ్మిషన్ ప్రచార పోస్టర్లను కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మైనారిటీ అధికారి అబ్దుల్ రషీద్,ఆర్ ఎల్ సి ఖాజా బహెూద్దీన్, ప్రిన్సిపాల్ ఎలిజబెత్, మఖ్తల్ బాలికల ప్రిన్సిపాల్ ఖాజా మహబూబ్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు.

## శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

రంగారెడ్డి జిల్లా మే24(వుదయం ప్రతినిధి): ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, మే 25 ఆదివారంనాడు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు జవాబు పత్రాలను, 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని సూచించారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగునీరు, ఎలాంటి ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలి అని అన్నారు .పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర



ఇన్విజిలేటర్ నియమించాలని, అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ వస్తువులు మరియు వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్ లలో అవసరమైన బస్సులను నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ సంటర్లు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, కలెక్టరేట్ ఏ.ఓ. సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే


## రేవూరి సన్మానించిన ప్రభుత్వ ఉపాధ్యాయులు.

పరకాల మే 23 (వుదయం ప్రతినిధి): ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల 5 రోజుల శిక్షణ కార్యక్రమం నందు మౌలిక భాష గణిత సామర్థ్యాల సాధన కొరకు మే 20 వ తేదీ నుండి ఈ నెల 24 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమంకి ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొనగా ఎమ్మెల్యే రేవూరిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను వారి పాఠశాలలో అమలుపరిచి విద్యార్థులు అభ్యసన స్థాయిలను పెంచాలని కోరారు. జూన్ 6 నుండి ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల సంఖ్య పెంచడానికి కృషి చేయాలన్నారు. నాణ్యమైన విద్య ను విద్యార్థులకు అందించాలని, ప్రైవేటు పాఠశాలలకు



దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిలిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. నియోజకవర్గానికి ఇంటర్నేషనల్ స్థాయి వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ మంజూరైనదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో ఉన్న వివో సభ్యుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా అవగాహన కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ పాఠశాలలో అమలు చేసి విద్యార్థుల అభ్యసన స్థాయిలను పెంచాలన్నారు. బడి బాట కార్యక్రమం నందు పాల్గొని విద్యార్థుల సంఖ్యను పెంచాలని, ప్రభుత్వ పాఠశాలలో అమలు చేయుచున్న పథకాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకాన్ని కలిగించాలని, పాఠశాలలో అమలు చేయుచున్న ఎండిఎం, యూనిఫార్మ్, ఉచిత నోట్ బుక్స్ మరియు పాఠ్యపుస్తకాల పంపిణీ గురించి వివరించాలన్నారు.

# ఆటో ఢీ కొట్టిన ఘటనలో సైకిలిస్టు మృతి



జన్నారం, మే 24(వుదయం విలేకరి) ఆటో డి కొన్న ఘటనలో సైకిలిస్ట్ మృతి చెందాడని జన్నారం ఎస్సై గుండేటి రాజ వర్ధన్ తెలిపారు. జన్నారం పట్టణంలోని అక్కపెల్లి గూడెం కి చెందిన గోలి రాజన్న(52) శుక్రవారం రోజున కూలి పనికి వెళ్ళి తిరిగి ఇంటికి సైకిల్ పై వెళుండగా రాత్రి 7.30 గంటల ప్రాంతంలో చెక్కపెల్లి కుంట వద్ద రెండ్లగూడ వైపు నుండి జన్నారం వస్తున్న మొర్రిగూడ కు చెందిన బాదావత్ జనవంత్ రావు తన ఆటో(%ూా 15 ూా% 0289) తో గోలి రాజన్న సైకిల్ ను వెనక నుండి డీ కొట్టగా రాజన్న సైకిల్ పై నుండి కింద పడడంతో తలకి బలమైన గాయం అవడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం లక్షెట్టిపేట్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడి డాక్టర్లు రాజన్న నీ పరీక్షించి చనిపోయినట్లు తెలిపారని ఎస్సై వివరించారు. రాజన్న భార్య గోలి కళావతి స్థానిక పోలీస స్టేషన్లో శనివారం ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

# మచ్చలేని మనిషి కల్లూరు నారాయణ...

## నారాయణ చిత్రపటం వద్ద సంతాపం...

## మాజీ బీసీ కమిషన్ చైర్మన్ బిఎస్ రాములు

కోరుట్ల మే 24 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం సర్పరాజు పూర్ గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ మావోయిశ్నేత కల్లూరు నారాయణ అలియాస్ పుట్టవర్తిరి నారాయణ కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ బిఎస్ రాములు శనివారం పరామర్శించి కల్లూరు నారాయణ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి సంతాపాన్ని తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ నారాయణ జీవితాంతం మచ్చలేని మనిషిగా జీవించాడని ఏ ఒక్కరిని కూడా ఉద్యమంలో ఉద్యమం బయట కూడా బాధ పెట్టకుండా మచ్చలేని మనిషిగా పేరు తెచ్చుకున్నందుకు గర్వకారణం అన్నారు ఆయనతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు ఆయనలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని కనీసం ఆయన గురించి ఆయన ఎప్పుడూ ఆలోచించలేదని ప్రజల కోసమే తపించే వారన్నారు ఈ కార్యక్రమంలో కల్లూరు మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య నారాయణ కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ సమరత్ కి సన్మానం

మిర్యాలగూడ, మే24(వుదయం ప్రతినిధి): మిర్యాలగూడ పట్టణంలో గవర్నమెంట్ హాస్పిటల్ లో డాక్టర్ రమణారెడ్డి, డాక్టర్ చైతన్య లు, తుంటి మార్పిడి సర్జరీలు, మోకాలు చిప్పల మార్పిడిలు, 40 ఆపరేషన్ సక్సెస్ చేసిన సందర్భంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ గౌరారపు సమరత్ కి శనివారం బీసీ జేఏసీ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి దానరాజు జయరాజు, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, సురేష్, బాబు సుదర్శన్ పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఆవాస యోజన గ్రామీణ్ ఇందిరమ్మ ఇండ్లు రెండో విడత అంశంపై సమావేశం

## – డిప్యూటీ ఈ ఈ హౌసింగ్ ఆఫీసర్ హరినాయక్ ఆధ్వర్యంలో మండల అధికారుల సమావేశం



ఉర్కొండ మే24(వుదయం ప్రతినిధి): ఇందిరమ్మ ఇండ్లు 2వ విడత మంజూరు అనంతరం ప్రధానమంత్రి ఆవాస యోజన గ్రామీణ్ 2024 యాప్ యందు లబ్ధిదారుల వివరాలు ఎలా నమోదు చేయాలో అనే అంశంపై శ్రీ హరినాయక్, డిప్యూటీ ఈ ఈ హౌజింగ్ నాగర్కర్నూల్ ఊర్కొండ మండల అందరు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మణ్, ఎంపీఓ, శ్రీ నర్సింహా, ఎపివో గార్లు పాల్గొనడం జరిగింది. ఎంపీడీఓ ఊర్కొండ



# బిజినెస్



## ప్రభుత్వానికి ఆర్బీఐ రూ.2.70 లక్షల కోట్ల డివిడెండ్..




ప్రపంచ అనిశ్చితి, పాకిస్తాన్‌తో సరిహద్దు వివాదం వంటి సంఘటనలు భారతదేశ ఆర్థిక పురోగతికి కొంతవరకు ఆటంకం కలిగించాయి. ఈ సమయంలో ఆర్థిక వృద్ధిని పెంచడానికి ప్రభుత్వం ఈ సంవత్సరం చాలా ఖర్చు చేయడం అత్యవసరం. ఈసారి ప్రభుత్వానికి కొత్త రికార్డు డివిడెండ్ చెల్లించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. నివేదిక ప్రకారం, RBI 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వానికి రూ. 2.69 లక్షల కోట్ల డివిడెండ్‌ను బదిలీ చేస్తుంది. అంతకుముందు సంవత్సరం (2023-24)లో ఇది రూ. 2.1 లక్షల కోట్ల డివిడెండ్ చెల్లించింది. అయితే,

ఈసారి డివిడెండ్ 27 శాతం పెరిగింది. ఇది ప్రభుత్వానికి ఆర్బీఐ చెల్లించే గరిష్ట డివిడెండ్ మొత్తం. 2022-23లో ప్రభుత్వానికి ఆర్‌బిఐ చెల్లించిన డివిడెండ్ కేవలం రూ.87,416 కోట్లు మాత్రమే.ప్రపంచ అనిశ్చితి, పాకిస్తాన్‌తో సరిహద్దు వివాదం వంటి సంఘటనలు భారతదేశ ఆర్థిక పురోగతికి కొంతవరకు ఆటంకం కలిగించాయి. ఈ సమయంలో ఆర్థిక వృద్ధిని పెంచడానికి ప్రభుత్వం ఈ సంవత్సరం చాలా ఖర్చు చేయడం అత్యవసరం. ఈ కారణంగా ఆర్‌బిఐ నుండి వచ్చే రూ. 2.70 లక్షల కోట్లు ప్రభుత్వానికి సహాయపడతాయి. మే 15న కొత్త ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన జరిగిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో రూ. 2,68,590.07 కోట్ల డివిడెండ్ ప్రకటించాలని నిర్ణయం తీసుకున్నారు. డివిడెండ్ మొత్తాన్ని ఎకనామిక్ క్యాపిటల్ ఫ్రేమ్‌వర్క్ అనే ఫార్ములా ఆధారంగా నిర్ణయిస్తారు. ఈ ఫ్రేమ్‌వర్క్ ప్రకారం, 7.50 నుండి 4.50 వరకు ఆదాయం శాతాన్ని కంటింజెంట్ రిస్క్ బఫర్‌గా పరిగణిస్తారు. ఈ రిస్క్ బఫర్ మొత్తాన్ని నిలుపుకుని, మిగిలిన మొత్తాన్ని డివిడెండ్ల రూపంలో ప్రభుత్వానికి ఇస్తారు. ఆర్‌బిఐ ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి డివిడెండ్‌లను చెల్లిస్తుంది. బాండ్ల నుండి వచ్చే వడ్డీ, ఫారెక్స్ నిల్వలలో ఉన్న ఆస్తుల పెరుగుదల నుండి వచ్చే లాభాలు మొదలైనవి RBI కి ప్రధాన ఆదాయ వనరులు. బ్యాంకులకు రుణాలు ఇవ్వడం: ఆర్‌బిఐ వాణిజ్య బ్యాంకులకు నిర్దిష్ట వడ్డీ రేటుకు డబ్బు ఇస్తుంది. ఇది ఆర్‌బిఐకి ప్రధాన ఆదాయ వనరు. ప్రభుత్వ బాండ్లు: ఆర్‌బిఐ ప్రభుత్వ బాండ్లను కొనుగోలు చేస్తుంది. ఇవి ప్రభుత్వం నుండి వడ్డీ చెల్లింపులను పొందుతాయి. విదేశీ పెట్టుబడులు: ఆర్‌బిఐ తన విదేశీ మారక నిల్వలలో గణనీయమైన భాగాన్ని యుఎస్ ట్రెజరీ బాండ్ల వంటి ఆస్తులలో పెట్టుబడి పెడుతుంది. ఈ పెట్టుబడులు వడ్డీ ఆదాయాన్ని ఉత్పత్తి చేస్తాయి.

## యూపీఐ లావాదేవీలతో క్రెడిట్ కార్డులకు బైబై..




ప్రస్తుత కాలంలో డిజిటల్ చెల్లింపులు విపరీతంగా పెరిగిపోయాయి. రోడ్డు పక్కన ఉండే చిన్న బడ్డీ కొట్టు నుంచి ఫైవ్ స్టార్ హొటళ్ల వరకూ అన్నిచోట్లా ఇవి పనిచేస్తున్నాయి. చిల్లర సమస్య లేకపోవడం, చాలా ఈజీగా చెల్లింపులు జరగడంతో ప్రతి ఒక్కరూ ఈ విధానాన్ని అనుసరిస్తున్నారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ (యూపీఐ) ద్వారా స్మార్ట్ ఫోన్ ఉపయోగించి చాలా సులువుగా వీటిని జరపొచ్చు. ఈ నేపథ్యంలో యూపీఐ ద్వారా చెల్లింపులు జరిపే వారికి ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. క్రెడిట్ కార్డు ద్వారా జరిపే చెల్లింపుల కంటే చౌకగా మార్చాలని ప్రయత్నిస్తోంది. మన దేశంలో క్రెడిట్ కార్డుల వినియోగం బాగా ఎక్కువగా ఉంటుంది. నిర్ణీత ఆదాయం పొందే వారందరికీ వివిధ బ్యాంకులు వీటిని మంజూరు చేస్తున్నాయి. క్రెడిట్ కార్డులపై అనేక రాయితీలు కూడా ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో చాలామంది క్రెడిట్ కార్డుల ద్వారా షాపింగ్ చేస్తున్నారు. అయితే క్రెడిట్ కార్డుల ద్వారా లావాదేవీలు జరిపితే ఆ వ్యాపారుల నుంచి 2 నుంచి 3 శాతం మేర మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్)ను వసూలు చేస్తారు. ఉదాహరణకు మీరు క్రెడిట్ కార్డు ఉపయోగించి వంద రూపాయల వస్తువు కొన్నారు. ఆ మేరకు వ్యాపారస్తుడికి డబ్బులు చెల్లించారు. ఆ లావాదేవీ కారణంగా వ్యాపారులు 2 నుంచి 3 రూపాయాలను ఎండ్డీఆర్ గా చెల్లించాలి. చాలా సందర్భాల్లో వ్యాపారులే ఆ ఖర్చును భరిస్తారు. కొందరైతే కొనుగోలుదారుడి నుంచే వసూలు చేస్తారు. కానీ యూపీఐ చెల్లింపుల ద్వారా అలాంటి చార్జీలు ఉండవు. యూపీఐ ద్వారా చెల్లింపులు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను నేరుగా కొనుగోలుదారుడికే అందించడానికి వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వశాఖ ఒక యంత్రాగాన్ని అన్వేషిస్తోంది. అది సక్రమంగా అమలైతే యూపీఐ యూజర్లకు మరింత ప్రయోజనం కలుగుతుంది. తద్వారా క్రెడిట్ కార్డుతో వంద రూపాయలతో కొనుగోలు చేసే వస్తువును యూపీఐ ద్వారా రూ. 98కే పొందవచ్చు. దీని కారణంగా యూపీఐ లావాదేవీలు మరింత పెరిగే అవకాశం కలుగుతుంది. ఈ-కామర్స్ సంస్థలు, పేమెంట్ సేవా ప్రొవైడర్లు, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ పీసీఐ), ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్ఎస్), వినియోగదారుల సంఘాలతో వినియోగదారుల మంత్రిత్వ శాఖ చర్యలు జరపనుంది. జూన్ లో జరిగే స్టేక్ హోల్డర్ల సమావేశం అనంతరం అమలయ్యే అవకాశం ఉంది.

## ఈ టాటా నుంచి మరో ప్రీమియం హ్యాచ్‌బ్యాక్..




కొత్త ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ కోసం బుకింగ్‌లు వచ్చే నెల జూన్ 2 నుండి ప్రారంభమవుతాయి. అయితే వాహనం డెలివరీ ఎప్పుడు ప్రారంభమవుతుందనే దానిపై కంపెనీ ఇంకా ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. టాటా మోటార్స్ ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ మోడల్ లాంచ్ అయింది. ఈ వాహనం 2020 లో కస్టమర్ల కోసం ప్రారంభించింది. ఇప్పుడు ఈ ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ దాని మొదటి ప్రధాన అప్‌డేట్‌తో వస్తోంది. కొత్త ఆల్ట్రోజ్ కొత్త డిజైన్, కొత్త ఫీచర్లతో ప్రారంభించింది. ఈ కారులో స్మార్ట్, ప్యూర్, క్రియేటివ్, అకంప్లిష్డ్ ఎస్ మరియు అకంప్లిష్డ్ ప్లస్ ఎస్ అనే ఐదు వేరియంట్లు విడుదలయ్యాయి. భద్రత కోసం టాటా మోటార్స్ నుండి వచ్చిన ఈ ప్రీమియం హ్యాచ్‌బ్యాక్‌లో 6 ఎయిర్‌బ్యాగులు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్, సీట్ బెల్ట్ రిమైండర్‌తో కూడిన 3 పాయింట్ల ELR వంటి ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. దీనితో పాటు, ఈ కారులో స్మార్ట్ డిజిటల్ స్టీరింగ్ వీల్, రిమోట్ కీలెస్ ఎంట్రీ, ఆల్ డోర్ పవర్ విండోస్, మల్టీ డ్రైవ్ మోడ్‌లు, ఐడిల్ స్టార్ట్/స్టాప్ వంటి ఫీచర్లను కంపెనీ అందించింది. 12.8 సెకన్లలో 0 నుండి 100 కి వేగవంతం అయ్యే కొత్త టాటా ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ మోడల్, 200 Nm టార్క్ ఉత్పత్తి చేసే 1.2-లీటర్ రెవోట్రాన్ పెట్రోల్ ఇంజిన్‌తో శక్తిని పొందుతుంది. ఈ కారును 5 స్పీడ్ మాన్యువల్, 5 స్పీడ్ ఆటోమేటిక్ 6 స్పీడ్ డ్యూయల్ క్లచ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఎంపికలతో కొనుగోలు చేయవచ్చు. 5 రంగుల ఎంపికలలో ప్రారంభించిన కొత్త టాటా ఆల్ట్రోజ్ పెట్రోల్, డీజిల్ వేరియంట్లలో 345 లీటర్ల బూట్ స్పేస్ ఉంటుంది. అయితే CNG వేరియంట్ 210 లీటర్ల బూట్ స్పేస్ కలిగి ఉంటుంది. ఇప్పుడు ఆల్ట్రోజ్ కొత్త ఫ్రంట్ గ్రిల్, కొత్త ఫ్రంట్ బంపర్, డ్యూయల్ టోన్ 16 అంగుళాల అల్లాయ్ వీల్స్, ఫ్లష్ డోర్ హ్యాండిల్స్ (సెగ్మెంట్‌లో మొదటిది) తో అందుబాటులో ఉంటుంది. ఈ కారులో జంట 10.25 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, నావిగేషన్ మ్యాప్ వ్యూతో కూడిన డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్ ఉంటాయి.

## ఐటీఆర్ ఫైల్ చేస్తున్నారా..?




పరిమితికి మించి ఆదాయం పొందుతున్న వారందరూ ప్రభుత్వానికి ఆదాయపు పన్ను చెల్లించాలి. రాబడి వచ్చే వ్యక్తులు, కంపెనీలు, సంఘాలు.. ఇలా అన్నింటికీ ఈ నిబంధన వర్తిస్తుంది. ఆ ఏడాదిలో సంపాదించిన ఆదాయ వివరాలు తెలియజేస్తూ ఆదాయపు పన్ను శాఖకు ఐటీఆర్ (ఇన్ కంట్యాక్స్ రిటర్న్స్) దాఖలు చేయాలి. ఆ శాఖ అధికారులు దాన్ని పరిశీలించి, మీ కట్టాల్సిన పన్నును నిర్ధారణ చేస్తారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఐటీఆర్ ను జూలై 31లోగా సమర్పించాలి. దీని కోసం ఐటీఆర్ 1 నుంచి 7 వరకూ వివిధ రకాల ఫారాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో ఎవరు ఏ ఐటీఆర్ ఫారం సమర్పించాలో ఇప్పుడు తెలుసుకుందాం. మన దేశంలో ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు ఏడు రకాల ఐటీఆర్ ఫారాలను ఆదాయపు శాఖ అందుబాటులోకి తీసుకువచ్చింది. వ్యక్తుల నుంచి కంపెనీల వరకూ కేటగిరీల వారీగా వీటిని వినియోగించాలి. ముఖ్యంగా తాము ఏ ఫారం సమర్పించాలో చెల్లింపుదారులకు తెలియాలి. దీని వల్ల సకాలంలో ఐటీఆర్ దాఖలు చేయడంతో పాటు, తిరస్కరణకు గురయ్యే ప్రమాదం తప్పుతుంది. జీతం పొందే ఉద్యోగులు, ఫ్రీలాన్సర్లు, నిపుణులు తమ ఆదాయానికి అనుగుణంగా పన్ను కట్టాలి. వీరిని జనరల్, సీనియర్ (60-80 ఏళ్లు), సూపర్ సీనియర్ (80 ఏళ్లకు పైగా)గా విభజించారు. వీరిలో రూ. 50 లక్షల వరకూ జీతం రూపంలో ఆదాయం పొందే వారు ఐటీఆర్-1 (సహజ్), మూలధన లాభాలు, బహుళ ఆస్తులున్న వారు ఐటీఆర్-2, వ్యాపారం, ప్రొఫెషన్ నుంచి ఆదాయం వచ్చే వారు ఐటీఆర్-3, అలాగే సెక్షన్లు 44ఏడీ, 44ఏడీఏ, 44 ఏఈ కింద ఊహజనిత ఆదాయం కోసం ఐటీఆర్-4 (సుగమ్)ను దాఖలు చేయాలి. హెచ్ యూఎఫ్ అంటే అవిభక్త కుటుంబం అని అర్థం. దీన్ని చట్టం ద్వారా ఏర్పాటు చేశారు. ఒక హిందూ వ్యక్తి పెళ్లిచేసుకున్నప్పుడు అతడి కుటుంబం దీనికి కిందకు వస్తుంది. హిందువులతో పాటు జైనులు, సిక్కులు, బౌద్ధులు కూడా హెచ్ యూఎఫ్ లను ఏర్పాటు చేసుకోవచ్చు. ఒకరకంగా చెప్పాలంటే ఉమ్మడి పూర్వికులతో కలిసి ఉన్న కుటుంబ యూనిట్ అని చెప్పవచ్చు. వీరు తమ ఆదాయ వనరులను బట్టి ఐటీఆర్-2, ఐటీఆర్-3, ఐటీఆర్-4 ఫారాలను సమర్పించాలి.

## మాస్‌కు మత్తెక్కించే ఎలక్ట్రిక్ బైక్..



ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ లో అనేక కొత్త మోడళ్లు సందడి చేస్తున్నాయి. స్టైల్, రేంజ్, పికప్ తదితర వాటిలో ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి. గతంలో ఎలక్ట్రిక్ విభాగంలో స్కూటర్లు మాత్రమే విడుదలయ్యేవి. వాటికి ఆదరణ బాగున్నా.. బైక్ లంటే ఇష్టపడేవారు మాత్రం దూరంగా ఉండేవారు. ఇప్పుడు స్కూటర్లతో పాటు బైక్ ల విభాగంలోనూ ఎలక్ట్రిక్ వాహనాలు విడుదలవుతున్నాయి. ప్రస్తుతం బెంగళూరుకు చెందిన జెనో అనే ఎలక్ట్రిక్ మొబిలిటీ స్టార్టప్ కంపెనీ.. ఎమారా పేరుతో మోటారు సైకిల్ ను విడుదల చేసింది. ఇది దేశంలోనే మొదటి స్పోర్ట్ యుటిలిటీ ఎలక్ట్రిక్ మోటారు సైకిల్ (ఎస్ యూఈఎమ్) అని చెబుతోంది. ఈ నేపథ్యంలో ఆ బైక్ ప్రత్యేకతలు, ఇతర వివరాలను తెలుసుకుందాం. జెనో ఎమారా ఎలక్ట్రిక్ బైక్ ప్రత్యేకతల్లోకి వెళితే.. ఈ బండి సుమారు 250 కిలోల బరువు మోస్తుంది. మిగిలిన ఈవీలతో పోల్చితే రెట్టింపు సామర్థ్యం కలిగి ఉంది. దీనిలోని 4 కేడబ్ల్యూహెచ్ అన్ బోర్డ్ బ్యాటరీని 8 కేడబ్ల్యూహెచ్ వరకూ విస్తరించుకోవచ్చు. సింగిల్ చార్జింగ్ పై సుమారు వంద కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. గంటకు గరిష్టంగా 95 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. మాస్ మార్కెట్ ను లక్ష్యంగా చేసుకుని ఈ బండిని తయారు చేశారు. మల్టీ మోడల్ చార్జింగ్ ఎకో సిస్టమ్ తో జెనో బైక్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. బ్యాటరీ స్వాపింగ్, ఫాస్ట్ చార్జింగ్, హెూమ్ చార్జింగ్ లను వినియోగదారులు ఎంపిక చేసుకోవచ్చు. దీని ద్వారా చార్జింగ్ విషయంలో వినియోగదారులకు పూర్తి స్వేచ్ఛ లభిస్తుంది. ఈ ఏడాది చివరి నాటికి దేశంలోని కీలక ప్రాంతాల్లో చార్జింగ్ సదుపాయాలను కల్పించాలని జెనో లక్ష్యంగా పెట్టుకుంది. 2029 నాటికి దేశమంతటా 20 వేలకు వాటిని విస్తరించనుంది. జెనో ఎమారా బైక్ ను ప్రజలందరికీ అందుబాటులో ధరలో తీసుకురానున్నారు. వినియోగదారులు ఆ బైక్ ను బ్యాటరీతో కొనుగోలు చేయవచ్చు. లేదా బ్యాటరీ యూజ్ ఏ సర్వీస్ (బాస్) విధానాన్ని ఎంచుకోవచ్చు. బ్యాటరీతో పాటు బైక్ ను రూ. 1,19,000కు కొనుగోలు చేసుకోవచ్చు. ముందుగా ఆర్డర్ చేసుకున్న 5 వేల మందికి రూ. లక్షకే అందజేస్తారు. ఆ తర్వాత ఐదువేల ఆర్డర్లకు రూ. 1,04,000కు అందిస్తారు. పదివేల నుంచి 20 వేల వరకూ వచ్చిన ఆర్డర్లకు రూ. 1,09,000 చొప్పున తీసుకుంటారు. బాస్ విధానంలో బైక్ ప్రారంభ ధర రూ. 64 వేల నుంచి మొదలవుతుంది. సబ్ స్క్రైబర్లు ప్రీ పెయిడ్ ఎనర్జీ ప్లాన్లను తీసుకోవచ్చు.

## భారత్‌లో ఐఫోన్‌లు తయారు చేస్తే..



భారత్‌లో ఐఫోన్‌ల తయారీ ప్రయత్నాలపై ట్రంప్ మరో సారి వార్నింగ్ ఇచ్చారు. అమెరికాలో తప్ప ఎక్కడ ఐఫోన్‌లు తయారు చేసినా 25 శాతం సుంకం తప్పక విధిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు."అమెరికన్లు కొనే ఐఫోన్‌లను అమెరికాలోనే తయారు చేయాలి. ఈ విషయాన్ని నేను టిమ్‌కుక్‌తో గతంలోనే చెప్పా. ఇండియానే కాదు..

ప్రపంచంలో ఎక్కడా వీటిని తయారు చేయకూడదు. ఇది కుదరకపోతే యాపిల్ సంస్థ కనీసం 25 సుంకాన్ని అమెరికా ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. ధన్యవాదాలు" అని సూటిగా చెప్పేశారు. ఈ పోస్టు తరువాత యాపిల్ షేర్లు భారీ కుదుపునకు లోనయ్యాయి. ప్రీమార్కెట్ ట్రేడింగ్‌లో షేర్ల ధర 2.5 శాతం మేర తగ్గింది. యూఎస్ స్టాక్ ఫ్యూచర్స్ కూడా నష్టాల బాట పట్టాయి. ప్రత్యేకంగా ఓ కంపెనీని టార్గెట్ చేస్తూ సుంకాలు విధించే అధికారం అమెరికా అధ్యక్షుడికి ఉందా అన్న అంశంలో మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక ట్రంప్ వ్యాఖ్యలపై యాపిల్ ఇంకా స్పందించాల్సి ఉంటుంది. చైనాపై ట్రంప్ భారీ సుంకాలు విధించాక యాపిల్ తన ఐఫోన్ తయారీ కార్యకలాపాలను భారత్‌లో చేపట్టేందుకు నిర్ణయించిన విషయం తెలిసిందే. జూన్‌లో అమెరికాకు చేరే ఐఫోన్‌లు దాదాపుగా భారత్‌లోనే తయారవుతాయని అంతర్జాతీయ మీడియా చెబుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. వివిధ రంగాలకు చెందిన తయారీ కార్యకలాపాలను అమెరికాలోనే చేపట్టాలని ట్రంప్ పట్టుబడుతున్నారు. ఈ క్రమంలోనే సుంకాల కొరడా ఝుళిపిస్తున్నారు. ఇదిలా ఉంటే..

అమెరికాలో తయారు చేసే ఐఫోన్‌ల ధరలు భారీగా ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత ధరకు మూడు రెట్ల మేర ఐఫోన్ ధర పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.

ఈ నేపథ్యంలో యాపిల్ సంస్థ నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. భారత్‌లో ఇప్పటికే ఫాక్స్‌కాన్ తన తయారీ కార్యకలాపాలను విస్తరించేందుకు ప్రయత్నిస్తోంది. 1.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు సిద్ధమైంది. ప్రస్తుతం ఐఫోన్‌లను తమిళనాడు, కర్ణాటక, తెలంగాణలోని యూనిట్‌లలో అసెంబుల్ చేస్తున్నారు.

# జాతీయం – అంతర్జాతీయం

## విచక్షణ కలిగిన వారెవరూ ఇలా చేయరు!



గాజాపై సుదీర్ఘకాలంగా దాడులు కొనసాగిస్తూ అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్న ఇజ్రాయిల్‌కు స్వదేశంలోనూ నిరసనలు, విమర్శలు ఎదురవుతునే వున్నాయి. హమాస్ అదుపులో వున్న బందీలందరినీ విడిపించడంలో విఫలమయ్యారంటూ ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూపై ఇప్పటివరకు రాజకీయ నేతలు విమర్శలు చేశారు. తాజాగా పాలస్తీనియన్ల దుస్థితిపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తూ ప్రముఖ ఇజ్రాయిల్ నేత తీవ్రంగా వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయిల్ దాడుల కారణంగా పాలస్తీనా పౌరులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, కష్టనష్టాలను ప్రధానంగా పేర్కొంటూ సెంటర్–లెఫ్ట్ ప్రతిపక్ష నేత యార్ గోలన్ చేసిన వ్యాఖ్యలు వ్యవస్థను దిగ్భ్రాంతికి గురిచేశాయి. ఇజ్రాయిల్ ప్రభుత్వ రేడియో స్టేషన్ రెషెట్ బెట్‌తో గోలన్ మాట్లాడుతూ, రాన్రానూ తన చర్యలు, విధానాలతో ఇజ్రాయిల్ నిషేధిత దేశంగా మారుతోందని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ సమాజం మొత్తంగా ఇజ్రాయిల్‌ను తిరస్కరిస్తోందని అన్నారు. "వివేచన, విచక్షణ కలిగిన దేశం నిరంతరంగా అమాయకులపై దాడులు కొనసాగించదు, అభం శుభం తెలియని చిన్నారులను అంతమొందించడాన్ని ఒక హాబీగా మార్చుకోదు. జనాభాను బహిష్కరించడాన్ని లక్ష్యాలుగా నిర్దేశించదు." అని గోలన్ వ్యాఖ్యానించారు.

తన వ్యాఖ్యలు సైన్యాన్ని ఉద్దేశించి కాదని, మితవాద ప్రభుత్వం గురించే అని స్పష్టం చేశారు. ఇజ్రాయిల్ గురించి వ్యతిరేకంగా గతంలో కూడా విమర్శలు వచ్చాయి.

మాజీ రక్షణ మంత్రి, మిలటరీ చీఫ్ మోషె యాలన్ కూడా పాలస్తీనా జాతి ప్రక్షాళనకు ఇజ్రాయిల్ పాల్పడుతోందని విమర్శించారు. గోలన్ వ్యాఖ్యలను నెతన్యాహూ ఖండించారు. యుద్ధాన్ని ముగించి అందుకు ప్రతిగా హమాస్ చెరలో మిగిలిన 58 మంది బందీలను విడుదల చేయించాలన్నది ప్రజల అభిమతంగా వుంది. ఒపీనియన్ పోల్స్‌లోనూ ఇదే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## భారత్‌పై మరోసారి ట్రంప్ అక్కసు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు భారత్‌పై అక్కసును వెళ్లగక్కారు. భారత్‌లో తయారు చేస్తోన్న ఐఫోన్లపై భారీగా సుంకాలను పెంచారు. అమెరికా మినహాయించి ఇతర దేశాల్లో తయారు చేసిన

ఐఫోన్‌లను తమ దేశంలో అమ్మితే 25 శాతం టారిఫ్ విధిస్తామని స్పష్టం చేశారు. 'నేను చాలా కాలం క్రితమే ఈ విషయాన్ని ఆపిల్ సిఇఒ టిమ్‌కుక్ చెప్పాను. అమెరికాలో అమ్మే ఐఫోన్లను అమెరికాలోనే తయారు చేయాలని, విదేశాల్లో కాదని. భారత్‌తోపాటు మరే ఇతర దేశంలోనైనా తయారు చేసిన ఐఫోన్లను ఇక్కడ అమ్మితే వాటిపై ఆపిల్ కంపెనీ అమెరికాకు కనీసం 25 శాతం

టారిఫ్ చెల్లించాల్సిందే.' అని తన సొంత సోషల్ మీడియా ట్రూత్ సోషల్ వేదికగా ఓ పోస్టులో పేర్కొన్నారు. ట్రంప్ వ్యాఖ్యలపై ఆపిల్ అధికారికంగా

స్పందించాల్సి ఉంది. అమెరికా, చైనా మధ్య నెలకొన్న వాణిజ్య ఆందోళనల నేపథ్యంలో ఆపిల్ కంపెనీ భారత్‌లో ఐఫోన్ల తయారీని పెంచాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ట్రంప్ హెచ్చరికలు భారత్‌కు గొడ్డలిపెట్టుగా మారనున్నాయని భావిస్తున్నారు.

యూరోపియన్ యూనియన్ (ఇయు) దేశాలపైకూడా భారీ టారిఫ్‌లను విధిస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. ఆయా దేశాలపై 50 శాతం సుంకం విధిస్తామని స్పష్టం చేశారు. కొత్త టారిఫ్‌లు జూన్ 1 నుంచి అమల్లోకి వస్తాయన్నారు. ఇయుతో జరిపిన చర్చలు ఫలవంతం కాలేదన్నారు. చర్చలు నిలిచినందున అధిక సుంకాలు విధిస్తున్నట్లు తెలిపారు.

## ప్రపంచ వేదికపై భారతీయ సంస్కృతి..

### నీతా అంబానీ కీలక ప్రకటన



ముంబై: భారతీయ కళలను పరిరక్షించడానికి రిలయన్స్ సంస్థ అధ్యక్షుడు ముఖేష్ అంబానీ సతీమణి నీతా అంబా "నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ (ఎన్ఎంఎసిసి)"ను 2023 మార్చి 31న ఏర్పాటు చేశారు. తాజాగా ఈ సంస్థ కీలక ప్రకటన చేసింది. న్యూయార్క్ నగరంలో "నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ఇండియా వీకెండ్" కార్యక్రమాన్ని జరపనున్నట్లు పేర్కొంది. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 12 నుంచి 14 వరకూ నిర్వహించనున్నారు. లింకన్ సెంటర్ ఫర్ ది పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో సంగీతం, థియేటర్, ఫ్యాషన్, వంటకాలతో వివిధ భారతీయ కళారూపాలను ప్రపంచ వేదికపై ప్రదర్శించనున్నారు. ఈ ఇండియా వీకెండ్ మొదటి ఎడిషన్‌తో అంతర్జాతీయంగా ఓ మైలురాయి అరంగేట్రం చేయనుంది. మూడు రోజుల ఈ వేడుకలో 'ది గ్రేట్ ఇండియన్ మ్యూజికల్ : సివిలైజేషన్ టు నేషన్' ముఖ్యమైనది. ఇది భారతదేశంలోనే అతిపెద్ద థియేట్రికల్ ప్రొడక్షన్. ఇందులో దాదాపు 100 మందికి పైగా కళాకారులు ప్రదర్శన ఇవ్వనున్నారు. వీరిలో టోనీ, ఎమ్మీ అవార్డులు అందుకున్న వాళ్లు కూడా ఉన్నారు. ఈ కార్యక్రమం గురించి నీతా అంబానీ మాట్లాడుతూ.. భారతదేశపు అత్యుత్తమ కళలను ప్రపంచానికి ప్రదర్శించడమే ఎన్ఎంఎసిసి ప్రధాన లక్ష్యమని అన్నారు. న్యూయార్క్‌లో జరిగే ఈ మూడు రోజుల వేడుక తమ ప్రయాణంలో మొదటి అడుగు అవుతుందని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మక లింకన్ సెంటర్‌లో ఈ కార్యక్రమం జరగడం.. అందులో మన గొప్ప సంస్కృతిని పంచుకోవడానికి ఉత్సహంగా ఉందని అన్నారు.

## ఆకాశంలో ప్రమాదం పడిన ఇండిగో విమానం



ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు బయలుదేరిన దేశీయ విమానం ఆకాశంలో ఉండగా భీకర తుపాను,గాలివాన, వడగళ్ల మధ్య తీవ్రమైన అల్లకల్లోలానికి గురైంది. ప్రయాణికులు ప్రాణభయంతో వణికి పోయారు. విమానం పైలెట్లు పలు హెచ్చరికలు జారీ చేశారు. అత్యవసర స్థితిలో పాకిస్తాన్ వైమానిక ప్రాంతంలో ల్యాండింగ్ కు అనుమతించాలన్న అభ్యర్థనను తిరస్కరించడంతో ఆకాశంలో ఒక్క నిముషంలో 8,500అడుగుల కిందకి వేగంగా దిగిపోయింది. వైమానిక సిబ్బంది ధైర్యంగా, సురక్షితంగా శ్రీనగర్ లో విమానాన్ని దించడంతో ప్రయాణికులు సురక్షితంగా బయట పడ్డారు. ఇండిగో ఎయిర్ క్రాఫ్ట్ ఆకాశంలో ప్రయాణిస్తుండగా భీకర తుపానులో చిక్కుకుంది. తర్వాత విమానం తీవ్ర అత్యవసరపరిస్థితిని ఎదుర్కొంది. పౌరవిమానయాన డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ( డిజిసిఏ) ప్రకటించిన వివరాల ప్రకారం విమానం వడగళ్లవానలో చిక్కుకున్న తర్వాత పైలెట్లు పలుసార్లు కాక్ పిట్ నుంచి హెచ్చరికలు జారీ చేశారు. విమానం, కీలక పరికరాలు పని చేయడంలో లోపాలు తలెత్తుతున్నాయని సూచిస్తూ, హెచ్చరికలు పంపారు. ఒక దశలో ఫ్లైట్ 6ఇ–2142 గా నడుస్తున్న ఇండిగో ఏ321 నియో విమానం ఒక్కనిముషంలో 8,500 అడుగులు కిందకి పడిపోయింది. సాధారణంగా విమానం దిగే రేటు నిముషానికి 1500 నుంచి 3000 అడుగులు ఉంటుంది. ఒక్కసారిగా హఠాత్ గా విమానం కిందకి కుంగిపోవడంతో ప్రయాణికులు ప్రాణభయంతో కేకలు పెట్టారు. అరుపులు, గోలతో విమానం దద్దరిల్లింది. కొన్ని నిముషాల సేపు నరకం అనుభవించారు. విమానంలో పార్లమెంటు సభ్యులతో సహా 220 మందికి పైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు.

## తీవ్రవాదంపై పోరులో అండగా వుంటాం!



తీవ్రవాదంపై భారత్ సాగించే పోరాటానికి తమ మద్దతు, తోడ్పాటు వుంటుందని రష్యా స్పష్టం చేసింది. భారత ప్రభుత్వం చేపట్టే చర్యలకు సంఘీభావాన్ని ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్‌పై, పాక్ ప్రేరేపిత తీవ్రవాదంపై ప్రపంచ దేశాలకు వివరించడానికి భారత్ నుండి బయలుదేరిన ఏడు అఖిల పక్ష ప్రతినిధి బృందాల్లో భాగంగా కనిమొళి నేతృత్వంలోని ఎంపీల బృందం గురువారం రాత్రి మాస్కో చేరుకుంది. శుక్రవారం రష్యా పార్లమెంట్ ఉభయ సభల సభ్యులతో భారత బృందం చర్చలు జరిపింది. అంతకుముందు అంతర్జాతీయ వ్యవహారాల కమిటీ మొదటి డిప్యూటీ చైర్మన్ ఆండ్రీ డెనిసవ్, ఇతర సెనెటర్లతో చర్చలు జరిగినట్లు మాస్కోలోని భారత ఎంబసీ కార్యాలయం తెలిపింది. పహల్గాం ఉగ్ర దాడిలో మరణించిన వారికి సమావేశం సంతాపం వ్యక్తం చేసింది. డ్యూమా చైర్మన్, సమావేశంలో పాల్గొన్న ఇతర సభ్యులు అందరూ సంతాపాలు తెలియజేశారని స్టేట్ డ్యూమా అంతర్జాతీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ లియోనిడ్ స్లుత్‌స్కీ తెలిపారు. ఇంతటి ఘాతుకానికి పాల్పడిన వారందరికీ త్వరలోనే తగిన శిక్ష పడాలని ఆయన పేర్కొన్నారు. రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికారులతో, స్థానిక మేథావుల బృందంతో కూడా భారత బృందం చర్చలు జరపనుంది. సమావేశంలో ఎంపి కనిమొళి మాట్లాడుతూ, ఈ ప్రతినిధి బృందంలో పాలక, ప్రతిపక్షాల సభ్యులు వున్నారని, వివిధ అంశాలపై తమ అభిప్రాయాలు వేర్వేరుగా వుండవచ్చని, దేశానికి సంబంధించిన విషయాల్లో అందరమూ ఏకతాటిపై నిలబడతామని స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై పోరులో తామంతా ఒక్కటేనన్నారు. రష్యాతో భారత్‌కు సుదీర్ఘ సంబంధాలున్నాయని, ఈ ప్రతినిధి బృందం ఆ సంబంధాలను మరో అడుగు ముందుకు తీసుకెళుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఆ రకంగా చర్చలను కొనసాగిస్తామన్నారు. ఉగ్రవాదంపై భారత్ సాగించే పోరాటానికి రష్యా అండగా వుంటుందని అధ్యక్షుడు పుతిన్ ఇంతకుముందే స్పష్టం చేశారు. పహల్గాం దాడి తర్వాత ఈ నెల ఆరంభంలో భారత ప్రధానికి ఫోన్ చేసిన పుతిన్ దాడి వివరాలను తెలుసుకుని, తీవ్రంగా ఖండించారు. రష్యా, భారత్ వ్యూహాత్మక సంబంధాలు ప్రత్యేక భాగస్వామ్యాన్ని కలిగి వున్నాయని ఇరువురు నేతలు స్పష్టం చేసినట్లు క్రెమ్లిన్ ఒక ప్రకటనలో పేర్కొంది. వెలుపల నుండి తలెత్తే ప్రభావాలకు ఈ సంబంధాలు చెక్కుచెదరవని, అన్ని దిశల్లోనూ అభివృద్ధి చెందుతునే వుంటాయని ఆ ప్రకటన పేర్కొంది.

## భారత ఎంపిల విమానానికి డ్రోన్ల తాకిడి



భారతదేశ ఎంపిల బృందం వెళ్లుతున్న ప్రత్యేక విమానం మార్గమధ్యంలో డ్రోన్ దాడికి గురైంది. పహల్గాం ఉగ్రదాడి , ఇందుకు ప్రతిగా భారత్ ఆపరేషన్ సిందూర తరువాత కేంద్ర ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో పాకిస్థాన్ నిజరూపాన్ని తెలియచేసేందుకు సంకల్పించింది. దేశంలోని పలు రాజకీయ పార్టీల ఎంపిలతో కూడిన బృందాలు వేర్వేరుగా బయలుదేరాయి. కాగా డిఎంకె నాయకురాలు, ఆ పార్టీ ఎంపి , కరుణానిధి కుమార్తె కనిమొళి నాయకత్వంలోని ఎంపిల బృందం వెళుతున్న విమానానికి తృటిలో ముప్పు తప్పింది. ఈ ఘటన గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత జరిగిందని డిఎంకె ఎంపి సన్నిహిత వర్గాలు చెన్నైలో తెలిపాయి. డ్రోన్ దాడితో విమానం గాలిలో చాలా సేపు చక్కర్లు కొట్టింది. పైలట్ ఇతర సిబ్బంది అతికష్టం మీద దీనిని అదుపులోకి తీసుకువచ్చింది. ఈ క్రమంలో ముప్పావు గంట ఆలస్యంతో విమానం మాస్కో అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగింది. తమ ఎంపి ఇతరులు సురక్షితంగా కిందకు దిగారని పార్టీ వర్గాలు శుక్రవారం తెలిపాయి. పాక్ ఉగ్రవాద ఊతం, దుందుడుకు చర్యలను అంతర్జాతీయ సమాజానికి తెలియచేసేందుకు ఖరారు చేసిన ఎంపిల బృందాల పర్యటనలో భాగంగా కనిమొళి టీం తొలి దశలో బయలుదేరింది. అయితే రష్యా గగనతలం రాత్రి ఎక్కువగా భీకర దాడులతో దద్దరిల్లింది ఉక్రెయిన్‌తో ఘర్షణల నేపథ్యంలోనే ఈ డ్రోన్ల మెరుపుదాడులు చాలా సేపటివరకూ జరిగాయి. ఈ దశలోనే రష్యా గగనతలం పైకి వచ్చిన ఎంపిల విమానం తాకిడికి గురైంది. అయితే ఈ డ్రోన్లు పెద్దగా శక్తివంతం కాకపోవడంతో విమానానికి ఎటువంటి నష్టం వాటిల్లలేదు. సురక్షితంగా మాస్కోలోని డొమోడెవోవా విమానాశ్రయానికి చేరిన ఎంపిల బృందానికి రష్యాలోని భారత రాయబారి వినయ్ కుమార్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. తరువాత వారిని సురక్షిత ప్రాంతంలోని ఓ తీసుకువెళ్లారు. ఈ బృందంలో ఎస్‌పి ఎంపి రాజీవ్ రాయ్, ఎన్‌సి ఎంపి మియాన్ అల్తాఫ్ అహ్మద్, బిజెపి ఎంపి కెప్టెన్ బ్రిజెష్ చౌత, ఆప్ ఎంపి అశోక్‌కుమార్ మిత్తల్ , కొందరు రాయబారులు ఉన్నారు. పఃన రాత్రంతా గంటల తరబడి జరిగిన ఉక్రెయిన్ డ్రోన్ల దాడితో రష్యా అధికారులు వెంటనే స్పందించారు.

## నవంబర్ 1 నాటికిపేదరికం లేని రాష్ట్రంగా కేరళ



తిరువనంతపురం: ఈ ఏడాది నవంబర్ 1 నాటికి కేరళ పేదరిక రహిత రాష్ట్రంగా మారుతుందని ముఖ్యమంత్రి పినరయి విజయన్ వెల్లడిం చారు. తిరువనంతపురంలో శుక్రవారం ఎల్డీఎఫ్ ప్రభుత్వ నాలుగవ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు.

ఈ సందర్భంగా విజయన్ మాట్లాడుతూ.. దేశంలోనే కేరళ అత్యల్ప పేదరిక స్థాయిని కలిగి ఉంద న్నారు. బలమైన, సమర్థవంతమైన ప్రజా పంపిణీ వ్యవస్థతో ఇది సాధించగలిగామని, ఈ అభివృద్ధిని గత కొన్నేండ్లుగా తమ ప్రభుత్వం స్థిరంగా బలోపేతం చేస్తోందన్నారు. భవిష్యత్ దృష్ట్యా ప్రజా భాగస్వామ్య విధానాలను పారిశ్రామిక వ్యూహాలతో మిళితం చేయడం ద్వారా కేరళ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. దేశంలోనే అతి తక్కువ ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రం కేరళ అని, నవంబర్ 1 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా మారుతుందని ఉద్ఘాటిం చారు. 2016లో ఎల్డీఎఫ్ ప్రభుత్వం చేపట్టిన సమయంలో.. రాష్ట్రంలో పెట్టుబడి పరిస్థితులను మార్చడం ఆందోళన కలిగించే కీలకాంశాల్లో ఒకటిగా ఉందని గుర్తు చేసుకున్నారు.

ఆందోళ నలు తొలగించేలా పారిశ్రామిక వేత్తలు, వాటా దారులతో తమ ప్రభుత్వం వివరణాత్మక చర్చలు జరిపిందని, పథకాల రూపకల్పనలో వారి అభిప్రా యాలను కూడా చేర్చామన్నారు. ఫలితంగా రాష్ట్రంలో

వ్యాపారాలను సులభతరం చేసేందుకు అనువుగా చట్టాలను, నిబంధనలను సవరించా మని, అనేక నిర్మాణాత్మక సంస్కరణలను ప్రవేశ పెట్టామన్నారు.

పథకాల్లో మార్పులతో పాటు పారి శ్రామికీకరణకు అనుగుణంగా సామాజిక దృక్ప థాన్ని కూడా మార్చాల్సిన అవసరాన్ని గుర్తించా మని, అందుకే కేరళలో 'ఇయర్ ఆఫ్ ఎంటర్‌ప్రె న్యూర్‌షిప్'ను ప్రారంభించామన్నారు. ఈ నమూ నాను కేంద్ర ప్రభుత్వం జాతీయ నమూనాగా గుర్తించిందని విజయన్ హర్షం వ్యక్తం చేశారు.

## బెంగళూరులో తొమ్మిది నెలల

కర్నాటక రాజధాని బెంగళూరులో ఓ తొమ్మిదేళ్ల చిన్నారికి కోవిడ్19 పాజిటివ్ నిర్ధారణ అయిందని ఆరోగ్య శాఖ అధికారులు శుక్రవారం తెలిపారు. ఆ చిన్నారికి మే 22న ర్యాపిడ్ యాంటీజెన్ టెస్ట్(ఆర్ఎటి) చేయగా పాజిటివ్ అని తేలిందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి హర్ష్ గుప్తా వెల్లడించారు. 'రోగిని బెంగళూరులోని కలాసిపాల్యలోని వాణి విలాస్ హాస్పిటల్‌లో చేర్చాం. ప్రస్తుతం ఆ చిన్నారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది' అని ఆయన పేర్కొన్నారు. బెంగళూరు రూరల్ జిల్లాలోని హొస్‌కోటెకు చెందింది ఆ చిన్నారి అని ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. కర్నాటకలో 16 కోవిడ్–19 యాక్టివ్ కేసులు ఉన్నట్లు కర్నాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండు రావు మే 21న ధృవీకరించారు. కాగా ఇండియాలో మే 19 నాటికి మొత్తం 257 కోవిడ్19 యాక్టివ్ కేసులు ఉన్నట్లు తేలింది.

# చక్కని ఆరోగ్యం

## కాలేయం ఆరోగ్యానికి వ్యాయామాలు



శరీరంలోని ప్రతి భాగం చాలా ముఖ్యమైనది. కానీ ఈ యంత్రం ఇంజిన్ బలహీనంగా మారితే ఏం జరుగుతుంది? మన శరీరంలో కాలేయం ఎంతో ముఖ్యమైది. ఇది శరీరంలోని అతి ముఖ్యమైన, కష్టపడి పనిచేసే అవయవాలలో ఒకటి. కాలేయం ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడటమే కాకుండా శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడానికి కూడా పనిచేస్తుంది. వేయించిన ఆహారాలు, ఒత్తిడి క్రమంగా కాలేయాన్ని బలహీనపరుస్తాయని చెబుతున్నారు నిపుణులు. మందుల సహాయం తీసుకునే ముందు కాలేయాన్ని లోపలి నుండి బలోపేతం చేసే కొన్ని వ్యాయామాల గురించి తెలుసుకుందాం. ఇది కాలేయానికి అత్యంత ప్రభావవంతమైన యోగా ఆసనం అని భావిస్తారు. ఈ ప్రాణాయామంలో వేగంగా గాలి వదులుతూ కడుపు లోపలికి, బయటకు కదిలిస్తూ ఉంటుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. రోజూ 5-10 నిమిషాలు కపలాభతి చేయడం వల్ల కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. కపలాభతి అనేది ఒక శక్తివంతమైన ప్రాణాయామం, దీనిలో శ్వాసను వదులుతున్నప్పుడు ఉదర కండరాలు వేగంగా సంకోచిస్తూ సడలిస్తుంటాయి. ఇది కేవలం శ్వాస ప్రక్రియ మాత్రమే కాదు, ఒక రకమైన డీటాక్స్ కూడా. కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది: కపలాభతి కడుపులోని అంతర్గత అవయవాలను సక్రియం చేస్తుంది. ఇది కాలేయంపై పేరుకుపోయిన కొవ్వును తగ్గిస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది: ఈ ప్రాణాయామం కాలేయం వైపు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. కణాలు ఎక్కువ ఆక్సిజన్‌ను అందించడానికి, మెరుగ్గా పనిచేయడానికి వీలు కల్పిస్తుంది. డీటాక్స్‌లో సహాయపడుతుంది: కపలాభతి శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగిస్తుంది. కాలేయం పనిని సులభతరం చేస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది: మానసిక ఒత్తిడి కాలేయ ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. కపలాభతి మనస్సును ప్రశాంతపరుస్తుంది. మరియు హార్మోన్లను సమతుల్యంగా ఉంచుతుంది. మీ కాలేయం ఆరోగ్యంగా ఉండాలని, జీవితాంతం వ్యాధులకు దూరంగా ఉండాలని మీరు కోరుకుంటే, ప్రతి ఉదయం కేవలం 10 నిమిషాలు కపలాభతి ప్రాణాయామం చేయడం అలవాటు చేసుకోండి. యోగ ఒక బహుమతి లాంటిది. ఇది ఎటువంటి ఖర్చు లేకుండా మిమ్మల్ని అంతర్గతంగా ఆరోగ్యంగా చేస్తుంది.

## పోషకాలు వీటిలో ఫుల్ ఉంటాయి..!



బాదంలో శరీరానికి అవసరమైన అనేక పోషకాలు ఉంటాయి. వీటిని రాత్రి నానబెట్టి ఉదయం తినడం వల్ల ఆరోగ్యానికి అనేక రకాల లాభాలు కలుగుతాయి. జీర్ణం, గుండె ఆరోగ్యం, మెదడు పనితీరు, బరువు నియంత్రణ, నిద్ర సమస్యలు వంటి వాటికి బాదం ఎంతో సహాయపడుతుంది. బాదం గింజలు ఆరోగ్యానికి చాలా మంచివి. అయితే వీటిని నానబెట్టి తింటే ఇంకా ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పరగడుపున తింటే శరీరానికి ఎన్నో పోషకాలు అందుతాయి. రోజూ ఇలా చేయడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుంది.

రాత్రి పడుకునే ముందు బాదం గింజలను నీటిలో నానబెట్టాలి. ఉదయం వాటిని నీటిలోంచి తీసి వాటిపై ఉన్న పొట్టును తీసేసి తినాలి. ఇలా తింటే బాదంలో ఉన్న పోషకాలు శరీరానికి సులభంగా అందుతాయి. నానబెట్టిన బాదంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి వాటి నుంచి ఉపశమనం కలిగించి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి బాదం మంచి ఆప్షన్. ఇందులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు ఆకలిని నియంత్రించి ఎక్కువగా తినకుండా ఆపుతాయి. తక్కువ కేలరీలు ఉన్నా ఎక్కువ పోషణను అందించే బాదం శరీరాన్ని ఉత్సాహంగా ఉంచుతుంది. బాదంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను కాపాడటంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించి మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతాయి. దీని వల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. ప్రతిరోజూ ఉదయాన్నే పరగడుపున బాదం తినడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది.

బాదంలో ఉండే విటమిన్ E, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ మెదడు కణాల ఎదుగుదలకు సహాయపడతాయి. విద్యార్థులు తరచుగా దీన్ని తీసుకుంటే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. బాదంలో ఉండే మెగ్నీషియం అనే ఖనిజం నరాలను ప్రశాంతంగా ఉంచి మంచి నిద్ర పట్టడానికి సహాయపడుతుంది. నిద్రలేమితో బాధపడే వారు దీన్ని తినడం వల్ల నిద్రలో మార్పును గమనించవచ్చు. రోజూ కొన్ని బాదం లను నానబెట్టి తినే అలవాటు చేసుకోవడం వల్ల ఎన్నో శారీరక, మానసిక ప్రయోజనాలు పొందవచ్చు.

## క్యాన్సర్, ఊబకాయంకి దివ్యౌషధం..



ఆరోగ్యానికి వేలు చేసే కూరగాయలలో చయోటే అదేనండీ సీమ వంకాయ ఒకటి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. బాటిల్ గోర్డ్ లేదా సోరకాయ జాతికి చెందిన ఈ కూరగాయ..

పోషకాలకు మూలం. ఇది ఊబకాయం, ప్రాణాంతక క్యాన్సర్‌లను నివారించడంలో బలేగా సహాయపడుతుంది.

ప్రతిరోజూ మనం వంట కోసం వివిధ రకాల కూరగాయలను ఉపయోగిస్తుంటాం.. అవి నాలుకకు రుచికరంగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంటాయి. అలాంటి కూరగాయలలో చయోటే అదేనండీ సీమ వంకాయ ఒకటి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.

బాటిల్ గోర్డ్ లేదా సోరకాయ జాతికి చెందిన ఈ కూరగాయ.. పోషకాలకు మూలం. ఇది ఊబకాయం, ప్రాణాంతక క్యాన్సర్‌లను నివారించడంలో బలేగా సహాయపడుతుంది. సీమ వంకాయలలో ఫైటోకెమికల్స్ అధికంగా ఉంటాయి. ఇవి రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే ఇందులో ఉండే మైరిసెటిన్ కొలెస్ట్రాల్, వాపు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. సీమ వంకాయ లోప, బయటి తొక్కలో క్యాన్సర్‌ను నివారించగల యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది చర్మ క్యాన్సర్‌ను నివారించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. సీమ వంకాయకు కాలేయంలో అనవసరమైన కొవ్వు పేరుకుపోకుండా నిరోధించే సామర్థ్యం ఉంది. గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఇది మంచి ఆహారం. ఎందుకంటే దీనిలోని B9 ప్రోటీన్ పిండం అభివృద్ధికి, ముఖ్యంగా మెదడు, వెన్నుపాము అభివృద్ధికి సహాయపడుతుంది. ఇది అకాల జనన అవకాశాలను తగ్గిస్తుంది. అధ్యయనాల ప్రకారం సీమ వంకాయలో లుకేమియా, గర్భాశయ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్ కణాల పెరుగుదలను నెమ్మదింపజేసే ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. వంకాయలోని యాంటీఆక్సిడెంట్లు మరియు పోషకాలు కణాల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి. ఇది శరీరం యొక్క వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుందని అనేక అధ్యయనాలు చూపించాయి.

అలాగే, ఈ వంకాయ వాపుకు దివ్యౌషధం. విటమిన్ సి సమృద్ధిగా ఉండే ఈ కూరగాయ వర్షాకాలం, శీతాకాలంలో సాధారణంగా కనిపించే వివిధ బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి భలేగా సహాయపడుతుంది.

## కంటి నిండా నిద్ర పట్టట్లేదా..?



నిద్రలేమి సమస్య ఈ రోజుల్లో చాలా మందిని వేధిస్తోంది. సరిపడా నిద్ర లేకపోతే ఆరోగ్యంపై చాలా చెడు ప్రభావాలు పడతాయి. ఈ నిద్రలేమికి ప్రధాన కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకుని, ఒకే సమయానికి లేవడం శరీరానికి చాలా మంచిది. కానీ ఈ సమయాలను తరచూ మార్చడం వల్ల శరీరం గందరగోళానికి గురై నిద్ర పట్టకపోవచ్చు. అందుకే ఒకే సమయానికి నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. చాలా మంది పడుకునే ముందు ఫోన్ ను ఎక్కువగా చూస్తుంటారు. ఇది మెదడును నిద్ర మోడ్ లోకి వెళ్లనివ్వదు. మొబైల్ స్క్రీన్ నుండి వచ్చే నీలి రంగు కాంతి నిద్రకు సహాయపడే హార్మోన్ల ఉత్పత్తిని తగ్గిస్తుంది. కాబట్టి పడుకునే ముందు కనీసం ఒక గంట పాటు మొబైల్ కు దూరంగా ఉండటం మంచిది. రాత్రిపూట కాఫీ, టీ వంటి కెఫిన్ ఉన్న డ్రింక్ లు తాగడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. కెఫిన్ మెదడును చురుకుగా ఉంచి నిద్రను దూరం చేస్తుంది. అందుకే సాయంత్రం తర్వాత ఈ డ్రింక్ లను తగ్గించుకోవడం మంచిది. రాత్రి సమయంలో ఎక్కువగా తింటే అజీర్తి సమస్యలు వస్తాయి. ఇది నిద్రకు భంగం కలిగిస్తుంది.

నిద్రపోవడానికి కనీసం రెండు గంటల ముందు తేలికపాటి భోజనం చేయడం ఉత్తమం. రోజూ కొంత సమయం వ్యాయామానికి కేటాయించడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. వ్యాయామం ఒత్తిడిని తగ్గించి మంచి నిద్ర పట్టడానికి సహాయపడుతుంది. వాకింగ్, యోగా, స్విమ్మింగ్ వంటివి మనసుకు, శరీరానికి విశ్రాంతినిస్తాయి. పగటిపూట ఎక్కువ గంటలు నిద్రపోతే రాత్రిపూట నిద్ర పట్టదు. మధ్యాహ్నం కాసేపు విశ్రాంతి తీసుకోవాలనుకుంటే, 15 నుండి 20 నిమిషాలకు మించి నిద్రపోవద్దు. సాయంత్రం 3 గంటల తర్వాత పడుకోవడం మంచిది కాదు. ప్రస్తుత బిజీ లైఫ్‌లో పని ఒత్తిడి, వ్యక్తిగత ఒత్తిడి నిద్రను దెబ్బతీస్తున్నాయి. ఒత్తిడిని తగ్గించుకోవడానికి మెదడుకు విశ్రాంతినిచ్చే పనులు చేయాలి. ధ్యానం, యోగా, పాటలు వినడం, పుస్తకాలు చదవడం వంటివి మనసుకు ప్రశాంతతను ఇస్తాయి. నిద్రపోయే గది చాలా చల్లగా గానీ, చాలా వేడిగా గానీ ఉండకూడదు. గాలి బాగా వచ్చేలా చూసుకోవాలి. అలాగే పడుకునే మంచం కూడా సౌకర్యవంతంగా ఉండాలి. ఇవి నిద్రకు ఆటంకం లేకుండా చేస్తాయి.

మద్యం సేవించడం, పొగ త్రాగడం, జంక్ ఫుడ్ తినడం వంటి అలవాట్లు నిద్రను దెబ్బతీస్తాయి. వీటిని తగ్గించి తాజా పండ్లు, కూరగాయలు, తేలికపాటి రాత్రి భోజనం వంటి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. నిద్రలేమిని చిన్న సమస్యగా తీసిపారేయకూడదు. ఇది ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ఈ చిన్న చిన్న కారణాలను గుర్తించి వాటిని సరిచేసుకుంటే మళ్లీ చక్కటి నిద్రను పొందవచ్చు.

## వారానికి రెండుసార్లు ఇలా చేయండి..



శరీరంపై వచ్చే మొటిమలు చాలా మందికి ఇబ్బంది కలిగించే సాధారణ సమస్య. ఇవి కేవలం ముఖంపైనే కాకుండా.. వీపు, భుజాలు, ఛాతీ భాగంలో కూడా వస్తుంటాయి. చెమట, మురికి, హార్మోన్లలో మార్పులు వంటివి వీటికి కారణం కావచ్చు. అయితే కొన్ని అలవాట్లను పాటిస్తే ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. చర్మాన్ని శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా వేసవిలో చెమట ఎక్కువగా పట్టి బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి ఉదయం బయటికి వెళ్లే ముందు.. రాత్రి పడుకునే ముందు

పూర్తిగా చెమట లేకుండా స్నానం చేయడం మంచిది. స్నానానికి మెత్తని బాడీ వాష్ లేదా హెర్బల్ క్లీన్సర్ వాడండి. వారానికి రెండు, మూడు సార్లు బాడీ స్క్రబ్ వాడటం వల్ల చర్మంపై పేరుకుపోయే మృతకణాలు తొలగిపోతాయి. దీనివల్ల చర్మ రంధ్రాలు శుభ్రంగా ఉంటాయి. సహజ పదార్థాలతో తయారైన స్క్రబ్ లను వాడితే చర్మానికి ఎలాంటి హాని ఉండదు.

చర్మానికి గాలి తగిలేలా ఉండే దుస్తులు ధరించడం మొటిమల నివారణకు చాలా అవసరం. నైలాన్ లేదా పాలిస్టర్ లాంటి సింథటిక్ బట్టల్లో చెమట చిక్కుకుని చర్మాన్ని పాడుచేస్తుంది. అందుకే కాటన్ లాంటి సహజమైన బట్టలు వేసుకుంటే చర్మానికి గాలి బాగా ఆడుతుంది. వ్యాయామం చేశాక వెంటనే స్నానం చేయడం చాలా ముఖ్యం. వ్యాయామం వల్ల వచ్చే చెమట ఎక్కువసేపు శరీరంపై ఉంటే బ్యాక్టీరియా పెరిగే ప్రమాదం ఉంటుంది. కాబట్టి జిమ్ తర్వాత వెంటనే చర్మాన్ని శుభ్రం చేసుకోవడం అలవాటు చేసుకోండి. మొటిమలను తాకడం వల్ల వాటి చుట్టూ ఉన్న బ్యాక్టీరియా మరింత పెరుగుతుంది. మొటిమలను గిల్లితే చర్మంపై గాయాలు, మచ్చలు ఏర్పడతాయి. కాబట్టి మొటిమలను తాకకుండా ఉండటం వల్ల సమస్య మరింత తీవ్రం కాకుండా నివారించవచ్చు. రోజంతా ఎక్కువగా నీరు తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు బయటికి వెళ్లిపోతాయి. ఇది చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది. రోజుకు కనీసం రెండు నుండి మూడు లీటర్ల నీరు తాగడం వల్ల చర్మం సహజంగా మెరిసిపోతుంది. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విటమిన్లు, మినరల్స్ ఉన్న ఆహారాన్ని రోజూ తినండి.


## రాత్రి పూట వెల్లుల్లి తింటే..?



వెల్లుల్లి ఒక అద్భుతమైన ఔషధ గుణాలు కలిగిన పదార్థం. రాత్రి పడుకునే ముందు పచ్చి వెల్లుల్లిని తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇది ఒత్తిడిని తగ్గించడంతో పాటు నిద్రను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యం, షుగర్, కొలెస్ట్రాల్, బరువు నియంత్రణలోనూ సహాయపడుతుంది. వెల్లుల్లిని రాత్రి పడుకునే ముందు తింటే మన శరీరానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. వెల్లుల్లిలో ఉండే సహజ గుణాలు శరీరాన్ని శుభ్రం చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పచ్చి వెల్లుల్లి మన శరీరాన్ని, మనసును రిలాక్స్ చేస్తుంది. ఒత్తిడిని తగ్గించి నిద్ర సమస్యలను దూరం చేస్తుంది. మెదడు నాడీ వ్యవస్థపై మంచి ప్రభావం చూపి గాఢమైన నిద్ర పట్టేలా చేస్తుంది. నిద్రలేమితో బాధపడే వారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. వెల్లుల్లి శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది. షుగర్ ఉన్నవారికి ఇది సహజ ఔషధంలా పని చేస్తుంది. రోజూ తగిన మోతాదులో తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. పచ్చి వెల్లుల్లి తినడం వల్ల అధిక కొలెస్ట్రాల్ సమస్య తగ్గుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి శరీరానికి అవసరమైన మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. దీనివల్ల గుండె జబ్బుల నుంచి రక్షణ లభిస్తుంది. వెల్లుల్లిలో యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని రోగాల నుంచి కాపాడతాయి. తరచుగా జలుబు, దగ్గు, జ్వరం వచ్చే వారికి ఇది ఒక రక్షణ కవచంలా పని చేస్తుంది. పచ్చి వెల్లుల్లి శరీరంలోని కొవ్వును వేగంగా కరిగించడానికి సహాయపడుతుంది. ఇది మెటబాలిజంను పెంచి బరువు తగ్గాలనుకునే వారికి ఉపయోగపడుతుంది. ఆకలిని నియంత్రించడం వల్ల ఎక్కువగా తినే అలవాటు తగ్గుతుంది. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. ఇది పూర్తిగా సహజమైన పద్ధతి. అయితే ఏవైనా అనూహ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే నిపుణుల సలహా తీసుకోవాలి.



# సినిమా





## గరుడన్ తెలుగు రీమేకే 'భైరవం' ఏ ఓటీటీలో ఉందంటే

'భైరవం' సినిమా మే 30న విడుదల కానుంది. ఇప్పుడు ఈ సినిమా పరిస్థితి ఎలా ఉందంటే ముందు నుయ్యి.. వెనుక గొయ్యిలా ఉంది. ఈ సినిమా ఓరిజినల్ కాపీ అమెజాన్ ప్రైమ్‌లో ట్రెండ్ అవుతుంది. అలాంటప్పుడు రీమేక్ భైరవం కోసం జనాలు థియేటర్‌కు వస్తారా అనే సందేహాలు వస్తున్నాయి. మరోవైపు ఈ సినిమా దర్శకుడు విజయ్ కనకమేడల నోటిదురుసు వల్ల బాయ్‌కాట్ భైరవం అనే హ్యాష్‌ట్యాగ్ నెట్టింట వైరల్ అవుతుంది. ఒకవైపు వైఎస్సార్‌సీపీ ఫ్యాన్స్..మరోవైపు మెగా అభిమానులు భైరవం సినిమా చూడొద్దని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున్న ప్రచారం చేస్తున్నారు. తమిళ సినిమా 'గరుడన్'కు రీమేక్‌గా 'భైరవం' సినిమాను విజయ్ కనకమేడల తెరకెక్కించాడు. గతేడాదిలో తమిళ్‌లో మాత్రమే విడుదలైన గరుడన్ భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమా అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతుంది.తమిళ నటుడు సూరి లీడ్ రోల్లో నటించగా అతని స్నేహితులుగా శశికుమార్, ఉన్నిముకుందన్ కీలకపాత్రలు పోషించారు. ఈ రూరల్ యాక్షన్ డ్రామాను ఆర్ఎస్ దురైసెంథిల్ కుమార్ డైరెక్ట్ చేశాడు. రూ. 20 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిస్తే.. రూ. 50 కోట్లకు పైగానే కలెక్షన్స్ సాధించింది. వెట్రిమారన్ కథ అందించాడు. భైరవంలో కూడా ముగ్గురు హీరోలు బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ నటించారు. గరుడన్ కథ నచ్చే తెలుగు ప్రేక్షకులకు కూడా చూపించాలని భైరవం తీస్తున్నట్లు దర్శకుడు విజయ్ కనకమేడల ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు. అయితే, మాతృకతో పోలిస్తే మన ప్రేక్షకులకు నచ్చేలా అవసరమైన మార్పులు చేసి ఈ సినిమాను తెరకెక్కించామన్నారు. ఒరిజినల్ వర్షన్ చూసిన వాళ్లకి కూడా కొత్త అనుభూతిని అందించేలా ఈ కథలో మార్పులు చేసినట్లు ఆయన అన్నారు.

## రెండు వారాల్లో ప్రభాస్ 'ది రాజాసాబ్' టీజర్

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు సమాచారం. అయితే ఈ మూవీ నుంచి తాజాగా ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరో రెండు వారాల్లో రాజాసాబ్ టీజర్ రాబోతుందని బేబి నిర్మాత ఎస్‌కేఎన్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఒక మూవీ ఈవెంట్‌లో ఆయన వెల్లడించారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు.









## పవన్ ఎఫెక్ట్.. త్రివిక్రమ్‌తో చరణ్ మూవీ.. సుక్కు సినిమాకి బ్రేక్!

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వచ్చిన 'గుంటూరు కారం' (2024) సినిమా విడుదలై ఏడాదిన్నర దాటినప్పటికీ, ఆయన తదుపరి చిత్రంపై స్పష్టత లేకపోవడం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. మొదట్లో అల్లు అర్జున్‌తో పాన్-ఇండియా చిత్రం కోసం ప్రణాళికలు సిద్ధం చేసినప్పటికీ, అది వర్కౌట్ కాలేదు. ప్రస్తుతం అల్లు అర్జున్.. తమిళ దర్శకుడు అట్లీతో ఓ చిత్రంలో నటిస్తున్నాడు. ఈ ప్రాజెక్టు 2026 వరకు పూర్తయ్యే అవకాశం లేకపోవడంతో, త్రివిక్రమ్ సినిమా తాత్కాలికంగా వాయిదా పడినట్లు మొన్నటిదాక ప్రచారం జరిగింది. ఇప్పుడు మొత్తానికి ఈ చిత్రం ఉండకపోవచ్చని టాలీవుడ్‌లో టాక్ నడుస్తోంది. బన్నీ ప్రాజెక్ట్‌ని పక్కకు పెట్టి రామ్ చరణ్‌తో పాన్ ఇండియా సినిమా చేసేందుకు త్రివిక్రమ్ రెడీ అవుతున్నాడట.

**వెంకీ చిత్రం తర్వాత...**

బన్నీ సినిమా వాయిదా పడడంతో త్రివిక్రమ్ ఈ గ్యాప్‌లో విక్టరీ వెంకటేశ్‌తో ఓ కామెడీ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కించేందుకు రెడీ అయ్యాడట. ఈ చిత్రం కథా చర్చలు పూర్తయి, మరికొద్ది రోజుల్లో సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉందని సమాచారం. ఇది పూర్తయిన తర్వాత బన్నీతో సినిమా చేస్తాడని మొన్నటి దాకా ప్రచారం జరిగింది. కానీ అది కూడా జరిగేలా లేదు. త్రివిక్రమ్ ఆ ప్రాజెక్టుని పూర్తిగా పక్కకు పెట్టేసి.. రామ్ చరణ్‌తో సినిమా చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడు. పవన్ కళ్యాణ్ చొరవతో రామ్ చరణ్ కోసం త్రివిక్రమ్ ఓ క్రేజీ కథను రెడీ చేశాడట. ఇటీవల ఈ కథను చరణ్‌కు చెప్పి ఒప్పించారట. ఈ చిత్రానికి త్రివిక్రమ్ సన్నిహితుడైన పవన్ కల్యాణ్ నిర్మాతగా వ్యవహరించబోతున్నట్లు సమాచారం. పెద్ది చిత్రం పూర్తయిన వెంటనే చరణ్ త్రివిక్రమ్ సినిమాని సెట్స్‌పైకి వెళ్తుందని టాలీవుడ్‌లో టాక్ నడుస్తోంది. వాస్తవానికి పెద్ది తర్వాత చరణ్ .. సుకుమార్‌తో సినిమా చేయాల్సింది. ఇటీవల సుకుమార్ కూడా తన తదుపరి సినిమా చరణ్‌తోనే అని ప్రకటించాడు. కానీ పవన్ కల్యాణ్ కారణంగా చరణ్.. సుక్కు ప్రాజెక్టుని పక్కకు పెట్టి..త్రివిక్రమ్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. ఈ చిత్రం తర్వాత సుకుమార్‌తో సినిమా చేయాలని భావిస్తున్నాడట. మరి సుక్కు అంతకాలం వెయిట్ చేస్తాడా లేదా మధ్యలో మరో హీరోని చూస్కొని సినిమా చేస్తాడా అనేది తెలియాల్సింది.

## విక్రమ్ సరసన క్రేజీ హీరోయిన్‌కు ఛాన్స్.. హిట్ కాంబినేషన్

చిత్రపరిశ్రమలో వైవిధ్య భరిత కథాచిత్రాలకు కేరాఫ్ చియాన్ విక్రమ్. ఈయన తాను నటించే ప్రతి చిత్రంలోనూ కొత్తగా కనిపించడానికి ప్రయత్నిస్తుంటారు. అలా ఇటీవల తంగలాన్, వీర ధీర సూరన్ చిత్రాల్లో నటించి తన ప్రత్యేకతను చాటుకున్నారు. కాగా తాజాగా విక్రమ్ తన 63వ చిత్రంలో నటించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రానికి మడోనా అశ్విన్ కథ, దర్శకత్వం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇంతకుముందు మండేలా, మావీరన్ వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలకు దర్శకత్వం వహించారన్నది గమనార్హం. కాగా ఈ క్రేజీ చిత్రాన్ని శాంతి పిక్చర్స్ సంస్థ నిర్మించనుంది. ఈ సంస్థ ఇంతకుముందు శివకార్తికేయన్ కథానాయకుడిగా మావీరన్ వంటి విజయవంతమైన చిత్రాన్ని నిర్మించిందన్నది గమనార్హం. కాగా తాజాగా విక్రమ్ హీరోగా నిర్మించే చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అయితే ఇందులో విక్రమ్ సరసన నటించే హీరోయిన్ ఎవరన్నది ఆసక్తిగా మారింది. ఇప్పటికే నటి ప్రియాంక మోహన్, అలాగే శ్రీనిధిశెట్టిలలో ఒకరు నటింపజేసే ప్రయత్నాలు జరిగినట్లు సమాచారం. కాగా తాజాగా లక్కీ కథానాయకి మీనాక్షి చౌదరిని నటింపజేయడానికి చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ కన్నడ బ్యూటీ ఇటీవల తెలుగు, తమిళ భాషల్లో మంచి రేసింగ్‌లో ఉన్నారు. ఈమె ఇంతకు ముందు తమిళ్, తెలుగు భాషల్లో దుల్కర్ సల్మాన్‌కు జంటగా నటించిన లక్కీ భాస్కర్ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. అలాగే వెంకటేష్ సరసన నటించిన తెలుగు చిత్రం సంక్రాంతికి వస్తున్నాం కూడా సూపర్ హిట్ అయింది. దీంతో ప్రస్తుతం ఈమె క్రేజీ కథానాయకిగా వెలుగొందుతున్నారు. కాగా మరోసారి తమిళంలో విక్రమ్‌తో జత కట్టడానికి రెడీ అవుతారా? అన్నది వేచి చూడాలి.

## బిజినెస్

### లాభాల్లో ట్రేడవుతున్న దేశీయ స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల నడుమ మదుపర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. దీంతో ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు ప్రధాన షేర్లలో కొనుగోళ్ల అండతో ప్రస్తుతం లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఉదయం 9 గంటల 27 నిముషాల సమయంలో సెన్సెక్స్ 235 పాయింట్ల లాభంతో 81,251 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 114 పాయింట్ల లాభంతో 24,728 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్‌లోని 30 షేర్లలో ఎటర్నల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటీసీ, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ లాంటి షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. సన్ ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా (ఎంఅండ్ఎం), టైటాన్ షేర్లు నష్టాల్లో కదలాడుతున్నాయి.

### నికర ఎఫ్‌డిఐల్లో 96 శాతం పతనం




విదేశీ పెట్టుబడులకు భారత్ ఆశజనకంగా కానరావడం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థలో బలహీనతలు డిమాండ్‌ను సన్నగిల్లేలా చేస్తోంది. ఈ నేపథ్యంలోనే గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25)లో నికర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఏకంగా 96 శాతం పతనమై 353 మిలియన్ డాలర్లకు పడిపోయాయని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వెల్లడించింది. విదేశీ కంపెనీల ఇక్కడి పెట్టుబడుల నుంచి భారత కంపెనీలకు చెందిన విదేశాల్లోని పెట్టుబడులను తీసేస్తే.. మిగిలేది నికర ఎఫ్‌డిఐలుగా పరిగణిస్తారు. కరోనా కాలం 2020-21లోనూ ఏకంగా 44 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. తదుపరి ఏడాది 38.6 బిలియన్లు, 2022-23లో 28 బిలియన్ డాలర్లు, 2023-24లో 10.1 బిలియన్లుగా చివరగా 2024-25లో కేవలం 0.4 బిలియన్లు (353 మిలియన్లు) ఎఫ్‌డిఐలు నమోదయ్యాయి. 2024-25లో స్థూల పెట్టుబడులు 81 బిలియన్లుగా, ఇంతక్రితం ఏడాది 71.3 బిలియన్లుగా, 2022-23లో 71.4 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. అత్యధిక పెట్టుబడులు సింగపూర్, అమెరికా, యుఎఇ, మారిషాస్, నెథర్లాండ్ దేశాల నుంచి అధిక ఎఫ్‌డిఐలు వచ్చాయి. 2024-25లో భారత కంపెనీలు విదేశాల్లో 29.2 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాయి. ఇంతక్రితం ఏడాది పెట్టుబడులతో పోల్చితే 75 శాతం పెరుగుదల నమోదయ్యింది.

## గోల్డ్ లవర్స్ ఇక కొనేసేయండి..

# బంగారం ధర తగ్గిందోచ్?

గోల్డ్ ధరలు భారీగా పెరుగుతూపోగా.. నిన్న అనగా బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. మరి హైదరాబాద్‌లో ఇవాల్టి బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.. ఆ ధరలు ఇప్పుడు ఈ స్టోరీలో ఇప్పుడు తెలుసుకుందామా. గోల్డ్ లవర్స్ ఇది వినండి.. గత కొద్దిరోజులుగా బంగారం ధరలు దోబూచులాడుతున్నాయ్. కొద్దిరోజులు బంగారం ధరలు భారీగా పెరుగుతూపోతుంటే.. మరికొద్ది రోజులు తగ్గుముఖం పడుతున్నాయి. వరుసగా రెండు రోజులు రూ. 2650 మేరకు స్వచ్ఛమైన బంగారం ధర.. గురువారం స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 350 మేరకు తగ్గితే.. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 380 మేరకు తగ్గింది. అటు వెండి ధరలు కూడా బంగారం బాటలోనే పయణిస్తున్నాయి. సిల్వర్ రేట్లు భారీగా తగ్గాయి. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 97,530గా ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 89,400గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 89,400గా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 97,530గా ఉంది. అటు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 97,530గా ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 89,400గా ఉంది.



బంగారం బాటలోనే వెండి ధరలు భారీగా తగ్గాయి. గత రెండు రోజులుగా సుమారు రూ. 4 వేల మేరకు పెరిగిన వెండి ధర.. నిన్న(గురువారం) రూ. 1000 మేరకు తగ్గింది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా నగరాల్లో కేజీ వెండి ధర రూ. లక్ష ఉండగా.. చెన్నై, హైదరబాద్, కేరళ, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి రూ. 1,11,000గా ఉంది.

# సరికొత్త రికార్డు స్థాయికి బిట్‌కాయిన్ ధర

బిట్‌కాయిన్ సరికొత్త రికార్డ్ బ్రేక్ చేసింది. జనవరి 2025 తర్వాత మరోసారి ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంది. ఈ క్రమంలో మే 22, 2025న ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ 2 శాతం పెరిగిపోయి సరికొత్త గరిష్టానికి చేరింది. ఈ వారం బిట్‌కాయిన్ సరికొత్త సృష్టించింది. ఈ క్రమంలో బిట్‌కాయిన్ ధర మొదటిసారిగా వి110, 000 (రూ.91 లక్షలకు పైగా) స్థాయికి చేరుకుంది. ఆసియా మార్కెట్లలో గురువారం ఉదయం ట్రేడింగ్ సమయంలో బిట్‌కాయిన్ 2.2% వరకు పెరిగి రికార్డ్ స్థాయిని తాకింది. అమెరికాలో స్టేబుల్‌కాయిన్ బిల్లు గురించి అంచనాలు పెరిగిన నేపథ్యంలో ఈ బూమ్ వచ్చింది. ఇది క్రిప్టోకరెన్సీకి కొత్త నియమాలను సృష్టిస్తుందని నమ్ముతున్నారు. ఎక్స్ఛేంజ్‌లో వ్యాపారులు కొనుగోలు చేసిన కాల్ ఆప్షన్‌లలో, అత్యధిక ఓపెన్ ఇంటరెస్ట్ %వి110,000, వి120,000, వి%300,000 స్థాయిలో ఉన్నాయి. ఈ ఎంపికలన్నీ జూన్ 27తో ముగిసిపోతాయి. ఈ క్రమంలో బిట్‌కాయిన్ మరింత పెరుగుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. మైఖేల్ సాయిలర్‌తో అనుబంధించబడిన స్ట్రాటజీ అనే కంపెనీ ఇప్పటివరకు %వి%50 బిలియన్ల (రూ.4 లక్షల కోట్లకు పైగా) విలువైన బిట్‌కాయిన్‌లను కొనుగోలు చేసింది. ఇది కాకుండా, కన్వర్టిబుల్ బాండ్లు, ప్రిఫర్డ్ స్టాక్స్ వంటి అనేక కొత్త టెక్ కంపెనీలు కూడా వివిధ మార్గాల్లో బిట్‌కాయిన్‌లను సేకరిస్తున్నాయి. కాంటర్ ఫిట్జ్‌గెరాల్డ్ యూనిట్ అయిన టెథర్ హెూల్డింగ్స్, సాఫ్ట్‌బ్యాంక్ గ్రూప్ కలిసి ట్వంటీ వన్ క్యాపిటల్ ఇంక్ అనే కొత్త కంపెనీని ఏర్పాటు చేశాయి. ఇవి బిట్‌కాయిన్ ట్రెజరీపై పని చేస్తాయి. దీంతో పాటు, వివేక్ రామస్వామి కంపెనీ స్ట్రైవ్ ఎంటర్‌ప్రైజెస్ కూడా నాస్‌డాక్ అసెట్ ఎంటిటీస్ ఇంక్‌లో జాబితా చేయబడింది. ఈ క్రమంలో జనవరి, ఏప్రిల్ మధ్య జరిగిన బిట్‌కాయిన్ మునుపటి క్షీణతను తాకిందని ×+ విశ్లేషకుడు టోనీ సైకామోర్ అన్నారు. నిజానికి అది ఒక దిద్దుబాటని, మాంద్యం కాదని అన్నారు. కానీ ఇప్పుడు బిట్‌కాయిన్ వి110,000పైన నిలదొక్కుకుంటే, తదుపరి లక్ష్యం వి 125,000 చేరుకుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బిట్‌కాయిన్ ధరలలో నిరంతర పెరుగుదల స్టేబుల్‌కాయిన్ చట్టంపై అంచనాలు, పెద్ద కంపెనీల నుంచి క్రిప్టో మార్కెట్ ఆసక్తి మరోసారి బుల్లిష్ మోడ్‌లోకి తీసుకొచ్చింది. ఈ క్రమంలో రాబోయే వారాల్లో బిట్‌కాయిన్ ధరలు మరింత పెరుగుతాయని ఆయా వర్గాలు భావిస్తున్నాయి.



## స్పోర్ట్స్

## ఇంగ్లండ్ బ్యాటర్ల సెంచరీల మోత..

# ఏకంగా 565 పరుగులు

సొంత గడ్డపై టీమిండియాతో టెస్టు సిరీస్‌కు ముందు ఇంగ్లండ్ క్రికెట్ జట్టుకు అదిరిపోయే ప్రాక్టీస్ లభించింది. నాటింగ్‌హామ్ వేదికగా జింబాబ్వేతో జరుగుతున్న ఏకైక టెస్టులో ఇంగ్లండ్ బ్యాటర్లు దంచి కొట్టారు. ఇంగ్లండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ సాధించింది. 498/3 ఓవర్ నైట్‌స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్.. తమ మొదటి ఇన్నింగ్స్‌ను 565/6 వద్ద డిక్లేర్ చేసింది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు జాక్ క్రాలీ (171 బంతుల్లో 124బీ 14 ఫోర్లు), బెన్ డకెట్ (134 బంతుల్లో 140బీ 20 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఒలీ పోప్ (163 బంతుల్లో 171, 24 ఫోర్లు, 2 సిక్స్‌లు) భారీ శతకాలతో కదం తొక్కగా... హ్యారీ బ్రూక్(58), రూట్(34) పరుగులతో రాణించారు. జింబాబ్వే బౌలర్లలో ముజారబానీ మూడు వికెట్లు పడగొట్టగా.. చవింగా, మాధవీరే, రజా తలా వికెట్ సాధించారు .కాగా ఇంగ్లండ్ జట్టు తొలి రోజే రికార్డు స్థాయిలో 88 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 498 పరుగులు చేసింది. టెస్టు క్రికెట్‌లో తొలి రోజు నమోదైన రెండో అత్యధిక స్కోరు ఇదే కావడం గమనార్హం. అంతకుముందు 2022లో పాకిస్తాన్‌పై ఇంగ్లండ్ తొలి రోజు 506/4 పరుగులు చేసింది. మరో 9 పరుగులు చేసుంటే ఇంగ్లీష్ జట్టు తమ రికార్డును తామే బ్రేక్ చేసేది.





ఇంగ్లండ్: జాక్ క్రాలే, బెన్ డకెట్, జో రూట్, ఓల్లీ పోప్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జామీ స్మిత్ (వికెట్ కీపర్), గస్ అట్కిన్సన్, సామ్యూల్ జేమ్స్ కుక్, జోష్ టంగ్, షోయబ్ బషీర్ జింబాబ్వే: బెన్ కర్రాన్, బ్రియాన్ బెన్నెట్, క్రెయిగ్ ఎర్విన్ (కెప్టెన్), సీన్ విలియమ్స్, సికందర్ రజా, వెస్లీ మాధేవెరే, తఫాద్వా త్సిగా (వికెట్ కీపర్), రిచర్డ్ నగరవ, బ్లెస్సింగ్ ముజారబానీ, తనకా చివంగ, విక్టర్ న్యౌచి

# ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్.. భారత స్టార్ పేసర్ ఔట్?

ఇంగ్లండ్, భారత్ మధ్య జరిగే ఐదు టెస్టుల సిరీస్‌కు ముందే టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు భారత్ స్టార్ పేసర్ మహమ్మద్ షమీ దూరమయ్యే అవకాశాలు ఉన్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. టెస్టు మ్యాచ్‌లో షమీ సుదీర్ఘ స్పెల్స్ వేయలేదని బీసీసీఐ వైద్యబృందం చెప్పినట్లు తెలుస్తోంది. బీసీసీఐ అధికారి ఒకరు.. షమీ ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ తరఫున నాలుగు ఓవర్లు వేశాడు. షమీ ఒక రోజులో పది ఓవర్ల కంటే ఎక్కువ ఓవర్లు వేస్తాడా.. అన్న విషయం బోర్డుకు, సెలెక్టర్లకు తెలియదు. ఇంగ్లండ్‌లో టెస్టుల్లో పేసర్లు ఎక్కువ స్పెల్స్ వేసే అవసరం ఉండొచ్చు. అక్కడి పిచ్‌లు ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా ఉంటాయి. ఎక్కువగా పేసర్లే వికెట్లు తీస్తారు. అందుకే మేం ఎలాంటి ఛాన్స్‌లు తీసుకోలేం అని నేషనల్ మీడియాకు చెప్పుకొచ్చారు. మరోవైపు.. ఇంగ్లండ్ సిరీస్‌కు మరో 20 రోజులే సమయంలో షమీపై వైద్యబృందం కూడా ఓ ప్రకటన చేసినట్టు తెలుస్తోంది. షమీ టెస్టుల్లో సుదీర్ఘ స్పెల్స్ వేయలేదని బీసీసీఐ వైద్యబృందం యాజమాన్యానికి చెప్పినట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయి. అతడిని జట్టులోకి తీసుకుంటే.. ఐదు టెస్టులూ ఆడే అవకాశాలు చాలా తక్కువని ఆ కథనాల్లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఒకవేళ షమీని టెస్టు సిరీస్‌కు ఎంపిక చేయకపోతే అతడి స్థానంలో అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం లభించవచ్చు. షమీ టెస్టుల్లో చివరిసారిగా ఓవల్‌లో ఆస్ట్రేలియాపై 2023 %ఔజ ఖీఅఖుశ్రీ%లో ఆడిన సంగతి తెలిసిందే.



## పుజారా ఆల్‌టైమ్ భారత జట్టు ఇదే.. రోహిత్, పంత్‌కు నో ఛాన్స్?



భారత టెస్టు క్రికెట్ హిస్టరీలో వెటరన్ ఆటగాడు చతేశ్వర్ పుజారా తనకంటూ ప్రత్యేక పేజీని లిఖించుకున్నాడు. తన అద్భుత బ్యాటింగ్‌తో టీమిండియా నయా వాల్‌గా పేరు గాంచాడు. అయితే ఫామ్ లేమితో సతమతవుతున్న పుజారా కొంత కాలంగా భారత జట్టుకు దూరంగా ఉటున్నాడు. ఈ మధ్య కాలంలో కామెంటేటర్‌గా కూడా పుజారా అవతారమెత్తాడు. ఇప్పటికీ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో కొనసాగుతున్న ఈ సౌరాష్ట్ర ఆటగాడు.. భారత సెలక్టర్ల నుంచి పిలుపు వస్తే రీ ఎంట్రీకి సిద్ధంగా ఉన్నాడు. ఇక ఇది ఇలా ఉండగా.. తాజాగా స్పోర్ట్స్ తక్ పాడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పుజారా తన ఆల్ టైమ్ ఇండియా టెస్ట్ ఎలెవన్‌ను ఎంచుకున్నాడు. చతేశ్వర్ తన ఎంచుకున్న జట్టులో ఓపెనర్లగా దిగ్గజ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, వీరేంద్ర సెహ్వాగ్‌లకు అవకాశమిచ్చాడు. అయితే పుజారా మూడో స్థానంలో తనకు కాకుండా ది గ్రేట్ వాల్ రాహుల్ ద్రవిడ్‌కు చోటు ఇచ్చాడు. నాలుగు, ఐదు స్థానాల్లో వరుసగా సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లిలకు ఛాన్స్ దక్కింది. ఆరో స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్‌ను పుజారా ఎంపిక చేశాడు. ఇక వికెట్ కీపర్‌గా పంత్‌కు కాకుండా లెజెండరీ ఎంఎస్ ధోని అతడు సెలక్ట్ చేశాడు. స్పిన్నర్లగా అనిల్ కుంబ్లే, అశ్విన్.. ఫాస్ట్ బౌలర్లగా జస్ప్రీత్ బుమ్రా, కపిల్ దేవ్‌లకు పుజారా చోటిచ్చాడు. కాగా పుజారా ఎంపిక చేసిన జట్టులో కెప్టెన్ రోహిత్ శర్మ, గ్రేట్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాలకు చోటు దక్కకపోవడం గమనార్హం. పుజారా ఆల్-టైమ్ టెస్ట్ ప్లేయింగ్ ఎలెవన్: సునీల్ గవాస్కర్, వీరేంద్ర సెహ్వాగ్, రాహుల్ ద్రవిడ్, సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, వీవీఎస్ లక్ష్మణ్, ఎంఎస్ ధోనీ (వికెట్‌కీపర్), అనిల్ కుంబ్లే, రవిచంద్రన్ అశ్విన్, కపిల్ దేవ్ మరియు జస్ప్రీత్ బుమ్రా.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.